జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం




రంగారెడ్డి | బుధవారం 27 ఆగస్టు 2025 | సంపుటి : 15 | సంచిక : 263 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com



## గవర్నర్ అధికారాలపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు

- ఆర్టికల్ 200 ప్రకారం బిల్లులను ఆపే అధికారం గవర్నర్‌కు ఉంటే.. మనీ బిల్లులను ఆపే అధికారం కూడా గవర్నర్‌కు ఉంటుంది
- బిల్లులకు గవర్నర్లు ఆమోదం ఇవ్వకుండా వీటో చేస్తే.. వారు మనీ బిల్లులను కూడా అడ్డుకోవచ్చు
- బిల్లుల ఆమోదం అంశంలో గవర్నర్లు, రాష్ట్రపతికి కాలపరిమితి విధించడంపై సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం విచారణ



## కొత్త చట్టం అధికారపార్టీకి చుట్టమైతే?

- ప్రత్యేకించి కేంద్రంలో పూర్తి మెజార్టీ లేని నేపథ్యంలో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, బీహారు ముఖ్యమంత్రి నితీష్ కుమార్‌లను కట్టడి చేయడానికి కూడా దీన్ని వాడవచ్చని కాంగ్రెస్ వ్యాఖ్యా
- బీజేపీయేతర పక్షాలు ముఖ్యమంత్రులు, మంత్రులను పదవి నుంచి తప్పించి ప్రభుత్వాలను అస్థిర పరచడానికి ఇది ఒక ఆయుధం అవుతుందన్న సందేహాన్ని పలువురు వ్యక్తం
- ఈ బిల్లుపై టీడీపీ, జేడీ(యూ)లు కూడా మథన పడుతున్నట్లుగా కనిపిస్తుంది.

# ఖరీఫ్ రుణ లక్ష్యం రూ.1,80,540 కోట్లు



- జూన్ నాటికి ఇచ్చిన బ్యాంకులు ఇచ్చిన రుణం రూ.94,666 కోట్లు
- బ్యాంకర్ల సమావేశంలో సీఎం చంద్రబాబుకు చెప్పిన బ్యాంకర్లు

**అమరావతి**

ఖరీఫ్ సీజన్‌లో రూ.1,80,540 కోట్ల రుణ లక్ష్యానికిగానూ జూన్ నాటికి రూ.94,666 కోట్ల మేర రుణాలను ఇచ్చినట్లు సీఎం చంద్రబాబుకు బ్యాంకర్లు వెల్లడించాయి. మంగళవారం సీఎం చంద్రబాబు అధ్యక్షతన బ్యాంకర్ల సమావేశం నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా కౌలు రైతులకు రూ.985 కోట్ల రుణాల్ని మంజూరు చేసిన బ్యాంకులు. ఎంఎస్ఎంఈ రంగానికి రూ.49,831 కోట్ల రుణం మంజూరు. విద్యారంగానికి రూ.252 కోట్లు, హౌసింగ్ కు రూ.1,146 కోట్ల రుణాలు మంజూరు చేసిన బ్యాంకులు. పునరుద్పాదక ఇంధన రంగానికి రూ.125 కోట్ల మేర రుణ మంజూరు చేసిన బ్యాంకర్లు. స్వయం సహాయ సంఘాలకు రూ.5,937 కోట్ల రుణాన్ని ఇచ్చిన బ్యాంకర్లు. ముద్రా రుణాల కింద రూ.3189 కోట్లు మంజూరు చేసిన బ్యాంకులు. వ్యవసాయం, ప్రాథమిక రంగాలు, ఎంఎస్ఎంఈ, ఎస్ హెచ్ జీ రంగాలకు రుణ వితరణ లక్ష్యాలు, గ్రామీణ ప్రాంతాల్లో - మిగతా3లో




నేడు వినాయక చవితి సందర్భంగా పత్రిక కార్యాలయానికి సెలవు. కావున రేపు (గురువారం) పత్రిక వెలువడదు. పునర్దర్శనం శుక్రవారం.



## బీహార్ ఎన్నికలకు ముందే కొత్త అధ్యక్షుడి ఎంపికకు బీజేపీ సన్నాహాలు

- బీహార్ అసెంబ్లీ ఎన్నికల తేదీ ప్రకటనకు ముందే నూతన అధ్యక్షుడిని ఎన్నుకోవాలని యోచిస్తోంది
- త్వరలో అధికారికంగా ఈ నిర్ణయం వెలువడే అవకాశం ఉన్నట్లు సంబంధిత వర్గాలు
- ఈసారి పార్టీ జాతీయ అధ్యక్ష పదవిని మహిళలకు ఇచ్చే అవకాశం ఉందంటూ ఇటీవల వార్తలు
- అందులో ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్, ఏపీ బీజేపీ ఎంపీ పురందేశ్వరీతోపాటు పలువురి పేర్లు

# బార్ అండ్ రెస్టారెంట్లకు టెండర్ల గడువు పొడిగింపు



- టెండర్ల డెడ్‌లైన్‌ను ఈ నెల 29 సాయంత్రం 6 గంటల వరకు పొడిగిస్తున్నట్లు ప్రకటన
- ప్రభుత్వం నిర్దేశించిన విధి విధానాల పై మద్యం వ్యాపారులు ఆసక్తిగా లేరు
- దీంతో టెండర్ల గడువు సమీపిస్తున్నా వారి నుంచి ఆసక్తి కనిపించటం లేదు

**అమరావతి**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం బార్ అండ్ రెస్టారెంట్లకు టెండర్ల గడువును పొడిగింది. టెండర్ల డెడ్‌లైన్‌ను ఈ నెల 29 సాయంత్రం 6 గంటల వరకు పొడిగిస్తున్నట్టు ఓ ప్రకటనలో తెలిపింది ప్రభుత్వం రాష్ట్రంలోని 840 బార్లకు కొత్త పాలసీని రూపొందించింది. ఈ పాలసీ మేరకు దరఖాస్తులు ఆహ్వానిస్తూ అధికారులు నోటిఫికేషన్ విడుదల చేశారు. అయితే ప్రభుత్వం నిర్దేశించిన విధి విధానాల పై మద్యం వ్యాపారులు ఆసక్తిగా లేరు. దీంతో టెండర్ల గడువు సమీపిస్తున్నా వారి నుంచి ఆసక్తి కనిపించటం లేదు నిజానికి మంగళవారం సాయంత్రంతో దరఖాస్తు గడువు ముగిసింది. అయితే ఇప్పటివరకు 43 బార్లకు మాత్రమే 4 చొప్పున దరఖాస్తులు వచ్చాయి. ఇప్పటివరకు వచ్చిన మొత్తం 437 దరఖాస్తుల్లో 43 షాపులకు 4 చొప్పున 132 దరఖాస్తులు వచ్చాయి. మిగతా వాటికోసం కేవలం సింగిల్, డబుల్ అప్లికేషన్లు మాత్రమే రావడంతో ఎక్సైజ్ అధికారులు ఖంగుతిన్నారు బార్ అండ్ రెస్టారెంట్ పాలసీలోనే లోపాలు ఉన్నాయని, దరఖాస్తులు చేయకూడదని వ్యాపారులు నిర్ణయించుకున్నారు. - మిగతా3లో



## వరద ఉగ్రరూపం.. కొట్టుకుపోయిన హైవే

- హిమాచల్ ప్రదేశ్‌లో తీవ్ర స్థాయి వర్షాలు విరిగిపడ్డ కొండచరియలు
- భారీ వరదల వల్ల దెబ్బతిన్న కిరాట్పూర్-మనాలీ జాతీయ హైవే
- మండీ, మనాలీ లో పూర్తిగా స్తంభించిపోయిన ట్రాఫిక్

# ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగియలేదు



- రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్
- ఈ నౌకలను డిజైన్, స్టెల్త్, ఆయుధాలు, సెన్సార్ వ్యవస్థల్లో అత్యాధునిక సాంకేతికతో తయారు చేశారు
- దేశంలోని వేర్వేరు షిప్‌యార్డులలో నిర్మించిన రెండు ఫ్రంట్‌లైన్ సర్ఫేస్ యుద్ధ నౌకలను ఒకేసారి జాతికి అంకితం చేయడం ఇదే ప్రథమం.

**విశాఖపట్నం**

ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగియ లేదని కేంద్ర రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. కొత్తగా తయారు చేసిన యుద్ధ నౌకలు 'ఉదయగిరి (ఎఫ్35)', - మిగతా3లో

## ఐదేళ్లలో జగన్ ఒక్క డీఎస్సీ కూడా ఇవ్వలేదు

**అమరావతి:**



డీఎస్సీ విజయవంతంపై ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర హర్షం వ్యక్తంచేశారు. సీఎం చంద్రబాబుతోనే విద్యా వ్యవస్థలో సమూల మార్పులు సాధ్యమని అభిప్రాయపడ్డారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తున్నామని కొల్లు స్పష్టంచేశారు. "ఐదేళ్లలో జగన్ ఒక్క డీఎస్సీ కూడా ఇవ్వకుండా మోసం చేశారు. కూటమి తొలి సంతకం మెగా డీఎస్సీపై పెట్టి యువతకు అండగా నిలిచింది. ఇప్పటికే సూపర్ సిక్స్ హామీలన్నీ పక్కాగా అమలు చేశాం. నమ్మి ఓట్లు వేసిన యువతకు కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడు అండగా ఉంటుంది.

## బిహార్ 'ఓట్ల చోరీ' విమర్శలు.. ప్రజాభిప్రాయం కోరనున్న ఈసీ




- ప్రజల ఓట్లను దొంగిలించే ప్రయత్నాలు చేస్తోందని ప్రతిపక్షాలు ఆరోపణలు
- ఓటర్ల జాబితా సవరణపై ప్రజలు ఏమనుకుంటున్నారనే విషయాన్ని స్వయంగా తెలుసుకోవడానికి ఎన్నికల కమిషన్ ఈ చర్యలు తీసుకుంటున్నట్లు సంబంధిత వర్గాలు వెల్లడి

# కొత్త చట్టం అధికారపార్టీకి చుట్టమైతే?

నాగుపామును ఆడించే మంత్రగాడు అదే పాము కాటుకు గురయ్యాడని సామెత. మన రాజకీయ నేతలు చేసే కొన్ని విన్యాసాలు భవిష్యత్తులో వారికే తలనొప్పిగా మారతాయన్నది వారు విస్మరిస్తుంటారు. తాజాగా కేంద్రం తీసుకు వస్తున్న చట్టం కూడా అదే తరహాలో ఉందా అనిపిస్తోంది. వినడానికి మాత్రం ఇది బాగుందే అనిపించవచ్చు. కాని పరిశీలిస్తే ఇందులో ఏదో మతలబు ఉందన్న సంగతి అర్థమవుతుంది.



ప్రధాని లేదా ముఖ్యమంత్రి, లేదా మంత్రులు ఎవరైనా ముప్పై రోజులు జైలులో ఉండవలసి వస్తే వారి పదవి ఆటోమాటిక్‌గా పోయే విధంగా కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం చట్టం తీసుకువస్తోంది. ఈ చట్టాన్ని సడన్‌గా ఎందుకు తీసుకు వస్తున్నారన్న దానిపై రకరకాల అభిప్రాయాలు ఉన్నాయి. బీజేపీయేతర పక్షాలు ముఖ్యమంత్రులు, మంత్రులను పదవి నుంచి తప్పించి ప్రభుత్వాలను అస్థిర పరచడానికి ఇది ఒక ఆయుధం అవుతుందన్న సందేహాన్ని పలువురు వ్యక్తం చేస్తున్నారు. అంతేకాదు. తమ మిత్రపక్షాలలో ఎవరైనా తోక ఝాడిస్తున్నారన్న అనుమానం వచ్చినా వారిపై కూడా ఈ అస్త్రం ప్రయోగించవచ్చన్న అభిప్రాయాన్ని విపక్షాలు వ్యక్తం చేస్తున్నాయి. ప్రత్యేకించి కేంద్రంలో పూర్తి మెజార్టీ లేని నేపథ్యంలో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, బీహారు ముఖ్యమంత్రి నితీష్ కుమార్‌లను కట్టడి చేయడానికి కూడా దీన్ని వాడవచ్చని కాంగ్రెస్ వ్యాఖ్యానించింది. ఈ బిల్లుపై టీడీపీ, జేడీ(యూ)లు కూడా మథన పడుతున్నట్లుగా కనిపిస్తుంది. ఈ చట్టాన్ని కేంద్రం చిత్తశుద్ధితోనే చేస్తుంటే ఎవరికి అభ్యంతరం ఉండదు. కాని మన ప్రజాస్వామ్య వ్యవస్థలో ఇటీవలికాలంలో పెడదోరణులు ప్రబలిపోయాయి.

తమ ప్రత్యర్థులను ఎలాగైనా అణచివేయాలని, తద్వారా శాశ్వతంగా తామే అధికారంలో ఉండాలన్న తాపత్రాయం మన నాయకులలో అధికంగా కనిపిస్తోంది. ప్రజాస్వామ్య యుతంగా ఎంతకాలం పాలనలో ఉన్నా ఫర్వాలేదు. అలా కాకుండా నియంతృత్వ ధోరణిలో వ్యవహరిస్తుండడమే ఇబ్బందిగా మారుతోంది. గతంలో యూపీఏ ప్రభుత్వ హయాంలో న్యాయస్థానం ఒక తీర్పు ఇచ్చింది. ఎవరైనా ప్రజాప్రతినిధి రెండేళ్ల జైలు శిక్షకు గురైతే వెంటనే అతను పదవికి అనర్హుడవుతాయన్నది దాని సారాంశం. దానివల్ల అనర్థాలు రావచ్చని తలంచిన మన్మోహన్ సింగ్ ప్రభుత్వం ఆ తీర్పును రివర్స్ చేస్తూ ఒక ఆర్డినెన్స్ తీసుకు వచ్చింది. కానీ అప్పట్లో రాహుల్ గాంధీ అవగాహనా రాహిత్యంతో ఆ ఆర్డినెన్స్ కాపీని బహిరంగంగానే చించివేశారు. ఒక రకంగా ఇది తన ప్రభుత్వాన్ని తానే అవమానించుకున్నట్లు కాదా! పైగా ఆనాటి ప్రదాని మన్మోహన్ సింగ్ పై ఎలాంటి అవినీతి ఆరోపణలు లేవు. అలాంటి వ్యక్తి నేతృత్వంలో వచ్చిన ఆ ఆర్డినెన్స్ పూర్వాపరాలు ఆలోచించకుండా అనుచితంగా ప్రవర్తించడంతో ఆ తీర్పు అమలులోనే ఉంది. దాని ఫలితంగా కొందరు తమ పదవులు కోల్పోయారు. ఉదాహరణకు లాలూ ప్రసాద్ యాదవ్‌కు శిక్ష పడడంతో రాజ్యసభ సభ పదవి పోయింది. ఆ తర్వాత కాలంలో రాహుల్ గాంధీనే ఒక కేసులో రెండేళ్లకు పైగా శిక్షకు గురి కావడం, ఆ తర్వాత ఆయన లోక్‌సభ సభ్యత్వం రద్దు కావడం జరిగిపోయింది. తదుపరి ఆయన సుప్రీంకోర్టుకు వెళ్లి పునరుద్దరించుకోగలిగారు. అది వేరే సంగతి. రాహుల్ ఈ ఉదంతంలో తాను చేసిన తప్పుకు తానే బలైనట్లే కదా! ఇప్పుడు బీజేపీ కూడా అదే తరహా ప్రయోగం చేస్తోందా? ఒకవేళ వేరే ప్రభుత్వం కేంద్రంలో వస్తే ,అప్పుడు ఇదే చట్టం బీజేపీ ప్రభుత్వాల మెడకు కూడా చుట్టుకునే అవకాశం ఉంటుంది. ఎందుకంటే ఎవరు అధికారంలో ఉంటే వారు సీబీఐ, ఈడీ వంటి దర్యాప్తు సంస్థలను తమ రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకుంటున్నారన్నది వాస్తవం. ప్రధాని నరేంద్ర మోడీ ఒక సభలో మాట్లాడుతూ నేరగాళ్లు జైలు నుంచి పరిపాలించాలా? అని ప్రశ్నించారు. కొంతకాలం క్రితం ఢిల్లీలో లిక్కర్ స్కామ్ అంటూ హడావుడి చేసి ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌ను, కొందరు మంత్రులను అరెస్టు చేశారు. డిల్లీలో పోలీస్ వ్యవస్థ కేంద్రం చేతిలోనే ఉంటుందన్న సంగతి తెలిసిందే. కేజ్రీవాల్ తన పదవికి రాజీనామా చేయకుండా జైలులో ఉంటూనే ప్రభుత్వ విషయాలపై ఆదేశాలు ఇస్తుండేవారు. అలాగే తమిళనాడుకు చెందిన ఒక మంత్రిని ఈడి అరెస్టు చేసింది. ఆయన కూడా పదవికి రాజీనామా చేయకుండా కేబినెట్‌లో కొనసాగారు. ఈ రెండు రాష్ట్రాలు బీజేపీకి అనుకూలంగా లేనివి. ఢిల్లీలో ఎన్నికలకు ముందు ఎలాగైనా ఆమ్ ఆద్మీ పార్టీని ఓడించాలన్న లక్ష్యంతో బీజేపీ నాయకత్వం లిక్కర్ స్కామ్ పేరుతో కేజ్రీవాల్ ను జైలులో పెట్టిందని అప్పట్లో ప్రతిపక్షం తీవ్రంగా విమర్శించేది. ఇలా కొద్దిమందిని దృష్టిలో ఉంచుకుని ఈ చట్టం తెస్తుండడం కరెక్టేనా అన్న చర్చ ఉంది. నిజంగానే మోడీకి అవినీతి వ్యవహారాలపై చిత్తశుద్ది ఉంటే ఏపీలో టీడీపీతో పొత్తు ఎలా పెట్టుకున్నారన్న ప్రశ్న వస్తుంది. ఎందుకంటే మోడీని అవినీతిపరుడని, టెర్రరిస్టు అని.. ఇంకా చాలాచాలా మాటలు టీడీపీ అధినేత, 2019 ఎన్నికలకు ముందు కూడా ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు నాయుడు విమర్శించేవారు. మోడీ స్వయంగా ఏపీలో ఎన్నికల ప్రచారంలో చంద్రబాబుపై పలు అవినీతి ఆరోపణలు చేశారు. పోలవరం ప్రాజెక్టుకు కేంద్రం నిధులు ఇస్తుంటే చంద్రబాబు దానిని తనకు ఏటీఎం గా మార్చుకున్నారని ఆరోపించారు. ఎన్నికలలో చంద్రబాబు ఓటమి తర్వాత ఆయన పీఎస్ ఇంటిలో ఆదాయపన్ను శాఖ అధికారులు సోదాలు జరపగా వివిధ కాంట్రాక్టు వ్యవహారాలలో రెండువేల కోట్ల అక్రమాలు జరిగాయని తేలినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. అదే కాదు. స్కిల్ స్కామ్ లో చంద్రబాబు ముఖ్యమంత్రిగా అవినీతికి పాల్పడ్డారని అప్పటి రాష్ట్ర ప్రభుత్వం అరెస్టు చేసింది. అప్పటికే కేంద్రానికి చెందిన ఈడీ అదే కేసులో పలువురిని అరెస్టు చేసింది. చంద్రబాబు వరకు కేసును ఈడీ తీసుకు రాలేదు. ఈలోగా టీడీపీతో మళ్లీ బీజేపీ జత కట్టింది. మరి ఇప్పుడు ఆ ఆరోపణలు సంగతేమిటి? అసలు ఆ కేసులలో నిజానిజాలు ఏమిటి? అన్యాయంగా చంద్రబాబు మీద ఆ ఆరోపణలు చేశారా?లేక వాస్తవం ఉందా? అన్నది ప్రజలకు తెలియనవసరం లేదా? తన ప్రభుత్వ ఓటమి తర్వాత చంద్రబాబు ఈ పరిణామాలను ఊహించే తెలివిగా బీజేపీ పెద్దలతో రాజీ చేసుకున్నారన్నది చాలా మంది భావన. ఆ తర్వాత బతిమలాడి బీజేపీతో పొత్తు కుదుర్చుకున్నారన్నది బహిరంగ రహస్యమే. ఇలాంటివాటి గురించి మోడీ జవాబు ఇచ్చే పరిస్థితి ఉందా? ఇప్పుడు కూడా బీజేపీయేతర పార్టీల ప్రభుత్వాలను ఇరుకున పెట్టడానికి, తమ మిత్రపక్షాలైన టీడీపీ, జేడీ(యూ)లను తమ అదుపులో ఉంచుకోవడానికి ఇలాంటి చట్టం తెస్తున్నారని కాంగ్రెస్ ఎంపీ కేసీ వేణుగోపాల్ వ్యాఖ్యానించారు. దానికి తగినట్లుగానే టీడీపీ లోక్‌సభ పక్ష నేత లావు కృష్ణదేవరాయలు ఈ బిల్లును సమర్థిస్తూనే కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, లోపాలను సరిదిద్దాలని, జాయింట్ పార్లమెంటరీ కమిటీలో చర్చ జరుగుతుందని అన్నారు. అంటే ఈ బిల్లుపై వారు లోపల భయపడుతున్నట్లు తెలుస్తూనే ఉంది. జేడీ(యూ) నేత త్యాగి కూడా అదే తరహాలో స్పందించారు. కాంగ్రెస్ చేస్తున్న వ్యాఖ్యలలో నిజం ఉన్నా, లేకపోయినా, చంద్రబాబు విషయంలో బీజేపీ అనుసరించిన ద్వంద్వ విధానం సహజంగానే ఈ సందేహాలకు తావిస్తుంది. ఇండియా కూటమి లోనే అవినీతిపరులు ఉన్నట్లు తమ పక్షంలో ఎవరూ లేనట్లు మోడీ మాట్లాడినా జనం ఎవరూ నమ్మే పరిస్థితి లేదు. బీజేపీ ప్రభుత్వాలు ఉన్న రాష్ట్రాలలో అవినీతి ఆరోపణలు వచ్చినా ఎందరిపై కేసులు పెడుతున్నారు? దేశ ప్రధాని మీద కేసు పెట్టే పరిస్థితి ఉందా? అలాగే ముఖ్యమంత్రి మీద కూడా రాష్ట్ర స్థాయిలో కేసులు పెట్టడం తేలిక కాదు. కాకపోతే న్యాయ వ్యవస్థను అడ్డు పెట్టుకుని కేంద్రం లోని అధికార పార్టీ తమ వ్యతిరేక పార్టీల సీఎం లను ఇబ్బంది పెట్టే అవకాశం ఉండవచ్చు. మరో ఉదాహరణ చూద్దాం. దశాబ్దాల కిందట కేంద్రం పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టాన్ని తెచ్చింది. అయినా దాని అమలు ఎలా ఉందో చూస్తూనే ఉన్నాం. ఇదే మోడీ ప్రభుత్వం ఇందులో ద్వంద ప్రమాణాలు పాటించడం లేదా? సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి శరద్ యాదవ్ జేడీ(యూ) పార్టీకి దూరం అయ్యారు. ఆ క్రమంలో ఆయనపై అనర్హత వేటు వేయాలని నితీష్ కుమార్ నాయకత్వంలోని జేడీ(యూ) కోరింది. దానిని ఆఘమేఘాల మీద ఆమోదించి అనర్హత వేటు వేసేశారు. తమ ఎంపీ రఘురామ కృష్ణంరాజు ఉల్లంఘనలకు పాల్పడ్డారని, ఆయనను అనర్హుడిని చేయాలని వైఎస్సార్ కాంగ్రెస్ లోక్ సభ స్పీకర్ ను కోరింది. మొత్తం టర్మ్ పూర్తయ్యింది కాని, ఆ పిటిషన్‌ను తేల్చలేదు. ఇంకా పలు ఉదాహరణలు ఇలాంటివి ఉన్నాయి. దీనికి ఎవరు బాధ్యత వహిస్తారు? 2014-19 మధ్యకాలంలో ఏపీలో అధికార తెలుగుదేశం పార్టీ 23 మంది వైసీపీ ఎమ్మెల్యేలను లాక్కోవడమే కాకుండా, వారిలో నలుగురికి మంత్రి పదవులు కూడా కట్టబెట్టింది. అయినా ఆనాటి స్పీకర్ కోడెల శివప్రసాదరావు ఒక్కరిపై కూడా చర్య తీసుకోలేదు. ఇప్పుడు తెలంగాణలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పది మంది కాంగ్రెస్‌లోకి ఫిరాయించారు. వారిపై అనర్హత వేటు వేయాలని బీఆర్ఎస్ అటు శాసన వ్యవస్థలోను, ఇటు న్యాయ వ్యవస్థలోను పోరాడుతోంది. ఇంతవరకు అదేమీ తేలలేదు. అలాగే అంతకుముందు టర్మ్‌లో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు పలువురు బీఆర్ఎస్‌లోకి ఫిరాయించారు. వారిపై అప్పటి స్పీకర్ చర్య తీసుకోలేదు. పైగా వారంతా బీఆర్ఎస్‌లో విలీనమైనట్లు ప్రకటించారు. కేంద్రంలోను, వివిధ రాష్ట్రాలలోను పరిస్థితులు ఇలాఉంటే ఇప్పుడు కేంద్రం తీసుకువస్తున్న ఈ కొత్త చట్టం ఎలాంటి దుష్పరిణామాలకు దారి తీస్తుందా అన్న భయం అందరిలో ఉంది

# నేను గాంధీ కుటుంబానికి భక్తుడిని.. క్షమాపణలు చెప్పడానికి సిద్ధం: డీకే శివకుమార్



**బెంగళూరు:** కర్ణాటక ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ చీఫ్, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ క్షమాపణలకు సిద్ధపడ్డారు. కానీ, ఆ క్షమాపణలు రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గి కాదని.. నిజంగా ఎవరి మనోభావాలు అయినా దెబ్బతిని ఉంటే చెబుతానని అంటున్నారు. కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ ఆర్ఎస్ఎస్ గీతాన్ని ఆలపించటం చర్చనీయాంశమైన సంగతి తెలిసిందే. ఈ వ్యవహారంపై బీజేపీ హర్షం వ్యక్తం చేయగా.. కాంగ్రెస్ నేతలంతా ఆశ్చర్యానికి గురయ్యారు. అయితే ఇదే పని వేరే ఎవరైనా చేసి ఉంటే.. ఈ పాటికి కాంగ్రెస్ చర్యలు తీసుకునే ఉండేదన్న కామెంట్లు బలంగా వినిపించాయి. ఈ నేపథ్యంలో ఈ వ్యవహారంపై తాజాగా డీకే స్పందించారు. "బీజేపీని విమర్శించేందుకే నేను ఆ పాట పాడాను. కానీ కొందరు దీనిద్వారా రాజకీయ లబ్ధి పొందాలని అనుకుంటున్నారు. ప్రజల్లో గందరగోళం సృష్టించాలని చూస్తున్నారు. నేను ఎవరి మనోభావాలు దెబ్బతీయాలని అనుకోవడం లేదు. ఈ వ్యవహారంతో ఎవరైనా బాధపడిఉంటే.. అందుకు చింతిస్తున్నాను. నేను క్షమాపణలు చెప్తాను. అయితే అవి రాజకీయ ఒత్తిడివల్ల చెప్పే క్షమాపణలు కాదు అని అన్నారాయన. అలాగే గాంధీ కుటుంబం కాంగ్రెస్ పార్టీపై తనకున్న నిబద్ధత తిరుగులేనిదని వ్యాఖ్యానించారు. నేను కాంగ్రెస్ వ్యక్తిగానే జన్మించా.. అలాగే మరణిస్తా. గాంధీ కుటుంబం నాకు దైవంతో సమానం. నేను వారి భక్తుడిని అని స్పష్టం చేశారు. ఇటీవల అసెంబ్లీలో చిన్నస్వామి స్టేడియం తొక్కిసలాట ఘటనపై చర్చ నడిచింది. ఆ సమయంలో డీకే శివకుమార్ విపక్షాల విమర్శలకు బదులిస్తూ.. ఆర్ఎస్ఎస్ గేయాన్ని ఆలపించారు. 'నమస్తే సదా వస్తలే మాతృభూమే' అంటూ ఆయన నోట రావడంతో బీజేపీ సభ్యులు బల్లలు చరుస్తూ మద్దతిచ్చారు. సభ రికార్డుల నుంచి ఈ గీతాన్ని తొలగించరాదంటూ వారు నినదించారు. కాంగ్రెస్ వాళ్లు మాత్రం ఆ పరిణామాన్ని మౌనంగా చూస్తూ ఉండిపోయారు

## వరద ఉగ్రరూపం.. కొట్టుకుపోయిన హైవే

**మనాలీ :** హిమాచల్ ప్రదేశ్‌పై మళ్లీ ప్రకృతి తన ప్రకోపాన్ని చూపించింది. తీవ్ర స్థాయి వర్షాల వల్ల కొండచరియలు విరిగిపడ్డాయి. భారీ వరదల వల్ల కిరాట్పూర్-మనాలీ జాతీయ హైవేపై నష్టం జరిగింది. దీంతో మండీ, మనాలీ లో ట్రాఫిక్ పూర్తిగా స్తంభించిపోయింది. రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల వల్ల .. బియాస్ నది ఉప్పొంగుతున్నది. దాని ఉప నదులు కూడా ఉద్ధృతంగా ప్రవహిస్తున్నాయి. అనేక ప్రాంతాల్లో ఎమర్జెన్సీ చర్యలు చేపడుతున్నారు. జాతీయ రహదారి పలు ప్రదేశాల్లో బ్లాక్ అయ్యింది. మనాలీ సమీపంలో ఉన్న బిందు ధంక్ వద్ద బియాస్ నది వరద నీటికి జాతీయ హైవే కొట్టుకుపోయింది. దీంతో పాపులర్ టూరిస్టు కేంద్రానికి రాకపోకలు తెగిపోయాయి. మనాలీలో నది సమీపంలో ఉన్న ఓ హోటల్.. ఆ వరదలో కొట్టుకుపోయింది. మండి, కుల్లు ప్రాంతాల్లో డేంజర్ మార్క్ దాటి నది ప్రవాహిస్తున్నది. లోతట్టు ప్రాంతాల్లో జీవిస్తున్న వారి పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నది. బహంగ్, అలూ గ్రౌండ్ ప్రాంతాల నుంచి జనాలను తరలిస్తున్నారు. మరో 24 గంటల పాటు నది సమీపానికి వెళ్లవద్దు అని టూరిస్టులకు అధికారులు వార్నింగ్ ఇచ్చారు.

### బియాస్ బీభత్సం

బియాస్ నది పొంగిపొర్లుతుండటంతో మనాలిలోని ఒక బహుళ అంతస్తుల హెూటల్, నాలుగు దుకాణాలు కొట్టుకుపోయాయి. మనాలి-లెహ్ హైవే పలు చోట్ల దిగ్బంధంలో చిక్కుకుంది. రోడ్ల కనెక్టివిటీ, విద్యుత్ లేకపోవడంతో వందలాది మంది ప్రజలు పలు ప్రాంతాల్లో ఎక్కడికక్కడే నిలిచిపోయారు. బహాంగ్‌లోని రెండంతస్తుల భవనం వరదనీటిలో కొట్టుకుపోగా, రెండు రెస్టారెంట్లు, రెండు దుకాణాలు కుప్పకూలాయి. పలు ప్రాంతాల్లో భారీగా ఆస్తినష్టం జరిగింది. అయితే ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. లోడింగ్‌తో ఉన్న హెవీ-డ్యూటీ ట్రక్ వరదనీటిలో కొట్టుకుపోయింది. ఇంతవరకూ వాహనం జాడ కనిపించలేదని చెబుతున్నారు. కులు-మనాలి మధ్య హైవే స్ట్రెచ్‌లు కొట్టుకుపోవడంతో లెహ్-మనాలి హైవేలో రాకపోకలను నిలిపివేశారు. బియాస్ నదిలో నీటిమట్టం ఆకస్మికంగా పెరగడంతో పత్లికుహాల్‌లోని పలు ఇళ్లలోకి వరదనీరు వచ్చి చేరింది. ఒక ఫ్యాక్టరీలోని వస్తువులన్నీ కొట్టుకుపోయాయి.

## బిహార్ 'ఓట్ల చోరీ' విమర్శలు.. ప్రజాభిప్రాయం కోరనున్న ఈసీ




**ఇంటర్నెట్ డెస్క్:** కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీఏ సర్కారు ఎన్నికల సంఘం తో కుమ్మక్కై బిహార్ ప్రజల ఓట్లను దొంగిలించే ప్రయత్నాలు చేస్తోందని ప్రతిపక్షాలు ఆరోపణలు చేస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో కేంద్ర ఎన్నికల కమిషన్ కీలక నిర్ణయం తీసుకుంది. తాము చేపట్టిన బిహార్ ఓటర్ల జాబితా సవరణకు సంబంధించిన వివిధ అంశాలపై తమ అభిప్రాయం తెలపాలని రాష్ట్ర ప్రజలను కోరేందుకు పోల్‌ప్యానల్ ఐదు ప్రశ్నలను సిద్ధం చేసినట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. అవి
ఓటర్ల జాబితాలను సవరించి, విస్తృతంగా పరిశీలించాలా?
చనిపోయిన వారి పేర్లను ఓటర్ల జాబితా నుంచి తొలగించాలా?
రెండు ప్రాంతాల్లో నమోదైన ఓటర్ల పేర్లను ఒకదగ్గరి నుంచి తొలగించాలా?
ఇతర రాష్ట్రాల్లో స్థిరపడిన ఓటర్లను జాబితా నుంచి మినహాయించాలా?
విదేశీయులు, ఇతర రాష్ట్రాల ప్రజల ఓటు హక్కును తిరస్కరించాలా?
ఈ ప్రశ్నల ఆధారంగా బిహార్ వ్యాప్తంగా సర్వే చేసి ఓటర్ల జాబితా సవరణపై ప్రజలు ఏమనుకుంటున్నారనే విషయాన్ని స్వయంగా తెలుసుకోవడానికి ఎన్నికల కమిషన్ ఈ చర్యలు తీసుకుంటున్నట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. అనంతరం ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలపై తగిన సమాధానం చెప్పేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. బిహార్‌లో ఓటరు జాబితా నుంచి దాదాపు 65 లక్షల మంది ఓటర్లను తొలగించామని పేర్కొంటూ ఈసీ ఇటీవల ముసాయిదా విడుదల చేసింది. ఓటర్ల జాబితాలో అక్రమాలు చోటుచేసుకున్నాయంటూ విపక్ష పార్టీలు ఆరోపిస్తున్నాయి. గుజరాత్ వ్యక్తులు బిహార్‌లో ఓటర్లుగా మారుతున్నారని, ప్రాణాలతో ఉన్న వారిని చనిపోయినట్లుగా పేర్కొంటూ వారిని జాబితా నుంచి తొలగిస్తున్నారని పేర్కొన్నాయి. తొలగించిన ఓటర్ల పేర్లను వెల్లడించాలని డిమాండ్ చేస్తూ విపక్షాలు సుప్రీం కోర్టులో పిటిషన్లు వేశాయి. వీటిపై విచారణ చేపట్టిన న్యాయస్థానం ఎస్ఐఆర్ కింద తొలగించిన 65 లక్షల మంది పేర్లను వెల్లడించాలని ఈసీకి సూచించింది.

## గవర్నర్ అధికారాలపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ:** గవర్నర్ అధికారాలపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఆర్టికల్ 200 ప్రకారం బిల్లులను ఆపే అధికారం గవర్నర్‌కు ఉంటే.. మనీ బిల్లులను ఆపే అధికారం కూడా గవర్నర్‌కు ఉంటుందని అత్యున్నత న్యాయస్థానం అభిప్రాయపడింది. ఈ అంశం కొంత సమస్యాత్మకమనేనని రాజ్యాంగ ధర్మాసనం పేర్కొంది. బిల్లులకు గవర్నర్లు ఆమోదం ఇవ్వకుండా వీటో చేస్తే.. వారు మనీ బిల్లులను కూడా అడ్డుకోవచ్చని అభిప్రాయం వ్యక్తం చేసింది. సుప్రీం ధర్మాసనం అభిప్రాయంతో సీనియర్ న్యాయవాది హరీష్ సాల్వే ఏకీభవించారు. బిల్లుల ఆమోదం అంశంలో గవర్నర్లు, రాష్ట్రపతికి కాలపరిమితి విధించడంపై సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం విచారణ జరుపుతోంది. బిల్లులను 3 నెలల గడువులోగా గవర్నర్లు, రాష్ట్రపతి ఆమోదించాలంటూ గతంలో జస్టిస్ పార్థీవాలా ధర్మాసనం ఇచ్చిన తీర్పుపై దుమారం రేగింది. దీంతో రాష్ట్రపతి దౌపది ముర్ము 12 సందేహాలను లేవనెత్తారు. రాజ్యాంగంలో లేని అధికారాలపై సుప్రీంకోర్టు తీర్పులు ఎలా ఇవ్వగలదని అపెక్స్ కోర్టుకు 12 ప్రశ్నలతో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము లేఖ రాశారు. ఈ నేపథ్యంలో సీజైఐ బీఆర్ గవాయ్, న్యాయమూర్తులు సూర్యకాంత్, విక్రమ్‌నాథ్, పీఎస్ నరసింహా, ఏఎస్ చందూర్‌కర్‌తో కూడిన రాజ్యాంగ ధర్మసనం మంగళవారం నాడు విచారణ జరుపుతోంది.

## బీహార్ ఎన్నికలకు ముందే కొత్త అధ్యక్షుడి ఎంపికకు బీజేపీ సన్నాహాలు



బీజేపీ నూతన అధ్యక్షుడి ఎంపికకు ఆ పార్టీ సన్నాహాలు చేస్తోంది. ఇప్పటికే పలు కారణాలతో అధ్యక్షుడి ఎన్నిక ఆలస్యమైంది. కాబట్టి బీహార్ అసెంబ్లీ ఎన్నికల తేదీ ప్రకటనకు ముందే నూతన అధ్యక్షుడిని ఎన్నుకోవాలని యోచిస్తోంది. ఆ మేరకు త్వరలో అధికారికంగా ఈ నిర్ణయం వెలువడే అవకాశం ఉన్నట్లు సంబంధిత వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ విషయంలో ఇప్పటికే పార్టీ అగ్రనాయకుల మధ్య సంప్రదింపులు జరుగుతున్నట్లు తెలుస్తోంది. సెప్టెంబరు 9న ఉపరాష్ట్రపతి ఎన్నిక తర్వాత నూతన సారథి ఎంపికపై బీజేపీ వేగం పెంచనుందని, ఈ ఎంపికకు సంబంధించి ఇప్పటికే కొంతమంది వ్యక్తుల పేర్లను పార్టీ అధినేతలు పరిశీలించినట్లు సమాచారం. ఈసారి పార్టీ జాతీయ అధ్యక్ష పదవిని మహిళలకు ఇచ్చే అవకాశం ఉందంటూ ఇటీవల వార్తలు వచ్చాయి. అందులో ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్, ఏపీ బీజేపీ ఎంపీ పురందేశ్వరీతోపాటు పలువురి పేర్లు వినిపించాయి. బీజేపీ కొత్త అధ్యక్షుడిని ఎన్నుకోవడానికి సామాజిక సమీకరణాలను కాకుండా పార్టీని బలోపేతం చేయగలిగే నాయకుడిని ఎన్నుకోవడానికే ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలుస్తోంది. బీజేపీ సంస్థాగత ఎన్నికలు ప్రతి మూడేళ్లకోసారి జరుగుతుంటాయి. ప్రస్తుత జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా 2019 నుంచి ఆ పదవిలో కొనసాగుతున్నారు. ఆయన రెండో టర్మ్ 2024 జూన్‌తో ముగిసినప్పటికీ.. ప్రస్తుతం ఆయన కేంద్రమంత్రిగా, పార్టీ జాతీయ అధ్యక్షుడిగా బాధ్యతల్లో కొనసాగుతున్నారు. బీజేపీ నూతన అధ్యక్షుడి ఎన్నిక చేపట్టాలంటే 50 శాతం రాష్ట్రాల్లో పార్టీ సంస్థాగత ఎన్నికలు పూర్తికావడం తప్పనిసరి. దీనికి ముందు బూత్, మండల, జిల్లా స్థాయిలకు ఎన్నికలు నిర్వహించాలి. అయితే ఇప్పటికే ఈ ప్రక్రియ పూర్తి కావాల్సి ఉన్నప్పటికీ హర్యానా, జార?ండ్, మహారాష్ట్ర, ఢిల్లీల్లో అసెంబ్లీ ఎన్నికలు, ఆ తర్వాత పార్లమెంటు సమావేశాలు ఉండటంతో జాప్యం జరిగింది.

# రాయలసీమలో వజ్రాల వేట





**కర్నూలు :** రాయలసీమ ప్రాంతంలో కురిసిన వర్షాలు కర్నూలు, అనంతపురం జిల్లాల ప్రజల అదృష్టాన్ని పరీక్షించే సమయంగా మారాయి! ఖరీఫ్ సాగుతో పాటు ఇక్కడ వజ్రాల వేట కూడా జోరుగా సాగుతోంది. జొన్నగిరి, తుగ్గలి, పెరవలి మండలాల్లో వజ్రాలు దొరుకుతాయనే ప్రచారం ఎప్పటినుంచో ఉంది. ఈ వర్షాలకు భూమి తడిసి, విలువైన రాళ్లు పైకి తేలుతాయన్న మాటలతో.. స్థానికులు, వ్యాపారులు, ఇతర ప్రాంతాల నుంచి వజ్రాల వేటకు వస్తున్నారు."ఒక్క రాయి దొరికినా మీ అదృష్టమే మారిపోతుంది" అని మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన వ్యాపారవేత్త భరత్ పలోడ్ అన్నారు. సాధారణ రైతులు కూడా కోటీశ్వరులైన కథలు ఈ ప్రాంతంలో ఎంతో మందికి స్ఫూర్తినిచ్చాయని ఆయన తెలిపారు. పలోడ్ స్వయంగా 2018లో తొలి వజ్రాన్ని కనుగొన్నారు. ఈ ఏడాది మరొక వజ్రాన్ని రూ. 8 లక్షలకు అమ్ముకున్నానని చెప్పారు.సామాజిక కార్యకర్త దీపికా దుసకంటి గతంలో రూ. 5 లక్షల విలువైన వజ్రాన్ని అమ్మి, ఆ డబ్బుతో పేద పిల్లల చదువుకు సాయం చేసినట్లు గుర్తు చేసుకున్నారు."ఈసారి రూ. 10 లక్షల విలువైన వజ్రం దొరికింది. దీన్ని కూడా విద్యార్థుల కోసమే ఉపయోగిస్తాను," అని ఆమె తెలిపారు.వజ్రాలు దొరుకుతున్న వీడియోలు చూసి జొన్నలగిరికి వచ్చానని చిత్తూరుకు చెందిన రైతు గోదావరమ్మ చెప్పారు. "నేను ఆలస్యంగా వచ్చినా, వెతుకులాట కొనసాగిస్తాను. ఒక్కటి దొరికినా మా కుటుంబానికి సాయం అవుతుంది," అని ఆమె అన్నారు.కర్నూలు డీఐజీ కోయ ప్రవీణ్ మాట్లాడుతూ.. కర్నూలు, అనంతపురం జిల్లాల్లో వజ్రాల గురించి అనేక కథలు ఉన్నాయన్నారు. "ప్రజలు పని కోసం వలస వెళ్లి, వర్షాకాలంలో తిరిగి వచ్చి వజ్రాల వేటలో పాల్గొంటారు. ఇంత పెద్ద మొత్తంలో వజ్రాల వేట సాగుతున్నప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి నేరాలు నమోదు కాలేదు," అని ఆయన తెలిపారు. భూమిని తమదని చెప్పుకుని బయటివారిని అడ్డుకున్న సందర్భాలు ఉన్నప్పటికీ, పెద్దగా గొడవలు లేదా నేరాలకు సంబంధించిన సంఘటనలు జరగలేదని ప్రవీణ్ పేర్కొన్నారు.ఈ సీజన్‌లో చాలా విలువైన వజ్రాలు దొరికినట్లు వార్తలు రావడంతో మరింత ఉత్సాహం పెరిగింది. పెరవలి గ్రామానికి చెందిన వెంకటేశ్వర రెడ్డి అనే కూలీకి దొరికిన వజ్రాన్ని స్థానిక వ్యాపారికి రూ. 15 లక్షలకు అమ్ముకున్నాడని సమాచారం. అనంతపురం జిల్లాలో 40 ఎకరాలకు పైగా భూమి ఉన్న పీ బజరంగలాల్, తన భూమిలో వజ్రాల వేటకు అభ్యంతరం లేదని చెప్పారు. చాలామందికి ఇక్కడ వజ్రాలు దొరికాయని, వారికి తాగునీరు, ఆహారం కూడా అందిస్తున్నట్లు తెలిపారు. "ఈ వజ్రాలు ఇతరుల జీవితాల్లో సంతోషం తెస్తే, నేను పూర్తిగా మద్దతు ఇస్తాను," అని ఆయన అన్నారు.కర్నూలు జిల్లా మద్దికేర మండలానికి చెందిన శ్రీనివాసులు అనే రైతుకు రూ. 2 కోట్లు విలువ చేసే అరుదైన వజ్రం దొరికినట్లు, అది సిండికేట్‌కు చెందిన వ్యాపారులకు అమ్ముకున్నట్లు వార్తలు వచ్చాయి. ఈ ఏడాది దొరికిన వజ్రాల్లో ఇదే అత్యంత విలువైనదని అధికారులు తెలిపారు. తుగ్గలి మండలం చింతలకొండ గ్రామంలో ప్రసన్న అనే మహిళ తన పొలంలో దున్నుతుండగా మెరిసే రాయి దొరికింది. దానిని స్థానిక వ్యాపారికి రూ. 13.5 లక్షలకు అమ్మింది. ఈ విషయం ఆమె కుటుంబానికే కాకుండా గ్రామంలోని అందరికీ ఆనందాన్ని ఇచ్చిందని గ్రామస్తులు తెలిపారు.జొన్నగిరి, పాగిదిరాయి, ఎర్రగుడి, ఉప్పర్లపల్లి వంటి ప్రాంతాల్లో వజ్రాల వేట వర్షాకాలంలో ఎక్కువగా ఉంటుంది. భారీ వర్షాల కారణంగా భూమిలోపల ఉన్న రాళ్లు బయటపడతాయని అంటూ ఉంటారు. అయితే చాలామంది ఖాళీ చేతులతోనే తిరిగి వెళ్తారు. అయినా అప్పుడప్పుడు దొరికే వజ్రాలు వేలాది మందికి స్ఫూర్తిని ఇస్తుంటాయి.కొన్ని సిండికేట్‌లు వజ్రం నాణ్యతపై అనుమానాలు వ్యక్తం చేసి, తక్కువ ధరకు కొనేందుకు ప్రయత్నిస్తాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. దీనిని ఎదుర్కోవడానికి కొంతమంది స్థానికులు ఆన్‌లైన్ వేలం లేదా సోషల్ మీడియాలో తమ వజ్రాలను యాడ్స్? రూపంలో పెట్టి మెరుగైన ధరలను పొందుతున్నారు. ఈ వ్యాపారంపై ప్రభుత్వం ఎలాంటి నిబంధనలను రూపొందించలేదు. వ్యవసాయ ఉత్పత్తులకు కనీస మద్దతు ధర ఉన్నప్పుడు వజ్రాలకు ఎందుకు ఉండకూడదని పలువురు వంటి రైతులు ప్రశ్నిస్తున్నారు.ఈ వజ్రాల వేట శతాబ్దాల చరిత్రను కలిగి ఉంది. విజయనగర రాజుల ఖజానాలోకి రాయలసీమలో దొరికిన వజ్రాలు వెళ్లాయని జానపద కథలు చెబుతున్నాయి. ఈ వజ్రాల వేట కేవలం డబ్బు సంపాదించడం మాత్రమే కాకుండా, ఈ ప్రాంత ప్రజల జీవన శైలిలో ఒక భాగం అయింది. వలస వెళ్లిన కుటుంబాలు.. వర్షం పడగానే తిరిగి వచ్చి అదృష్టాన్ని పరీక్షించుకుంటాయి. అధికారులు దీనిని ఒక రకమైన "వజ్రాల వ్యవసాయం" అని పిలుస్తున్నారు. కఠినమైన భూభాగంలో, అదృష్టం, విశ్వాసం, పట్టుదలపై ఆధారపడిన ఈ వజ్రాల వేట, ఈ ప్రాంతంలో ఒక ప్రత్యేకమైన సాంప్రదాయంగా కొనసాగుతోంది.

# పీ4 కిందకు 13 లక్షల కుటుంబాలు

**విజయవాడ :** ఈ ఏడాది ఉగాది నాడు పీ4 కార్యక్రమాన్ని ప్రారంభించగా..అప్పటి నుంచి బంగారు కుటుంబాలు, మార్గదర్శుల ఎంపిక ప్రక్రియను ప్రభుత్వం చేపట్టింది. ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా 13,40,697 బంగారు కుటుంబాలను 1,41,977 మంది మార్గదర్శులు దత్తత తీసుకున్నారు.. రాష్ట్ర వ్యాప్తంగా 1.69 కోట్ల కుటుంబాలు ఉన్నాయి.. సాయం కోరే పేద కుటుంబాలు 21 లక్షలు ఉన్నాయి. మార్గదర్శుల ఎంపికలో ఎలాంటి బలవంతం లేకుండా.. పూర్తి స్వచ్ఛంధంగానే ఈ కార్యక్రమాన్ని చేపడతున్నాం" అని సీఎం చంద్రబాబు తెలిపారు."నేను కూడా మార్గదర్శినే. కుప్పం నియోజకవర్గానికి చెందిన 250 కుటుంబాలను దత్తత తీసుకున్నాను. సీఎంగా, పార్టీ అధ్యక్షుడిగా ఎంత బిజీగా ఉన్నా... దత్తత తీసుకున్న కుటుంబాలకు సమయం కేటాయిస్తా. మార్గదర్శులు ఇచ్చే చేయూతను బంగారు కుటుంబాలు అందిపుచ్చుకోవాలి.. అభివృద్ధి చెందాలి.. సద్వినియోగం చేసుకోవాలి. అలాగే సమాజం ఇచ్చిన సహకారంతో ఎదిగిన వారు సమాజానికి తిరిగివ్వాలని మార్గదర్శులు కూడా ఆలోచించాలి. మార్గదర్శులు డబ్బులిచ్చి సాయం చేయడంతో సరిపెట్టకుండా... బంగారు కుటుంబాలకు భరోసాగా ఉండాలి" అని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు.ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తాను అనుకున్నదే చేస్తారు. దానిపై ఎన్ని విమర్శలు వచ్చినా వెనక్కు తగ్గరు. తనకు అనుకూలమైన మీడియా వ్యతిరేకించినా తాను మాత్రం అనుకున్న దారిలోనే ముందుకు వెళతారు. అందులో పీ4 పథకం పై ఆయన ముందుకు వెళ్లడానికే నిర్ణయించుకున్నారు. ఎవరేమనుకున్నా.. ఎవరేం చెప్పినా తన ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయన్న నమ్మకంతో చంద్రబాబు ఉన్నారు. పేదరిక నిర్మూలన అంటే మొత్తం పేదరికం రూపుమాపడం కాదని, కనీసం వాళ్లు తమ కుటుంబాన్ని పోషించుకునే స్థోమతను కల్పించడమే తన ఉద్దేశ్యమని చెప్పకనే చెప్పుకొచ్చారు. ఇందుకోసం వెనక్కు తగ్గబోమని, పేదవాళ్ల కోసం మనసున్న వాళ్లు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన పదే పదే పిలుపు నిస్తున్నారు. గత ఉగాదికి పీ4 పథకాన్ని చంద్రబాబు నాయుడు లాంఛనంగా ప్రారంభించారు. అయితే అప్పటి నుంచి పేదల కుటుంబాలను దత్తత తీసుకునే మార్గదర్శకులను కూడా ఎంపిక చేసుకుంటూ వెళుతున్నారు. తాను నియోజకవర్గాలను పర్యటించినప్పుడు కనీసం రెండు, మూడు బంగారు కుటుంబాలను గుర్తించే పనిగా పెట్టుకున్నారు చంద్రబాబు నాయుడు. ఇప్పటికే ఈ పథకం కింద దాదాపు పదమూడు లక్షల మంది బంగారు కుటుంబాలను ఎంపిక చేశారు. అలాగే మార్గదర్శకులుగా ఉండేందుకు దాదాపు 1.40 లక్షల మంది ముందుకు రావడం కూడా పథకం విజయవంతమవుతుందన్న నమ్మకంతో ఉన్నారు. వీరిలో ప్రవాసాంధ్రులతో పాటు పారిశ్రామికవేత్తలు కూడా ఉన్నారు. సంపద సృష్టించడమంటే పేదల ఇళ్లల్లో వెలుగు నింపడమేనని చంద్రబాబు బలంగా విశ్వసిస్తున్నారు. ఈ పథకం వల్ల కొన్ని కుటుంబాలయినా కూడు, గుడ్డ, నివాసానికి ఇబ్బంది లేకుండా ఉండగలిగితే సగం విజయం సాధించినట్లేనని నమ్ముతున్నారు. ఎంతమందికి అవకాశాలు కల్పించామన్నది కాకుండా వారు జీవితంలో ఆర్థికంగా నిలదొక్కుకునే అవకాశాలు కల్పించడమే ఈ పథకం ముఖ్య ఉద్దేశ్యమని చెప్పారు. దీనివల్ల పేదల కుటుంబాల్లో తొలుత మానసికంగా ధైర్యంవస్తుందని, తర్వాత వారు ఉపాధి అవకాశాలు మెరుగుపర్చుకోవడమే కాకుండా పది మందికి ఉపయోగపడేలా తయారవుతారన్నది చంద్రబాబు ఆలోచన. ఈ మేరకు తన సొంత మీడియాలో విమర్శలు వచ్చినా లెక్క చేయడం లేదు. పీ4 పథకం ఖచ్చితంగా సక్సెస్ అవుతుందని ఆయన బలంగా విశ్వసిస్తున్నారు. మరి ఈ పథకం సక్సెస్ అయితే మాత్రం చంద్రబాబు నాలుగో పర్యాయంలో నూతన పథకంతో జనంలోకి వెళ్లినట్లే అనుకోవాల్సి ఉంటుంది. ఆరోగ్యం కోసం బెస్ట్ విధానం తీసుకురాబోతున్నాం. బిల్‌గేట్స్ ఫౌండేషన్‌తో కలిసి ప్రజారోగ్య పరిరక్షణ చేపడతాం. సంజీవని పేరుతో ప్రజారోగ్య పరిరరక్షణ కార్యక్రమాన్ని చేపట్టనున్నాం. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు సంజీవని తెస్తున్నాం. ఇప్పటికే కుప్పంలో బిల్‌గేట్స్ ఫౌండేషనుతో డీజీ నెర్వ్ సెంటర్ ఏర్పాటు చేశాం. త్వరలో చిత్తూరు జిల్లా వ్యాప్తంగా అమలు చేస్తాం. ఆ తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా అమల్లోకి తెస్తాం" అని సీఎం చంద్రబాబు ప్రకటించారు.

**పీ4 అంటే??**

రాష్ట్రంలోని పేద కుటుంబాలను గుర్తించి సాధికారతను కల్పించటమే పీ-4 ప్రోగ్రాం ఉద్దేశ్యం. సంపద అధికంగా ఉన్న ఫ్యామిలీలను మార్గదర్శులుగా ఉంటారు. వీరు అట్టడుగున ఉన్న ఫ్యామిలీలకు సపోర్టుగా నిలబడే దిశగా ఈ కార్యక్రమాన్ని రూపకల్పన చేశారు. ఇందులో భాగంగా గ్రామా, వార్డుల్లో నిర్వహించే సర్వే, గ్రామసభల ఆధారంగా ఎంపిక చేస్తున్నారు.

# యూరియా సరఫరాపై విజిలెన్స్ నిఘా






**విజయవాడ :** ఏపీలో పలుచోట్ల యూరియా సరఫరాలో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఇదే విషయంపై రాష్ట్ర వ్యవసాయశాఖ ఫోకస్ పెట్టింది. యూరియా కొరత రానివ్వకుండా చర్యలు చేపట్టామని వెల్లడించింది. విజిలెన్స్ నిఘా ఏర్పాటు చేశామని? జిల్లాల వారీ మానిటరింగ్ చేస్తున్నట్లు తెలిపింది.తెలుగు రాష్ట్రాల్లో యూరియా సరఫరా విషయంలో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్న సంగతి తెలిసిందే. ఇరు ప్రభుత్వాలు కూడా యూరియా సరఫరా విషయంలో ఎప్పటికప్పుడు కేంద్రంతో సంప్రదింపులు జరుపుతున్నాయి. యూరియా కొరత లేకుండా తక్షణమే సరఫరా చేయాలని కోరుతున్నాయి.యూరియా సరఫరా విషయంలో రైతులెవరూ ఆందోళన చెందొద్దని వ్యవసాయ శాఖ తెలిపింది. అవసరానికి మించి ఎరువులు అందుబాటులో ఉన్నాయని తెలిపింది. గత ఖరీఫ్ సీజన్ కంటే ప్రస్తుత ఖరీఫ్ సీజన్లోనే ఎరువులను ఎక్కువగా సరఫరా చేశామని పేర్కొంది. రైతుల ఎరువుల అవసరాలను తీర్చేందుకు... సమయానికి, సమృద్ధిగా ఎరువులు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వ పని చేస్తోందని వ్యవసాయ శాఖ స్పష్టం చేసింది.

క్షేత్రస్థాయిలో యూరియా, ఎరువుల కొరత లేకుండా ఉండేలా విజిలెన్స్ నిఘా పెట్టింది.

2025 ఖరీఫ్ సీజన్‌లో రాష్ట్రంలో ఎరువుల వినియోగం గణనీయంగా పెరిగింది.

గత ఖరీఫ్ సీజన్‌లో మొత్తం 8,76,928 మెట్రిక్ టన్నుల ఎరువులు వినియోగించగా, ఈ సంవత్సరం అదే కాలానికి 10,96,239 మెట్రిక్ టన్నుల ఎరువులు వినియోగమయ్యాయి. గత సంవత్సరం కంటే 2,19,311 మెట్రిక్ టన్నులు అధికంగా ఎరువులను రైతులు కొనుగోలు చేశారు. యూరియా వినియోగం 2024లో 3,74,290 మెట్రిక్ టన్నుల నుంచి ఈసారి 4,57,727 మెట్రిక్ టన్నులకు పెరిగింది. ఇది 83,436 మెట్రిక్ టన్నుల అధిక వినియోగాన్ని సూచిస్తోందని వ్యవసాయ శాఖ వెల్లడించింది.డీఏపీ వినియోగం 1,17,582 మెట్రిక్ టన్నుల నుంచి 1,37,884 మెట్రిక్ టన్నులకు పెరిగింది. పొటాష్ వినియోగం 39,054 మెట్రిక్ టన్నుల నుంచి 54,276 మెట్రిక్ టన్నులకు పెరిగి 15,222 మెట్రిక్ టన్నుల మేర పెరిగింది. యూరియా, ఎరువుల కొరత రాకుండా నెలవారీ సరఫరా ప్రణాళికలు అమలు చేస్తున్నట్లు వ్యవసాయశాఖ తాజాగా వెల్లడించింది. కొందరు రైతులు అవసరానికి మించి యూరియాను కొనుగోలు చేస్తున్నారని? దీని వల్ల ఇబ్బందులు వస్తున్నాయని అధికారులు చెబుతున్నారు.రైతులకు మరింత భరోసా కల్పించేలా మార్క్ ఫెడ్ కు ఎరువుల కేటాయింపులను పెంచుతున్నామని వ్యవసాయ శాఖ అధికారులు చెప్పారు. అందుబాటులో ఉన్న ఎరువుల్లో ఇకపై 70 శాతం ఎరువులను మార్క్ ఫెడ్ కు కేటాయించేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. బ్లాక్ మార్కెట్టుకు తరలించిన వారిపై కేసులు పెట్టాలని.. ఆకస్మిక తనిఖీలు చేపట్టాలని జిల్లా కలెక్టర్లను సీఎస్ ఆదేశించారు.

## ఖరీఫ్ రుణ లక్ష్యం రూ.1,80,540 కోట్లు

-మొదటిపేజీ తరువాయి

బ్యాంకింగ్ సేవలపై సమీక్ష. వన్ ఫ్యామిలీ- వన్ ఎంట్రపెన్యూర్ కార్యక్రమం, 175 నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈ పార్కుల ఏర్పాటు అంశంలో బ్యాంకుల సహకారంపై చర్చ. ఎస్ఎల్ బీసీ సమావేశాలు రైతులు, ప్రజలు, ప్రభుత్వ ఆకాంక్షలకు అనుగుణంగా నిర్ణయాలు ఉండాలి. రోటీన్ సమావేశాల వల్ల ఎలాంటి ప్రయోజనం లేదు, ఇండికేటర్లు కూడా రోటీన్ గా మారుతున్నాయి. ఖరీఫ్ లో ఇప్పటికే సగం సమయం గడిచిపోయింది. ఈ పాటికే రైతులకు రుణాలు, ఇన్ పుట్ ఇవ్వాల్సి ఉంది. సీజన్ ఆఖరులో రుణాలు ఇవ్వటం వల్ల రైతులకు ఎలాంటి ఉపయోగం లేదు. మారుతున్న ప్రపంచానికి అనుగుణంగా బ్యాంకర్లూ తమ తీరు మార్చుకోవాల్సి ఉంది. జీఎస్టీలో సంస్కరణల్ని కేంద్రం తీసుకువచ్చింది. నెక్స్ట్ జనరేషన్ సంస్కరణలు వచ్చేస్తున్నాయి. బ్యాంకులు, పబ్లిక్ పాలసీలు ఎప్పుడూ ప్రజల్ని నియంత్రించకూడదు. తదుపరి సంస్కరణల దిశగా ప్రోత్సహించాలి. అమెరికా, చైనా లాంటి దేశాలకు సవాలు విసిరేలా మన ఆర్థిక వ్యవస్థ తయారు అవుతోంది. బ్యాంకులు, ఆర్థిక సంస్థలు కొత్త ఆవిష్కరణల దిశగా ఆలోచనలు చేయాలి. 2047 నాటికి బలమైన ఆర్థిక వ్యవస్థగా భారత్ తయారవుతుంది. ఫాల్స్ లెండింగ్ చేయాలని ఎవరూ సిఫార్సు చేయరు, ఉత్పాదకత లేని రుణాలు కూడా మంచివి కావు. పేదలు- ధనికుల మధ్య అంతరాలు తగ్గేందుకు అవసరమైన చర్యలనూ చేపట్టాలి. ఆర్థికశాస్త్రం చదివిన విద్యార్థిగా, ప్రజాప్రతినిధిగా పేదల గురించి నేను ఆలోచన చేస్తున్నాను. ఓ దశలో సంపద సృష్టి కోసం పరిశ్రమల కోసం దావోస్ లాంటి ప్రాంతాల్లో విస్తృతంగా తిరిగాను అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## బార్ అండ్ రెస్టారెంట్లకు టెండర్ల గడువు పొడిగింపు..

-మొదటిపేజీ తరువాయి

డెడ్‌లైన్ ముగుస్తున్నా దరఖాస్తులు రాకపోవడంతో తుది గడువును ప్రభుత్వం 29 వరకు పెంచింది. అయినా సరే అప్లికేషన్లు పెట్టబోమని మద్యం వ్యాపారులు చెబుతున్నారు. పాలసీలో మార్పులు చేయాల్సిందేనని పట్టుబడుతున్నారు. ఆచరణ సాధ్యం కాని పాలసీని తీసుకొచ్చారని వ్యాపారుల ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగియలేదు

-మొదటిపేజీ తరువాయి

'హిమగిరి(ఎఫ్34)'లను విశాఖపట్నంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాజ్‌నాథ్ సింగ్ జాతికి అంకితం చేశారు. ఈ నౌకలను డిజైన్, స్టెల్త్, ఆయుధాలు, సెన్సార్ వ్యవస్థల్లో అత్యాధునిక సాంకేతికతో తయారు చేశారు. దేశంలోని వేర్వేరు షిప్‌యార్డులలో నిర్మించిన రెండు ఫ్రంట్‌లైన్ సర్ఫేస్ యుద్ధ నౌకలను ఒకేసారి జాతికి అంకితం చేయడం ఇదే ప్రథమం. బ్లూ వాటర్ పరిస్థితుల్లో రక్షణ బాధ్యతలను నిర్వర్తించే సామర్థ్యం ఈ నౌకల సొంతం. ఈ రెండు నౌకలు బహుళ పాత్రలు పోషించనున్నాయని రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. "స్వదేశీ యుద్ధనౌక సామర్థ్యానికి ఈ నౌకలు ప్రతీక. ఆత్మనిర్భర్ భారత్‌కి ఇవి నిదర్శనం. సాంకేతిక పరిజ్ఞానం ఈనౌకల తయారీలో ప్రతిబింబిస్తోంది. 2050 నాటికి 200 యుద్ధనౌకలు నిర్మాణం చేస్తాం" అని రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు.

# క్షేత్రస్థాయి పటిష్టతపై జనసేన దృష్టి



**విశాఖపట్టణం :** జనసేన పార్టీ క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేసేందుకు సిద్ధమవుతుంది. అందుకే విశాఖలో మూడు రోజులపాటు విస్తృత స్థాయిసమావేశం నిర్వహిస్తున్నారు.ఆగస్ట్ 28వ తేదీ నుంచి 30వ తేదీవరకు మూడు రోజులు విస్తృత స్థాయి సమావేశం విశాఖ లో నిర్వాహిస్తున్నారు. ఈ మూడు రోజులు పాటు సేనతో సేనాని పేరిట జరిగే కార్యక్రమంలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పాల్గొననున్నారు. 28వ తేదీన జనసేన లెజిస్టేటివ్ పార్టీ సమావేశం జరుగుతుంది. ఈ సమావేశంలో జనసేన ఎమ్మెల్యేల నుంచి పవన్ కల్యాణ్ ఫీడ్ బ్యాక్ తీసుకుంటారు. పార్టీ క్షేత్రస్థాయిలో ఎలా ఉంది? కూటమి పాలనపై ప్రజలు ఏమనుకుంటున్నారన్న దానిపై ఎమ్మెల్యే అభిప్రాయాలను తెలుసుకుంటారు.టీడీపీ ప్రతి ఏటా నిర్వహించిన మహానాడు తరహాలో ఈ సమావేశాలను మూడు రోజుల పాటు నిర్వహించనున్నారు. అలాగే జనసేన ఎమ్మెల్యేలు ఉన్న నియోజకవర్గాల్లో అధికారులు తమ మాట వినడం లేదని ఎప్పటి నుంచో ఎమ్మెల్యేలు ఆరోపిస్తున్నారు. తాము ఎమ్మెల్యేలుగా ఉన్నప్పటికీ తమ మాట వినకుండా టీడీపీ ఇన్ ఛార్జుల మాటకే విలువ ఇస్తున్నారని, నామినేటెడ్ పోస్టుల విషయంలోనూ జనసేనకు ప్రాధాన్యత ఇవ్వడం లేదని ఇటీవల తరచూ ఎమ్మెల్యేలు చెబుతుండటంతో 28వ తేదీన జరిగే లెజిస్టేటివ్ సమావేశంలో దీనిపై కూలంకషంగా చర్చించే అవకాశముంది. ఎక్కడెక్కడ ఇబ్బందులున్నాయో తెలుసుకుని వాటిని టీడీపీ అధినేత చంద్రబాబు ముందు ఉంచే ప్రయత్నంలో భాగంగా ఈ సమావేశాన్ని పవన్ కల్యాణ్ ప్రత్యేకంగా నిర్వహిస్తున్నట్లు తెలిసింది ఈతరం నేతలను గాడిన తేవడం కష్టమేనా? పార్లమెంటు నియోజకవర్గాల వారీగా... 28వ తేదీ మధ్యాహ్నం రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరగనుంది. ఆగస్ట్ 29వ తేదీన ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటలకు పార్లిమెంట్ నియోజక వర్గాల వారిగా పదిమంది పార్టీ నేతలతో చర్చిస్తారు. అనంతరం పర్యావరణం , మహిళా బాధ్యత పై రక్షిత మంచినీటి పథకం, ఉపాధి క్షల్పన,మీద చర్చలు ఉంటాయి. కొత్త నాయకత్వం బయటకు వచ్చేలా ప్రోత్సహించేందుకే ఈ రకమైన సమావేశాలు అని జనసేన చెబుతుంది. విపక్షం సోషల్ మీడియా వినియోగించి చేసిన దుష్ప్రచారంపై కూడా చర్చిస్తారు. ఏడాది నుంచి అందించిన సుపరిపాలన మీద చర్చ జరుగుతుంది. ఎన్నికలు గడిచి పథ్నాలుగు నెలలు కావడంతో ఇప్పటి వరకు పార్టీ శ్రేణులతో గడిపే సమయం లేకపోవడం తో ఇప్పుడు ఈ కార్యక్రమంతో పార్టీ నాయకులు, కార్య కర్తలతో పవన్ కళ్యాణ్ కలిసి ఉంటారు. ఈ నెల 30 వ తేదీ జనసేన మహా సభ మధ్యాహ్నం ఒంటి గంట నుంచి సభ ప్రారంభమవుతుంది. సాయంత్రం 6 గంటలకు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ప్రసంగం ఉంటుంది.ఇప్పటికే సేనతో సేనాని కార్యక్రమ పోస్టర్ ను మంత్రి నాదెండ్ల మనోహర్ విడుదల చేశారు. పార్టీ విస్తృత స్థాయి సమావేశాలకు సంబంధించిన ఏర్పాట్లను నాదెండ్ల పరిశీలించారు. క్యాడర్ లో ఉన్న అసంతృప్తిని పోగొట్టడానికి, కొత్త నాయకత్వాన్ని ఆహ్వానించడానికి, పార్టీలో, ప్రభుత్వంలో ఉన్న సమస్యలను పరిష్కరించడానికి ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందని జనసేన నేతలు చెబుతున్నారు. పవన్ కల్యాణ్ స్వయంగా హాజరయి క్యాడర్, ఇబ్బందులను విని వాటిని తొలగించే ప్రయత్నం చేస్తారని నమ్ముతున్నారు.

# పారదర్శకంగా మెగా డీఎస్సీ నిర్వహించిన కూటమి ప్రభుత్వం

**యువతకు ఇచ్చిన మాట ప్రకారం కూటమి ప్రభుత్వం 16,347 టీచర్ పోస్టులతో, మెగా డీఎస్సీ నిర్వహించాం.**

**ప్రతి ఏటా మెగా డీఎస్సీ నిర్వహించి యువ ఉపాధ్యాయులతో విద్య రంగాన్ని దేశంలోనే తొలి స్థానంలో నిలబెడతాం.**

**ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్, దివ్యాంగ అభ్యర్థులకు వయస్సు మినహాయింపు ఇచ్చి వారికీ అండగా నిలబడ్డాం.**

**యువత బాగుపడటం ఇష్టంలేని జగన్మోహన్ రెడ్డి మెగా డీఎస్సీని ఆపడానికి 24 కేసులు వేయించాడు, అవన్నీ తట్టుకుని “మెగా డీఎస్సీ” ప్రక్రియను పూర్తి చేసిన ఘనత లోకేష్ గారికి దక్కుతుంది.**

**1994 వ సం.లో16,238 పోస్టుల భర్తీ.మొదలు 1995, 96, 97 ,98,2000, 2001,2002,2003వరకు వరుసగా డీఎస్ సి ల నిర్వహణ.**

**2014,2018,2019లలో డీఎస్సీ ల నిర్వహణ**

**2025 లో కూటమి ప్రభుత్వం లో రాష్ట్ర వ్యాప్తంగా 16,347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ...**

**రాష్ట్రంలో పెద్ద ఎత్తున ఉపాధ్యాయ పోస్టుల భర్తీ చేసిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానికే దక్కుతుంది:**

**గౌ.రాష్ట్ర రవాణా యువజన క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**

**రాయచోటి,ఆగస్టు 26 ప్రజా జ్యోతి** పారదర్శకంగా మెగా డీఎస్సీ నిర్వహించిన కూటమి ప్రభుత్వం నకే దక్కుతుందని గౌ. రాష్ట్ర రవాణా యువజన క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు రాష్ట్ర రవాణా యువజన క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కామెంట్స్ యువతకు ఇచ్చిన మాట ప్రకారం కూటమి ప్రభుత్వం 16,347 టీచర్ పోస్టులతో, మెగా డీఎస్సీ నిర్వహించాం. విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలతో పాటు... స్టూడెంట్ టీచర్ రేషియో కి సరిపడా ఉపాధ్యాయులు ఉంటేనే విద్యారంగ ముఖచిత్రం మార్చగలిగేది అని నమ్మిన విద్యావంతుడు లోకేష్ గారి నాయకత్వంలో యువత కల నిజమైంది. ప్రభుత్వ విద్యలో విద్యా ప్రమాణాలను మెరుగు పర్చేందుకు గత 14 నెలలు గా సమర్థవంతంగా సంస్కరణలు అమలు చేస్తూ బడులకు నూతన వెలుగులు తెస్తున్న నారా లోకేష్ గారు. 2014-2019 టీడీపీ ప్రభుత్వం 2014-19 మధ్య 2 డీఎస్సీలు జరిపి 18వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసింది టీడీపీ ప్రభుత్వం. చంద్రబాబు నాయుడు గారు 14 ఏళ్ల ముఖ్యమంత్రి హోదాలో దాదాపు 13 డీఎస్సీలు జరిపి 1,80,208 పోస్టులు భర్తీ చేసి చరిత్ర సృష్టించారు. ఇప్పుడు విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులలో అధిక భాగం ఆయన హయాంలో ఉద్యోగాలు పొందినవారే. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత సమగ్ర శిక్షా సొసైటీ ఆధ్వర్యంలోని కస్తూర్బాగాంధీ బాలిక విద్యాలయాల్లో ఖాళీగా ఉన్న 729 నాన్ టీచింగ్ స్టాఫ్ పోస్టులను భర్తీ చేసింది. 90 మంది యువతను కొత్తగా ఉపాధ్యాయులుగా నియమించింది. 700 కోయభారతి టీచర్ పోస్టులు భర్తీ చేశాము. జూనియర్ కాలేజీల్లో 700 మంది సిబ్బంది సేవలు పునరుద్ధరణ చేశాము. 476 ప్రభుత్వ జూనియర్ కాలేజీలలో 3619 మంది కాంట్రాక్టు లెక్చరర్ల సేవలు పునరుద్ధరణ చేశాము.

టీచర్లపై పని ఒత్తిడి తగ్గించేందుకు గత ప్రభుత్వంలో ఆరు రకాల బడుల విధానం ఉండగా కూటమి ప్రభుత్వం వాటిని తొమ్మిది రకాల బడులుగా మార్చింది. జగన్మోహన్ రెడ్డి దగా డీఎస్సీ 2019 ఎన్నికలకు ముందు రాష్ట్రంలో 2 లక్షల 30 వేల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని, టీచర్ పోస్టులు 23 వేలకు పైగా ఖాళీగా ఉన్నాయని మెగా డీఎస్సీ ఇస్తానని యువతకు జగన్ రెడ్డి హామీనిచ్చి, అధికారం చేపట్టిన 4 ఏళ్ల 9 నెలల తరువాత 2024 ఎన్నికలకు సరిగ్గా 2 నెలల ముందు కేవలం 6,100 పోస్టులకు డీఎస్సీ విడుదల చేసి నిరుద్యోగులను మోసం చేశాడు ప్రతి ఏడాది డీఎస్సీ అని, అధికారం చేతుల్లో ఉన్నప్పుడు ఒక్క డీఎస్సీ కూడా ప్రకటించకుండా మెగా, జంబో, మినీ డీఎస్సీ అని కాలం గడిపేసిన దగాకోరు జగన్ రెడ్డి. టెట్, డీఎస్సీ కలిపి నోటిఫికేషన్ ఇచ్చి అభ్యర్థులను గందరగోళానికి గురి చేసిన ఘనుడు జగన్ రెడ్డి. నోటిఫికేషన్ ఇచ్చిన 30 రోజుల్లోనే పరీక్షలు పెట్టడానికి ప్రణాళిక చేసిన తుగ్లక్ దేశంలో ఎక్కడైనా ఉన్నాడు అంటే కేవలం జగన్ రెడ్డి మాత్రమే. నీతి ఆయోగ్ నివేదిక ప్రకారం నాణ్యమైన విద్యలో 3వ స్థానం నుంచి 19వ స్థానానికి దిగజార్చాడు. 2013లోనే రద్దు చేసిన అప్రెంటీస్ విధానాన్ని కూడా జగన్ రెడ్డి పునరుద్దరించాడు. అంటే డీఎస్సీ ద్వారా ఉద్యోగాలు పొందిన టీచర్లకు రెండేళ్ల పాటు పేస్కేలు అమలు చేయకుండా, గౌరవ వేతనంతో సరిపెట్టేలా ప్లాన్ చేసి దగాకోరు జగన్ రెడ్డి. పిల్లలకు పాఠాలు చెప్పే టీచర్లు లేకుండా పాఠశాలలు నడిపాడు. టీచర్లు లేకుండా, స్కూల్స్ ఉద్ధరించేసా అని చెప్పుకున్నాడు.. ఇది విద్యా రంగంపై జగన్మోహన్ రెడ్డికి ఉన్న చిత్తశుద్ధి.... 5 ఏళ్ళు ఒక్క ఉద్యోగ నోటిఫికేషన్/ భర్తీ చేయకుండా, యువతని దారుణంగా మోసం చేసిన జగన్ రెడ్డి. స్కూళ్ళకు రంగులు వేసి రంగురంగుల బెంచీలు, కుర్చీలు వేసి... నాడు-నేడు అని కలర్ ఫుల్ పేజ్ యాడ్లు ఇచ్చుకుంటే విద్యారంగ ముఖచిత్రం మారదు అని వైసీపీ నేతలు తెలుసుకుంటే మంచిది. ప్రభుత్వ టీచర్లపై కత్తికట్టి రాష్ట్ర వ్యాప్తంగా 1,69,642 మంది ప్రభుత్వ ఉపాధ్యాయులపై కక్ష సాధించింది నిజామా? పీఆర్సీ సాధన కోసం ఉద్యోగులు నిర్వహించిన విజయవాడ బీఆర్టీఎస్ రోడ్డు ముట్టడికి ప్రయత్నించిన ఉపాధ్యాయులపై లాఠీఛార్జ్ చేయించారు. గౌరవప్రదమైన వృత్తిలో ఉన్న గురువులను



మద్యం దుకాణాల ముందు కాపలా పెట్టించారు. మరుగుదొడ్లను కడిగించారు.సిఫార్సు బదిలీల పేరుతో రూ.50 కోట్లు అక్రమంగా లాగేసు కున్నారు.ఎన్నికల విధుల నుంచి కావాలని తప్పించే యత్నానికి పూను కున్నారు. పని వేళల్లో కాకుండా రాత్రి సమయంలో విద్యార్థుల ఇళ్లకు వెళ్లి నోటు పుస్తకాలు తనిఖీలు చేయాలని ఆదేశించారు. ఆన్ లైన్ లోనూ నోటు పుస్తకాలు తనిఖీ చేసి టీచర్లపై ఒత్తిడి తెచ్చారు. పాఠశాలల్లో 27 అంశాలు పరిశీలించాలంటూ ముప్పుతిప్పలు పెట్టారు. మధ్యాహ్న భోజన పథకం, నాడు నేడు పనుల బాధ్యతలను అప్పగించారు.ఫోటోలు తీసి, యూప్ లో అప్ లోడ్ చేయాలనే నిబంధన పెట్టింది. ఫోటోలు అప్ లోడ్ కాకపోతే షోకాజ్ నోటీసులు ఇచ్చింది.నాడు నేడు పనుల పర్యవేక్షణ బాధ్యతలు అప్పగించిప్రధానోపాధ్యాయులపై ఒత్తిడి తెచ్చింది. కోడిగుడ్లను గుత్తేదారు సకాలంలో బడికి సరఫరా చేయని చోట విద్యార్థులకు గుడ్డుపెట్టలేదని ప్రధానోపాధ్యాయులకు షోకాజ్ నోటీసులు ఇచ్చారు . సకాలంలో ఏ ఒక్క నెల జీతాలు ఇచ్చారా? రాష్ట్ర రవాణా యువజన క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

## మట్టి గణేష్ విగ్రహాలను వాడుదాం పర్యావరణ పరిరక్షణకు చేయూత నిద్దాం



**రాయచోటి ఆగస్టు 26 ప్రజా జ్యోతి** మట్టి గణేష్ విగ్రహాలనువాడుదాంపర్యావరణ పరిరక్షణకు చేయూత నిద్దామని అన్నమయ్య జిల్లా ప్రజలకు కలెక్టర్ శ్రీధర్ చామకూరి మంగళవారం పిలుపునిచ్చారు. ఈనెల 27న వినాయక చవితి పండుగను పురస్కరించుకొని జిల్లా కాలుష్య నియంత్రణ మండలి మరియు రాయచోటి పురపాలక సంఘం వారి ఆధ్వర్యంలో.మంగళవారం రాయచోటి మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం వద్ద మట్టి వినాయక విగ్రహాలను జిల్లా కలెక్టర్ శ్రీధర్ పంపిణీ చేశారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో మొత్తం 1500 మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

## ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు

**- తెలుగుదేశం పార్టీ బద్వేల్ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ రితేష్ రెడ్డి**



**బద్వేల్ ఆగస్టు 26 (ప్రజా జ్యోతి న్యూస్)** వినాయక చవితి పర్వదినం సందర్భంగా రాష్ట్ర ప్రజలకు, మీడియా మిత్రులకు తెలుగుదేశం పార్టీ బద్వేల్ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ రితేష్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలందరికీ సకల శుభాలు కలగాలని, అందరి జీవితాల్లో విఘ్నాలు తొలగిపోయి విజయాలు సిద్ధించాలని గణనాథుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కోరుకుంటున్నానని ఆయన తెలిపారు. నియోజకవర్గంలోని ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో, ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి వినాయక ప్రతిమలను పూజించాలని, ప్రజలందరూ కూడా ప్రశాంతమైన వాతావరణంలో వినాయక చవితి వేడుకలు, గణేష్ నిమజ్జనం కార్యక్రమాలు జరుపుకోవాలని సూచించారు.

## వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపిన కడప డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి



**బద్వేల్ ఆగస్టు 26 (ప్రజా జ్యోతి న్యూస్)** కడప జిల్లా డీసీసీ బ్యాంక్ చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి వినాయక చవితి పర్వదినం సందర్భంగా ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. విఘ్నేశ్వరుడి ఆశీస్సులు తెలుగు ప్రజల ప్రతి ఒక్కరికి లభించి సుఖసంతోషాలతో, విజయాలతో నిండిన జీవితం కలగాలని ఆకాంక్షించారు. మట్టి గణపతిని పూజించి పర్యావరణాన్ని పరిరక్షించడంలో భాగస్వామ్యం కావాలని ప్రజలను కోరారు. రాష్ట్రంలో సంక్షేమ పాలన, సుపరిపాలన అందిస్తున్న కూటమి ప్రభుత్వం పది కాలాలపాటు చల్లగా కొనసాగాలని మనసారా కోరుకుంటున్నానని అన్నారు. జిల్లా ప్రజల సమష్టి అభ్యున్నతే మన లక్ష్యం అని, వినాయకుని ఆశీస్సులతో జిల్లా అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని కడప జిల్లా డిసిసి బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి ఆకాంక్షించారు.

## సకల సంకట నివారకుడు వినాయకుడు

త్రిగుణాత్మకం స్వరూపుడు , త్రైమూర్త్య భావనతో విరాజిల్లుతు న్న వినాయకుడు వైదిక కాలం నుండి భారతా వనిలో ఆది దైవ స్వరూపంగా ఉపాసించ బడుతున్నాడు . ప్రకృతిలో రజస్తమో గుణాది స్వరూపు డైన విఘ్నేశ్వరుని ‘ గుణేశుడు ‘ అని అభివర్ణించారు. కాలక్రమేణ గణేశుడు అయినాడు . గాణాపత్యం సంప్రదాయానుసారం గణము అనగా సత్య రజస్తమో గుణ సమ్మేళనం. ఈ త్రిగుణాధిపతి విఘ్నేశ్వరుడు పురాణేతిహాసాల బట్టి సకల దేవతా గణాలకు అధిపతి కనుక గణపతి సార్థక నామధేయం కలిగింది. లింగ పురాణం ప్రకా రం బలగర్వితులైన రక్కసులు, స్వర్గ లోకాన్ని ఆక్రమించి, దేవతలను అష్ట కష్టా లకు గురి చేయగా వారు పరమ శివుని ప్రార్థించగా, ఆయన రాక్షస సంహారానికి గణపతిని సృష్టించి, రాక్షసులను సంహరించ మనగా , అందులో తన ప్రమేయం లేదని, ఆగ్రహించిన పార్వతి, పరమేశ్వరునిపై కోపాన్ని గణపతిపై ప్రదర్శించి, ఏనుగు తలతో , బాన కడుపు తో , వికార రూపుడై ఉండునటు శ పించగా, చింతా క్రాంతుడైన గణేశుని, శివు దూరడించి, సకల దేవత గణాధిపతిగా, సకల విఘ్న నివారణ దైవంగా అనుగ్రహించాడు. మరో కథనం ప్రకారం గజాసురుని సంహరించి, పరమేశ్వరుని అనుగ్రహం తో పార్వతి చేత పిండి బొమ్మగా చేయబడి, ప్రాణాలు కోల్పోయిన గణపతి, గజాసురుని తలతో పునరుజ్జీవితు డైనట్లు ప్రచారంలో ఉంది. పార్వతీ పరమేశ్వరులు విహరిస్తూ కొలనులో ఉండగా, గజదంపతుల శృంగారాన్ని చూచి మైమరచి, తాము అదే రూపాలతో క్రీడించగా గజముఖుడైన గణపతి ఆవిర్భవించినట్లు ఐతిహ్యం. గణపతి, పరమేశ్వరునికి తనయుడే కాకుండా విష్ణు రూపుడు కూడా. “ శుక్లాం బరధరం విష్ణుం, శశివర్ణం” అన్న ప్రస్తుతి నిరంతరం పఠితమే. పృధ్వీతత్వం ప్రధానంగా కలవారు పరమేశ్వరుని, జలతత్వం కలవాడు గణపతిని, తేజస్తత్వం కలవారు దుర్గా మాతను, వాయుతత్వం కలవారు సూర్యుని, ఆకాశ తత్వం కలవారు విష్ణువు ను ప్రార్థిస్తు ఉండగా , కేవలం ఒక దేవతా మూర్తి కి ఏ శుభకార్యంలో నైనా, తొలి పూజ గావించడం పాంచభౌతిక శరీరధారు లైన మానవులు ఆచరించే సంప్రదాయం, ప్రత్యేకం. సకల దేవతా మూర్తి యైన గణేశుని శుభకార్యాలో తొలి పూజార్హుని చేయడం సనాతన ఆచారం. భాద్రపద శుక్లపక్ష చవితి నాడు గజాసుర సంహారం చేసినందున ఆనాటి నుండే గజానన పూజ ప్రారంభ మైనట్లు కథనం.

# సామాజిక న్యాయ యాత్రలో కాంగ్రెస్ సాహస యత్నం

భారత దేశంలో రిజర్వేషన్ల వ్యవస్థ స్వాతంత్ర్యానంతరం సామాజిక న్యాయం సాధనకు ఒక ప్రధాన సాధనంగా నిలిచింది. ముఖ్యంగా సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడిన వర్గాలకు సమాన అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో రాజ్యాంగం రిజర్వేషన్లను అనుమతించింది. తాజాగా కాంగ్రెస్ పార్టీ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలన్న నిర్ణయం తీసుకోవడం రాజకీయంగా, సామాజికంగా ప్రాధాన్యమైనదిగా కనిపించినా, అది చట్టపర, న్యాయపర పరిమితుల కఠిన పరీక్షను తప్పనిసరిగా ఎదుర్కోవలసి ఉంటుంది. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 15, 16 ప్రకారం విద్యా, ఉద్యోగ అవకాశాల్లో వెనుకబడిన వర్గాలకు రిజర్వేషన్లు ఇవ్వవచ్చు. కానీ ఈ చర్యలు సమానత్వ హక్కును ఉల్లంఘించ రాదు. అందుకే సుప్రీంకోర్టు తీర్పులు అత్యంత ప్రాధాన్యంగా మారాయి. 1992లో ఇంద్ర సాహ్నీ కేసులో సుప్రీంకోర్టు రిజర్వేషన్లు మొత్తం 50 శాతం మించ కూడదని స్పష్టం చేసింది. రిజర్వేషన్లు శాశ్వత పరిష్కారం కాదని, తాత్కాలిక సహాయక చర్యలుగా మాత్రమే ఉండాలని తీర్పు చెప్పింది. తరువాత 2019లో కేంద్రం ఆర్థికంగా బలహీన వర్గాలకు 10 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు రాజ్యాంగ సవరణ చేసింది. కానీ 50 శాతం పరిమితి ఇప్పటికీ రాజ్యాంగ మౌలిక నిర్మాణంలో భాగమని కోర్టు పునరుద్ఘాటించింది. 2021లో మహారాష్ట్రలో మరాఠా వర్గానికి ప్రత్యేకంగా రిజర్వేషన్ కల్పించగా, మొత్తం రిజర్వేషన్లు 60 శాతం దాటాయి. దీనిని సుప్రీంకోర్టు రద్దు చేసింది. రాష్ట్ర ప్రభుత్వాలు స్వయంగా కుల గణన చేయలేవని, ఆ అధికారం కేంద్రమే కలిగినదని స్పష్టం చేసింది. ఈ తీర్పు తరువాత 50 శాతం పరిమితి మరింత బలమైన న్యాయపర అవరోధంగా నిలిచింది. రాష్ట్రాల అనుభవాలు కూడా దీనిని బలపరుస్తున్నాయి. తెలంగాణ ప్రభుత్వం ముస్లింలకు 12 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు ప్రయత్నించినా, 50 శాతం పరిమితి కారణంగా కేంద్ర ఆమోదం లభించలేదు. ఆంధ్ర ప్రదేశ్‌లో కాపులను బీసీ జాబితాలో చేర్చాలని చేసిన ప్రయత్నం కూడా ఇదే కారణంతో అమలులోకి రాలేదని ఉదాహరణలు చూపుతున్నాయి. కేవలం రాష్ట్రం చట్టం చేస్తే సరిపోదుబీ కేంద్ర అనుమతి, రాజ్యాంగ సవరణ, సుప్రీంకోర్టు మార్గదర్శకాలు తప్పనిసరిగా అనుసరించాలి. కాబట్టి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలంటే మొదట రాష్ట్ర శాసనసభలో చట్టం ఆమోదం పొందాలి. ఆ తరువాత గవర్నర్, రాష్ట్రపతి ఆమోదం అవసరం. ముఖ్యంగా 50 శాతం పరిమితిని




ఎత్తివేయాలంటే రాజ్యాంగ సవరణ తప్పనిసరి. ఆ సవరణ కూడా సుప్రీంకోర్టు పరీక్షను తప్పని సరిగా ఎదుర్కోవాలి. ఈ దిశగా కాంగ్రెస్ పార్టీ అనుభవజ్ఞులైన న్యాయ నిపుణుల సలహాలు తీసుకుంటూ ముందుకు సాగుతుందని పార్టీ వర్గాలు వెల్లడిస్తున్నాయి. దీనివల్ల చట్టపరమైన ఆటంకాలను తగ్గించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని కాంగ్రెస్ నేతలు స్పష్టం చేస్తున్నారు. సామాజిక వాస్తవాల పరంగా చూస్తే బీసీలు దేశ జనాభాలో అత్యధిక వర్గమని అనేక అధ్యయనాలు నిర్ధారించాయి. 2023లో బీహార్‌లో జరిగిన కుల గణనలో బీసీలు 63 శాతం ఉన్నారని వెల్లడైంది. దేశవ్యాప్తంగా కూడా బీసీలు జనాభాలో సగానికి మించిన వారని అంచనాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో బీసీ రిజర్వేషన్ పెంపు డిమాండ్ బలపడుతోంది. కానీ అది నేరుగా అమలు కావాలంటే కేంద్ర ఆధ్వర్యంలో కుల గణన జరగడం, బీసీల వెనుకబాటు తనాన్ని శాస్త్రీయ ఆధారాలతో నిరూపించడం, 50 శాతం పరిమితిని తొలగించేందుకు రాజ్యాంగ సవరణ చేయడం, అంతేకాదు రిజర్వేషన్లతో పాటు విద్య, ఉపాధి, ఆర్థిక వనరులలో బీసీలకు ప్రత్యేక పథకాలు రూపకల్పన చేయడం తప్పనిసరి. కాంగ్రెస్ పార్టీ నిర్ణయం రాజకీయంగా బీసీ ఓటు బ్యాంక్‌ను ఆకర్షించే వ్యూహంగా ఉన్నా, న్యాయపర పరిమితులను అధిగమించకుండా ఇది ఆచరణలోకి రావడం కష్టసాధ్యం. వాస్తవానికి బీసీల శక్తివంతీకరణకు చట్టపర, న్యాయబద్ధ చర్యలతో పాటు ఆర్థిక -విద్యా అవకాశాల విస్తరణే ప్రధాన మార్గం. కేవలం రిజర్వేషన్లే కాక సమగ్ర అభివృద్ధి చర్యల ద్వారానే నిజమైన సామాజిక సమానత్వం సాధ్యమవుతుంది. కాంగ్రెస్ పార్టీ 42 శాతం బీసీ రిజర్వేషన్ల నిర్ణయం సామాజిక న్యాయం వైపు అడుగైనా, అది ఇంద్ర సాహ్నీ తీర్పు, మరాఠా కేసు తీర్పు, రాష్ట్రాల గత అనుభవాల వెలుగులో తప్పనిసరిగా కఠిన న్యాయపర పరీక్షను ఎదుర్కొంటుంది. చట్ట, న్యాయ పరిమితులలో ఉండకపోతే లక్ష్యం నెరవేరదు. కానీ కుల గణన, రాజ్యాంగ సవరణ, ప్రత్యేక అభివృద్ధి పథకాల సమన్వయం జరిగి న్యాయ నిపుణుల సూచనలతో ముందుకు సాగితేనే బీసీలకు వాస్తవ ప్రయోజనం కలుగుతుంది.

# ఘనంగా టీటీడీ ఎంప్లాయిస్ కోఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ సర్వసభ్య సమావేశం




తిరుపతిలోని మాహతి ఆడిటోరియంలో టీటీడీ ఎంప్లాయిస్ కోఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సొసైటీ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షుడు ఆర్. కిషోర్ కుమార్ ఆధ్వర్యంలో 87వ వార్షిక నివేదిక సమర్పించబడింది. ఆర్థిక సంవత్సరం 2024-2025 ఆడిట్ రిపోర్టును ఆమోదించి, సొసైటీ సాధించిన నికర లాభం రూ. 8.66 కోట్లలో నుంచి సభ్యుల పెట్టుబడిపై 15.5% డివిడెండ్‌గా రూ. 4.33 కోట్లు చెల్లించాలని నిర్ణయించారు. సమావేశంలో, గత 20 సంవత్సరాలుగా పనిచేస్తున్న టైమ్ స్కేల్ ఉద్యోగి సర్వీస్‌ను క్రమబద్ధీకరించడానికి, అలాగే సభ్యులకు దీపావళి కానుకగా రూ. 500 గిఫ్ట్‌లు ఇవ్వడానికి ఆమోదం తెలిపారు. మరణించిన సభ్యుల ఇన్సూరెన్స్ మొత్తాన్ని రూ. 3 లక్షల నుంచి రూ. 4 లక్షలకు పెంచాలని నిర్ణయించారు. గతంలో జరిగిన నియామకాలపై తగిన చర్యలు తీసుకోవాలని, జనరల్ బాడీ అనుమతి లేకుండా చెల్లించిన రూ. 10 లక్షలను రికవరీ చేయాలని తీర్మానించారు. బ్యాంక్ కార్యకలాపాలను పటిష్టం చేయడానికి మరియు అవకతవకలను నివారించడానికి ఒక "సూపర్ వైసరీ కౌన్సిల్" ఏర్పాటు చేయాలని, అలాగే రిటైర్డ్ ఏఈఓ/ ఏఏఓ లేదా సూపరింటెండెంట్ స్థాయి అధికారిని అడిషనల్ ఛార్జ్‌తో నియమించాలని నిర్ణయించారు. ఎస్వీఐఎంఎస్ ఉద్యోగులకు ఇచ్చిన సభ్యత్వంలో ఉన్న చట్టపరమైన లోపాలను సవరించి, సహకార శాఖ ఆమోదం కొరకు పంపాలని ఆమోదించబడింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు, కోశాధికారి, డైరెక్టర్లు మరియు సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.

# వెనుకబడిన రాయలసీమలో వలసల నివారణకు కడప ప్రభుత్వరంగ ఉక్కు ఏర్పాటే ఏకైక మార్గం

డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి జి.రామన్న




**బద్వేల్ ఆగస్టు 26 (ప్రజా జ్యోతి న్యూస్)** కడపలో ప్రభుత్వరంగ ఉక్కు పరిశ్రమ ఏర్పాటు కోసం రాష్ట్ర వ్యాప్తంగా డివైఎఫ్ఐ పోరాటాలు ఉధృతం చేస్తామని, వెనుకబడిన రాయలసీమ లాంటి ప్రాంతంలో వలసలు నివారణకు కడప ఉక్కు పరిశ్రమ ఏకైక మార్గం అని డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి జి.రామన్న తెలిపారు. మంగళవారం నాడు డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సమావేశం బద్వేలు లో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రామన్న మాట్లాడుతూ ఇప్పటికే వెనుకబడిన రాయలసీమలో కరువు వలసలతో ఉపాధి పరిశ్రమలు లేక యువత వలసలు పోతున్నారని అన్నారు.వలసలు,ఆత్మహత్యల నివారణకు కడప ఉక్కు లాంటి భారీ పరిశ్రమ అవసరం అన్నారు.కేంద్రం ఎందుకు కడప ఉక్కు పై నోరు మెదపడం లేదన్నారు.రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం పై ఒత్తిడి తేవాలని అన్నారు.జరిగిన పార్లమెంటు సమావేశాలలో కడప ఉక్కు పైన ఎంపీ లు మాట్లాడకపోవడం దారుణం అన్నారు. కడప ఉక్కు పై రాష్ట్ర స్థాయి ఉద్యమాలు చేపడతామని అన్నారు. అలాగే జిల్లా లో సిమెంటు,సోలార్ పరిశ్రమలు ఎక్కువగా ఉన్నాయని కానీ స్థానిక యువతకు అందులో ఉద్యోగాలు లేవన్నారు. ఇక్కడి భూమి తీసుకొని,ఇక్కడి వనరులు వాడుకొని ఇక్కడ లాభాలు సంపాదించి స్థానిక యువతకు ఉద్యోగాలు ఇవ్వడంలో ఎందుకు నిర్లక్ష్యం అన్నారు. స్థానిక పరిశ్రమలో యువతకు ఉద్యోగాలు ఇవ్వకుంటే పరిశ్రమలు ముట్టడిస్తామన్నారు. డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ముడియం చిన్ని వీరనాల శివకుమార్ లు మాట్లాడుతూ నిర్వాసిత యువతకు ఉద్యోగాలు ఇవ్వడంలో పాలకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. తెలుగుగంగ, సోమశిల, గండికోట నిర్వాసిత ప్రజలు భూములు కోల్పోతే యువతకు ఉద్యోగాలు ఇవ్వకుండా మోసం చేస్తున్నారని అన్నారు. యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని,జిల్లా ప్రజాప్రతినిధులను డిమాండ్ చేస్తున్నామని అన్నారు.కడప ఉక్కు కోసం భవిష్యత్ లో జరిగే పోరాటాలలో భాగస్వామ్యం కావాలని పిలుపునిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు రెబ్బ నర్సింహులు జిల్లా సహాయ కార్యదర్శి ఎస్కె ఆదిల్ జిల్లా కమిటీ సభ్యులు విజయ్ విశ్వనాథ్ సురేంద్ర మస్తాన్ షరీఫ్ ఫాతిమా యువరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# డొక్కా సీతమ్మ కాంటీన్ లో అన్నదానం చేసిన తుమ్మలపల్లి రమేష్





తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో గత ఎన్నికల అనంతరం నుంచి ప్రతీ మంగళవారం నిర్విరామంగా నిర్వహణ

**కాకినాడ జిల్లా జగ్గంపేట ప్రజా జ్యోతి రిపోర్టర్ స్వామి** జగ్గంపేట నియోజకవర్గం జగంపేట టౌన్ పాత పోలీస్ స్టేషన్ ఆవరణలో తుమ్మలపల్లి సత్యనారాయణ భూపతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మరియు జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో డొక్కా సీతమ్మ కాంటీన్ నిర్వహించారు. ఈరోజు ఈ కార్యక్రమానికి తుమ్మలపల్లి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యి పేదలకు అన్నం వడ్డించారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు మాట్లాడుతూ అందరికీ అన్నం పెట్టే డొక్కా సీతమ్మను మా పవన్ కళ్యాణ్ ఆదర్శంగా తీసుకుంటే మా నాయకుడు తుమ్మలపల్లి రమేష్ పవన్ కళ్యాణ్ గారిని స్ఫూర్తి గా తీసుకుని తన సొంత ఖర్చులతో ప్రతి మంగళవారం నిర్విరామంగా డొక్కా సీతమ్మ క్యాంటీన్ నిర్వహిస్తున్నారని, సేవా కార్యక్రమాలను చేస్తున్నారని అన్నారు. ఈరోజు డొక్కా సీతమ్మ కాంటీన్ ద్వారా సుమారు 500 మందికి అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట నియోజకవర్గం జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# కళాశాలలో వినాయక చవితి పూజ పత్ర ప్రదర్శన.



**పోడూరు, ఆగస్టు 26,ప్రజాజ్యోతి న్యూస్(రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).** స్థానిక అద్దేపల్లి సత్యనారాయణ మూర్తి ప్రభుత్వ స్వయం ప్రతిపత్తి కళాశాల, వృక్షశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులు వినాయక చవితి పండగ సందర్భంగా పూజలో ఉపయోగించే 21 రకాల మొక్కల పత్రాలను మంగళవారం సేకరించి ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి రాజరాజేశ్వరి ముఖ్య అతిథిగా హాజరై వివిధ పత్ర రకాల విశిష్టతను వివరించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థుల యొక్క సాంస్కృతిక అభిరుచిని అభినందిస్తూ ఈ పత్రాలు ఆరోగ్య సమగ్రతను కాపాడతాయని ఆమె తెలిపారు . ఈ కార్యక్రమానికి కళాశాల ఐక్యూ ఎ సి కోఆర్డినేటర్ కె భద్రాచలం, అకడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ వి యామిని, జంతుశాస్త్ర అధ్యాపకులు డాక్టర్ ఎం రామకృష్ణ, తెలుగు విభాగాధిపతి డా.బి. వెంకటస్వామి,వృక్షశాస్త్ర అధ్యాపకులు పి శ్రీనివాసరావు, వి శిరీష మరియు ఇతర అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

## వినాయకుని విగ్రహాలను పంపిణీ చేసిన బీజేవైఎం డిస్టిక్ జనరల్ సెక్రెటరీ అశోక్ కుమార్ రెడ్డి



**బద్వేల్ ఆగస్టు 26 (ప్రజా జ్యోతి న్యూస్)** బద్వేల్ పట్టణంలో వినాయక చవితి పురస్కరించుకొని ముందస్తుగా బీజేవైఎం డిస్టిక్ జనరల్ సెక్రటరీ అశోక్ కుమార్ రెడ్డి, బిజెపి డిస్టిక్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ రవిచంద్ర రెడ్డి, బిజెపి బద్వేల్ పట్టణ అధ్యక్షుడు దర్శి వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో బద్వేల్ పట్టణంలోని కూరగాయల మార్కెట్ ప్రాంతంలో పలువురికి మట్టితో తయారుచేసిన వినాయకుని విగ్రహాలను వారి చేతులు మీదుగా పలువురికి ఉచిత విగ్రహ విస్తరణ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మట్టి వినాయకులను వాడడం వల్ల పర్యావరణానికి ఎంతో మేలు జరుగుతుందన్నారు. ఎందుకంటే ప్లాస్టర్ ఆఫ్ పారిస్ (పిఓపి) విగ్రహాలు, కృత్రిమ రంగులు వాడిన వినాయకుల వల్ల జలవనరులు కలుషితమవుతాయి. మట్టి వినాయకులు సహజంగా మట్టిలో కలిసిపోతాయి, జీవరాశులకు హాని కలిగించవు, అలాగే మట్టి విగ్రహాలను పూజించడం వల్ల పురాణాల ప్రకారం అనేక యాగాల ఫలితాలను పొందవచ్చని పండితులు చెబుతున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు కటారి కిరణ్ కుమారి, ప్రసాద్, కృష్ణారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి చంద్రారెడ్డి బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రితేష్ రెడ్డి గారి సమక్షంలో తెలుగుదేశం పార్టీలోకి చేరిన వైసిపి ఎంపీటీసీ వార్డు మెంబర్



**గోపవరం ఆగస్టు 26( ప్రజా జ్యోతి న్యూస్)** బద్వేల్ నియోజకవర్గం లోని అట్లూరు మండలం కుంభగిరి పంచాయతీకి చెందిన మలినేని పట్నం గ్రామస్తుడు అయినా వైసీపీ ఎంపీటీసీ చిన్న ,వార్డు మెంబర్ జయన్న మరో 20 కుటుంబాలు బద్వేల్ నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ రితేష్ రెడ్డి గారు పసుపు కండువాలు కప్పి తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలోకి చేరిన వారు మాట్లాడుతూ. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు చూసి విజనరీ లీడర్ చంద్రబాబు నాయకత్వంలో పనిచేయాలని రితేష్ రెడ్డి గారి ప్రోత్సాహంతో తెలుగుదేశం పార్టీలో చేరామన్నారు. రితేష్ రెడ్డి గారు మాట్లాడుతూ.రాష్ట్రం సుభిక్షంగా ఉండాలన్న బద్వేల్ నియోజకవర్గం అభివృద్ధి చెందాలన్నా చంద్రబాబు గారి నాయకత్వం అవసరమని . అలాగే తెలుగుదేశం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు చూసి ఆకర్షితులైన ప్రజలు కార్యకర్తలను మన పార్టీలోకి మనస్ఫూర్తిగా ఆహ్వానిస్తున్నాను. నియోజకవర్గ అభివృద్ధిని ఆకాంక్షించే వారందరూ పార్టీలోకి రావాలనిపిలుపునిచ్చారు.

## విఘ్నాలను తొలగించే విజ్ఞానస్వరూపుడే వినాయకుడు

రాష్ట్ర ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేసిన

రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి



**లక్కిరెడ్డిపల్లి ఆగస్టు 26(ప్రజా జ్యోతి)** విజ్ఞానానికి సంకేతంగా, విజయానికి మార్గదర్శిగా సర్వవిఘ్నాల అధిపతి శ్రీ వినాయకుడు నిలుస్తారని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. వినాయకుడు అంటే అంకిత భావానికి, అదృశ్య శక్తికి, అసాధ్యాన్ని సాధ్యమయ్యే బలానికి నిలువు దర్పణమన్నారు. ప్రతి కార్యం ఆయన ఆశీర్వాదంతోనే సాఫల్యాన్ని పొందుతుందన్నారు.చదువుకు, జ్ఞానానికి, విజయానికి, సామర్థ్యానికి మొదటిపీఠిక గణపతిదేనన్నారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణపై స్పష్టమైన సందేశం ఇచ్చిన శ్రీకాంత్ రెడ్డి భక్తితో పూజ చేయడం ఎంత అవసరమో, భూమాతను కాపాడటం కూడా అంతే అవసరమని పేర్కొన్నారు. అందుకే మట్టి గణపతులను ఉపయోగించి, ప్రకృతికి అనుకూలంగా పండుగ జరుపుకోవాలని ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు. వినాయకుడి దయతో వర్షాలు సంవృద్ధిగా కురవాలని, రైతులు,ప్రజలు సుభిక్షంగా, ఆరోగ్యంగా, సుఖ సంతోషాలతో, అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు.ఈ సందర్భంగా నియోజక వర్గ ప్రజలకు శ్రీకాంత్ రెడ్డి వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు.

## గణేష్ మండపాల ఏర్పాటుకు ఉచిత విద్యుత్

- విద్యుత్ సరఫరా కోసం అధికారిక తాత్కాలిక కనెక్షన్లు మాత్రమే తీసుకోవాలి
- అనధికార విద్యుత్ కనెక్షన్లు ప్రమాదకరం ,చట్టవిరుద్ధం
- లైన్ మ్యాన్ సమక్షంలోనే విద్యుత్ కనెక్షన్లు ఏర్పాటు చేసుకోవాలి
- మండల విద్యుత్ శాఖ ఏ.ఈ సుధీర్



**పొందూరు , ప్రజా జ్యోతి న్యూస్ :** వినాయక చవితి పండుగ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం వినాయక మండపాల ఏర్పాటుకు ఉచిత విద్యుత్ అందించేందుకు నిర్ణయం తీసుకుందని మండల విద్యుత్ శాఖ ఏ.ఈ సుధీర్ పత్రికా ప్రకటన లోతెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండపాలకి విద్యుత్ సరఫరా కోసం అధికారిక తాత్కాలిక కనెక్షన్లు మాత్రమే తీసుకోవాలన్నారు. అనధికార కనెక్షన్లు లేదా విద్యుత్ దొంగతనం ప్రమాదకరం ,చట్టవిరుద్ధమన్నారు. మండపాల ఏర్పాటుకు సంబంధింత విద్యుత శాఖ ,పోలీస్ శాఖ ,మున్సిపల్ అధికారుల నుండి అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. విద్యుత్ పనులను లైసెన్స్ పొందిన ఎలక్ట్రీషియన్లు నిపుణుల ద్వారా మాత్రమే చేయించాలని తద్వారా ప్రమాదాలు నివారణ అవుతాయని తెలిపారు. విద్యుత్ స్తంభాలు ,ట్రాన్స్ ఫార్మర్లకు కనీసం మూడు మీటర్ల దూరంలో వినాయక మండపాలను.ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. విద్యుత్ పరికరాలకు సరైన ఎర్తింగ్ ఉండేలా చూసుకోవాలని ,మల్టీ ప్లగ్ ఓవర్ లోడింగ్ ను నివారించాలని ,ప్రతీ మండపానికి ప్రత్యేక ఎర్తింగ్ ఉండాలన్నారు. గణేష్ విగ్రహాలను తరలించేటప్పుడు విద్యుత్ లైన్లు లేదా కేబుళ్లకు తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నిబంధనలను ప్రతీ ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలన్నారు. అత్యవసర పరిస్థితుల్లో ఏపీ.ఈ.పి.ఐ.సి.ఎల్ హెల్ప్ లైన్ నెంబర్ 1912 ను సంప్రదించాలని కోరారు.

# వినాయక మండపాలం కు ఉచిత విద్యుత్ ఇవ్వడంపై సీఎం చంద్రబాబుకు హర్షం తెలియజేసిన బిజెపి నాయకులు

**గుంతకల్లు ఆగస్టు 26 (ప్రజాజ్యోతి):**వినాయక చవితి సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర వ్యాప్తంగా వినాయక మండపాలకు ఉచిత కరెంటు ఇవ్వాలన్న నిర్ణయం శుభపరిమాణం అని గుంతకల్లు భారతీయ జనతా పార్టీ తరపున హర్షం వ్యక్తం తెలియజేశారు.ఈ సందర్భం గా బిజెపి జిల్లా మాజీ ఉపాధ్యక్షులు కొలిమి రామాంజనేయులు,జిల్లా ప్రధాన కార్యదర్శి నాగ సముద్రం శ్రీదేవి,పట్టణ అధ్యక్షులు వాసం రవిబాబు మాట్లాడుతూ ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్లో గతంలో ఏ ప్రభుత్వాలు చేపట్టలేని నిర్ణయాన్ని ఈ వినాయక చవితి పండుగ కానుకగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు వినాయక మండపాల నిర్వహణ కు ఉచిత విద్యుత్ ను అందించా లన్న నిర్ణయానికి ముఖ్యమంత్రి కి ధన్యవాదాలు తెలుపుతున్నాము అని, అలాగే గుంతకల్లు పట్టణ యావత్ పుర ప్రజలు వినాయక చవితి పండుగను కులమతాలకు అతీతంగా ఐక్యత తో ఆనందంగా భక్తి శ్రద్ధలతో జరుపుకునే గొప్ప పండుగ వినాయక చవితి,ఈ పండుగ ద్వారా చిన్న పెద్ద వ్యాపారస్తులు డెకరేషన్ వాళ్ళు సప్లర్స్ వాళ్ళు పూల వ్యాపారస్తులు ఇతర వ్యాపా రస్తులకు చేతి వృత్తి వాళ్లకు అనేక రకాలుగా అందరికీ కూడా లాభదాయకమైన టువంటి పండగ ఒక రకంగా



ప్రకృతి అనుసంధానమైన పండుగ కనుక ఈ యొక్క వినాయక చవితిని పండుగను మండపాలు లో విగ్రహాలను ప్రతిష్టించి భక్తిశ్రద్ధలతో ఆచరి స్తూ ప్రతి ఒక్కరు వారు ప్రతి ష్టించిన మండపాలు వద్ద జాగ్రత్తగా అప్రమత్తము కలిగి ఎటువంటి ఇబ్బంది కలగనీ యకుండా నిర్వర్తించుకోవాలని ఏదైనా సమస్యలు ఉంటే సమన్వయం పాటించి పోలీస్ వారికి సమాచారం తెలపాలని పోలీసుల వారి సూచనలు సలహాలు ద్వారా నడుచుకుం టూ నగరంలో శాంతిభద్రతలు కాపాడేందుకు ప్రతి ఒక్కరూ సహకరిస్తూ పండగను నిమగ్నం వరకు ఎటువంటి ఇబ్బంది లేకుండా సంతోషంగా ఆనందంగా భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని భారతీయ జనతా పార్టీ తరపున గుంతకల్లు పట్టణ ప్రజలను కోరారు.

# వికలాంగులు పింఛన్లను పునరుద్ధరించాలంటూ ఎంపీడీవో కార్యాలయ ముందు సిపిఎం నిరసన

గుంతకల్లు ఆగస్టు 26 (ప్రజా జ్యోతి):తొలగించిన వికలాం గుల పింఛన్లు పునరుద్ధరించా లంటూ ఎంపీడీవో కార్యాల యం వద్ద గుంతకల్లు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసన తెలియజేసి ఎంపీడీవో కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఎం పార్టీ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి. శ్రీనివాసులు,పట్టణ కార్యదర్శి మారుతిప్రసాద్లు మాట్లాడుతూ రీ వెరిఫికేషన్ పేరుతో కూటమి ప్రభుత్వం వేలాది మంది వికలాంగుల పెన్షన్లు తొలగించ డం దారుణమన్నారు.దీంతో బతుకు భారమై కొంతమంది వికలాంగులు ఆత్మహత్యా ప్రయత్నం చేశారన్నారు.తిండి తిప్పల మానేసి గ్రామ సచివా లయాలు,ఎంపీడీవో కార్యాల యాలు చుట్టూ తిరుగుతున్నా అధికారులు,ప్రతినిధులు పట్టించుకున్న పాపానపోలేద న్నారు.పర్సంటేజీల పేరుతో 15 వేలు ఇస్తున్న పింఛన్లలో కోత విధించరాదని,వికలాంగు ల పింఛన్లను ఇతర పింఛన్లకు బదిలీ చేయకూడదని పేర్కొన్నారు. అలాగే గత రెండేళ్లుగా వృద్ధులు, వితంతు వులు, వికలాంగులకు కొత్త పింఛన్లు రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా రన్నారు.తొలగించిన పింఛన్ల ను



పునరుద్ధరించి,కొత్త పింఛన్లను మంజూరు చేయాల ని,సెప్టెంబర్ ఒకటవ తేదీన ప్రతి వికాలంగుడికి తప్పనిసరి గా పింఛను డబ్బులు ఇవ్వాల ని లేకపోతే సిపిఎం పార్టీ,ప్రజా సంఘాల ఆధ్వర్యంలో వికలాం గులందర్నీ కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతా మని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అనంతరం ఎంపీడీవో కి వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు కసాపురం రమేష్,పట్టణ కమిటీ సభ్యులు రాము నాయ క్,షాష, ఉలిగప్ప,బాషా,తిమ్మ ప్ప,ఖాదర్,కరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉల్లాస్ అక్షర ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రారంభించిన మునిసిపల్ కమిషనర్ నరసింహారెడ్డి

**గోపవరం ఆగస్టు 26( ప్రజా జ్యోతి న్యూస్)** వయోజన విద్యా శాఖ.మెప్మా ఆధ్వర్యంలో విద్యా వాలంటీర్స్, రిసోర్స్ పర్సన్లు. కమ్యూనిటి ఆర్గనైజర్లకు. ఉల్లాస్ అక్షర ఆంధ్ర.పై బద్వేల్ పురపాలక కార్యాలయం సభాభవనం నందు పురపాలక స్థాయి శిక్షణా కార్యక్రమము జరిగినది.ఈ కార్యక్రమానికి బద్వేల్ మునిసిపల్ కమీషనర్ నరసింహారెడ్డి.హాజరై మాట్లాడుతూ. ఉల్లాస్ అక్షర ఆంధ్ర' అనే కార్యక్రమం ద్వారా వయోజనుల్లో అక్షర వెలుగులు నింపేందుకు కృషి చేస్తోంది.ముఖ్యంగా 15 సం.రా లు పై బడి 59 సం. రాల లోపు గల నిరక్షరాసులైన మహిళలను గుర్తించి ఒక్కొక్క విద్యా వాలంటీర్ కి 10 మందికి చొప్పున 100. గంటలు తరగతులు నిర్వహిస్తారన్నారు. పురపాలక సంఘం నందు 1365. మంది నిర్లక్ష్యరాసులను గుర్తించడం జరిగిందన్నారు.బద్వేల్ పురపాలక సంఘం నందు ఇంకాఎవరైనా నిరక్ష్యరాశులు ఉంటే మెప్మా ఆఫీస్ నందు నమోదు చేసుకోవాలని తెలిపారు.అంతేగాకుండా చదవడం, రాయడం మరియు సంఖ్యా నైపుణ్యాలతో సహా క్రియాత్మక అక్షరాస్యతను అందించడంపై దృష్టి పెడుతుందన్నారు.వంద శాతం అక్షరాస్యత సాధించే లక్ష్యంతో ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించిందన్నారు. బద్వేల్ పురపాలక సంఘం నందు



100% అక్షరాస్యత సాధించే విధంగా కృషి చేస్తామని విద్యా వాలంటీర్లు. ప్రమాణం చేశారు.ఈ శిక్షణ కార్యక్రమానికి మండల విద్యాశాఖాధికారిణి ప్రమీల .వయోజన విద్యాధికారులు సోమశేఖర్ రెడ్డి., నరసారెడ్డి. ఐసిడియస్ సూపర్వైజర్ సుబ్బలక్షుమ్మ. మరియు మెప్మా సిబ్బంది హాజరయ్యారు.

# మట్టి గణపతిని పూజిద్దాం- పర్యావరణాన్ని పరిరక్షిద్దాం

– ఒమ్మి రఘురామ్

**కాకినాడ జిల్లా జగ్గంపేట ప్రజా జ్యోతి రిపోర్టర్ స్వామి** పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని అత్యంత పవిత్రమైన తొలి పండుగ వినాయక చవితిని భక్తి శ్రద్ధలతో మట్టి వినాయకున్ని పూజించి పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలని వివేకానంద విద్యా సంస్థల ప్రిన్సిపాల్ అండ్ కరెస్పాండెంట్ ఒమ్మి రఘురామ్ అన్నారు. మంగళవారం వివేకానంద విద్యా సంస్థల్లో విద్యార్థులు మట్టితో సృజనాత్మకతతో వివిధ ఆకారాలలో వినాయక ప్రతిమలు తయారు చేశారు. తొలుత విద్యార్థులు వినాయకుని రూపంలో ఏర్పడి వినాయకుని పట్ల వారికున్న భక్తి శ్రద్ధలను తెలియజేసారు. ఈ సందర్భంగా రఘురామ్ మాట్లాడుతూ మన ఆచార వ్యవహారాలు, సంస్కృతి సంప్రదాయాలను కొనసాగించాలని, అదే సమయంలో ప్రకృతికి, పర్యావరణానికి హాని తలపెట్టకూడదని, హాని తలపెడితే ప్రకృతి కన్నెర్ర చేస్తే వినాశనం తప్పదని అన్నారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ బొమ్మలు, ఇతర రసాయనాలు ఉపయోగించి



తయారు చేసిన వినాయక ప్రతిమలు పూజలో వినియోగించి నిమజ్జనం చేయరాదన్నారు .వినాయక మండపాల వద్ద జాగ్రత్తగా ఉండాలని ఎటువంటి ప్రమాదాలకు గురికావద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో మట్టి వినాయక బొమ్మల తయారీలో పాల్గొన్న ప్రతి ఒక్కరినీ అభినందించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేసిన టిడిపి నేత నాగ మునిరెడ్డి



**సిద్ధవటం ఆగస్టు 26** మండలంలోని టక్కోలు గ్రామానికి చెందిన కల్లూరు ప్రభావతి కి, సీఎం రిలీఫ్ ఫండ్ నుండి రూ.1.50 లక్షల చెక్కు మంజూరైంది. ఈ చెక్కును మంగళవారం రాజంపేట పార్లమెంట్ కార్యదర్శి నాగముని రెడ్డి చేతుల మీదుగా అందజేయడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "కూటమి ప్రభుత్వం పేదల కోసం ఎప్పుడూ అండగా నిలుస్తుంది. ప్రతి పేదవాడని ఆదుకునేందుకు ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి వారి దీవెనలు పొందుతుంది అన్నారు సమాజంలో వెనుకబడిన వర్గాల కష్టకాలం లో సీఎం రిలీఫ్ ఫండ్ నిజమైన దీవెనలా నిలుస్తోంది" అని తెలిపారు.

## వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేసిన...

**ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి, విజయ్ నాయక్ దంపతులు**



**పోలవరం ప్రజా జ్యోతి న్యూస్ ఆగష్టు 26** ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి, విజయ్ నాయక్ దంపతులు పోలవరం మండల మరియు నియోజకవర్గ వాసులకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు. ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి దంపతులు మంగవారం పోలవరం మండలం చేగొండపల్లి గ్రామంలో వారి నివాసం నుండి మాట్లాడుతూ ప్రజలందరూ కలిసికట్టుగా సుఖ సంతోషాలతో, ఆనందోత్సవాలతో పండగ జరుపుకోవాలని కోరారు. వినాయకునికి పూజలు చేయడం వల్ల విఘ్నతాలు తొలగిపోతాయని అన్నారు. మండల, నియోజకవర్గ వాసులకు శుభాలు జరగాలని విఘ్నేశ్వరుని ప్రార్థించినట్లు వారు తెలిపారు.

## మట్టి వినాయక విగ్రహాల వల్ల పర్యావరణానికి మేలు

**– పర్యావరణ పరిరక్షణకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలి**

**– టిడిపి మండల పార్టీ అధ్యక్షులు చిగిలపల్లి రామ్మోహన్,మండల మహిళా అధ్యక్షురాలు అనకాపల్లి విజయలక్ష్మి**




**పొందూరు , ప్రజా జ్యోతి న్యూస్ :** వినాయక చవితి పండుగలో మట్టి విగ్రహాలను వినియోగించడం వల్ల పర్యావరణానికి ఎంతో మేలు చేకూరుతుందని టిడిపి మండల పార్టీ అధ్యక్షులు చిగిలపల్లి రామ్మోహన్,మండల మహిళా అధ్యక్షురాలు అనకాపల్లి విజయలక్ష్మి అన్నారు. మంగళవారం నాడు పొందూరు మండల కేంద్రంలో శ్రీ కంచి కామాక్షి విశ్వ బ్రాహ్మణ సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమంలో వారు ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నీటిలో సునాశయంగా కరిగిపోయే మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేయడం సంతోషకరమన్నారు. . ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల వల్ల కలిగే కాలుష్యాన్ని తగ్గించి , మట్టి వినాయక విగ్రహాల ప్రాముఖ్యతను ప్రతీ ఒక్కరూ తెలుసుకోవాలన్నారు. పర్యావరణకు అనుకూలమైన మట్టి విగ్రహాలను పూజించడం ద్వారా భక్తిని చాటుకోవడమే కాకుండా కాలుష్యాన్ని కూడా నియంత్రణ చేయవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల ఉపాధ్యక్షులు బాడాన శేషగిరి , దండా మురళీ ,మాజీ పట్టణ పార్టీ అధ్యక్షులు మద్దిల శ్రీనివాస రావు ,కాకినాడ రాజారావు విశ్వ బ్రాహ్మణ సంక్షేమ సేవా సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## యర్రగుంట దుర్గమ్మ ఆలయం గోపురం నిర్మాణానికి కలశం వితరణ చేసిన: జయన్న



**గుంతకల్లు ఆగస్టు 26 (ప్రజా జ్యోతి):**కుందుర్పి మండలం యర్రగుంట లో వెలిసిన దుర్గమ్మ ఆలయానికి గోపురం పైన కలశం నిర్వహించడానికి, యర్రగుంట నివాసి,గుంతకల్లు లో స్థిరపడిన యువశక్తి కంప్యూటర్ శిక్షణ సంస్థ డైరెక్టర్ టి.జయన్న స్వచ్ఛందంగా ముందుకొచ్చి మంగళవారం ఆలయ కమిటీ సభ్యులకు 15 వేల రూపాయలు విలువ చేసే ఆలయ కమిటీ సభ్యులు సమక్షంలో జయన్న కుటుంబ సభ్యులు 2. 5 అడుగుల గోపుర కలశంను అందజేసి, తన ఉదార స్వభావాన్ని చాటుకున్నారు. 2. 5 అడుగుల గోపుర కలశం ను.గ్రామంలో మహిళలు జ్యోతులతో కలశం ను ఊరేగింపు గా తీసుకుని వెళ్ళి పూజా కార్యక్రమం నిర్వహిం చారు. అనంతరం జయన్నకు ఆలయ కమిటీ సభ్యులు హర్షించి అభినందించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వితరణ దాతకు ఆ దేవుడు చల్లగా దీవించాలని అనుగ్ర హం కల్పించాలని ఆ దుర్గామాత ను వారు కోరారు. గ్రామం లో యువత రాయుడు,మనోజ్,బాలు తదితరులు దాతలు సహకా రంతో అన్న దాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ శివలింగ ప్ప,గ్రామ పెద్దలు వన్నూరప్ప, తిప్పే స్వామి,వన్నూరస్వామి, అంజినేయులు,గ్రామ ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.

## వినాయక చవితి ఉత్సవములు నిర్వహించే నిర్వాహకు తగు జాగ్రత్తలు పాటించాలి...

**మండల తహసిల్దార్, ఎంపీడీవో, ఎస్సై ఎస్. పవన్ కుమార్,**



**పోలవరం ప్రజా జ్యోతి న్యూస్ ఆగష్టు 26** గణపతి నవరాత్రులు మహోత్సవం పోలవరం మండల తాసిల్దార్ కార్యాలయం నందు మండల శాఖ అధికారులు మరియు గ్రామ రెవెన్యూ అధికారులు పంచాయతీ కార్యదర్శులు తో తాసిల్దారు సాయిరాజు మరియు ఎంపీడీవో సిహెచ్ శ్రీనివాస బాబు అలాగే పోలవరం ఎస్సై పవన్ కుమార్ మీటింగ్లో పై తెలిపిన వారికి తగిన భద్రత జాగ్రత్తలు పాటించాలని పోలవరం మండలంలో వినాయక చవితి ఉత్సవములు నిర్వహించే నిర్వాహకులకు తగిన ఆదేశాలు ఇవ్వాలని రెవెన్యూ, పంచాయతీ, అధికారులకు తాసిల్దార్, ఎంపీడీవో, ఎస్ ఐ లు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ సాయిరాజు ఎంపీడీవో సిహెచ్ శ్రీనివాస్ బాబు పోలవరం ఎస్సై పవన్ కుమార్ డిప్యూటీ తాసిల్దార్ శ్రీనివాసరావు, వీఆర్వోలు,పంచాయతీ సెక్రటరీలు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# వికలాంగుల పెన్షన్లు ఆపివేస్తే ఉద్యమిస్తాం

సిపిఐ బద్వేల్ పట్టణ కార్యదర్శి బాలు హెచ్చరిక

**బద్వేల్ ఆగస్టు 26 (ప్రజా జ్యోతి న్యూస్)** రాష్ట్రవ్యాప్తంగా వికలాంగుల పెన్షన్లు లక్షకు పైగా తొలగించడం అన్యాయమని దీనిపైన ప్రభుత్వం వెంటనే ఒక నిర్ణయం తీసుకొని వికలాంగులకు న్యాయం చేయాలని లేదంటే వికలాంగులను ఐక్యం చేసి పెన్షన్ పై ఉద్యమం నిర్వహిస్తామని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పట్టణ కార్యదర్శి పి బాలు ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కండ్లు కాళ్లు లేని వికలాంగులకు అన్యాయం చేయటం వారి పెన్షన్లు తొలగించి వారి జీవనోపాధికి ఆటంకం కలిగిస్తూ వారి మనోవేదనకు మిగిల్చడం చంద్రబాబు నాయుడు గారికి సరైన పద్ధతి కాదు అన్నారు. 2010 నుండి నేటి వరకు సదరం సర్టిఫికెట్ల ద్వారా పెన్షన్లు పొందిన వికలాంగులను అనర్హులు అనటం హాస్యాస్పదంగా ఉందన్నారు. 2019 జగన్ గవర్నమెంట్ లో అనర్హులు ఉన్నారనే భావనలో ఎన్డీఏ కూటమి జగన్ పై ప్రతాపంతో వికలాంగుల పెన్షన్లను తొలగించడం మంచిది కాదన్నారు. కడప జిల్లాలో 7 వేల 500 మందికి పైగా అనర్హులుగా పెన్షన్లు లేకుండా చేసి వారిని ఇబ్బందులకు గురి చేయటం సరైనటువంటి పద్ధతి కాదన్నారు. 2010 నుండి 2019 వరకు సదరం సర్టిఫికెట్లు ఇచ్చిన డాక్టర్లు 2019 నుండి 2024 వరకు కూడా సదరం సర్టిఫికెట్లు ఇచ్చిన డాక్టర్లు ఎందుకు వైకల్య శాతాన్ని తగ్గించి ఇస్తున్నారో ఆ డాక్టర్లపై చర్యలు తీసుకోకుండా వారిచ్చిన సర్టిఫికెట్లు ఆధారంగా పెన్షన్లు తొలగించడం అన్యాయం అన్నారు. అలాంటి డాక్టర్ల పైన చట్టరీత్యా చర్యలు తీసుకోవాలన్నారు 2010 సదరం సర్టిఫికెట్లు వచ్చిన తర్వాత చాలామంది అనర్హులుగా ఉన్నటువంటి వాళ్లు 10, 20వేలు డబ్బులు ఇచ్చి సర్టిఫికెట్లు పొంది అలాంటి అనర్హులు అనేకమంది ఉద్యోగ అవకాశాలు పొంది అనుభవిస్తున్నారు వారిపై ఎలాంటి చర్యలు చేపడుతుందో చంద్రబాబు వివరించాలన్నారు. వికలాంగుల పై వివక్ష చూపిస్తున్నారా అనడానికి ఉచిత బస్సును వికలాంగులకు అవకాశాలు కల్పించకపోవడం ఇది ఒక నిదర్శనం అన్నారు.. వికలాంగుల పెన్షన్లు తొలగించిన మనస్థాపనతో రాష్ట్రంలో ఇప్పటికే చాలామంది ఆత్మహత్య ప్రయత్నంలు జరుగుతుంటే ప్రభుత్వం గుడ్లు అప్పగించుకొని చూస్తూ ఉంది. గతంలో ఒక వికలాంగునికి ఎంత వైకల్యం ఉంటే అంత శాతం వేస్తూ వచ్చారు కానీ ఇప్పుడు అది భిన్నంగా ఉంది 100% ఉన్న వాళ్లకు 80%80% ఉన్న వాళ్లకు 60 శాతం 40 మధ్యలో ఉన్న వికలాంగులకు వైకల్యమే లేదని డాక్టర్లు నిర్ధారించటం దీని వెనుక ప్రభుత్వం కుట్ర ఉందని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు .. ఎన్డీఏ కూటమి వచ్చిన తర్వాత ఆటో కార్మికులతో పాటు వికలాంగులు కూడా రోడ్లపాలు చేశారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకపోతే వికలాంగులతో ఐక్యమై పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరించారు.



## పాత పట్టిసీమ గ్రామంలో విజయ గణపతి వినాయక చవితి 46వ వార్షికోత్సవం...




**పోలవరం ప్రజా జ్యోతి న్యూస్ ఆగష్టు 26** పోలవరం మండలం పాత పట్టిసీమ గ్రామంలో విజయ గణపతి వినాయక చవితి 46వ వార్షికోత్సవం సందర్భంగా ముందుగా గ్రామ ప్రజలకు, అధికారులకు, నాయకులకు వినాయక చవితి శుభాకాంక్షలు కమిటీ సభ్యులు తెలియజేశారు. అనంతరంపాత పట్టిసీమ గ్రామంలో నేడు సుమారు 4000 మందికి అన్నసమరాధన చేస్తున్నట్లు పట్టిసీమ విజయ వినాయక చవితి కమిటీ సభ్యులు తెలియజేశారు. భక్తులు, ప్రజలు అన్న సమారాధనలో పాల్గొని అన్న ప్రసాదాలను స్వీకరించాలని కమిటీ సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో లోవిశెట్టి. వీరబాబు, బండారు. సత్యనారాయణ, తోట. శ్రీను, సాధనాల. నాగేశ్వరరావు, జి. వాసు నరేష్, కే. నాగేశ్వరరావు, జి. శివాజీ, ఎల్. రాము, వెంకటేశులు, నాగు, పాల్గొన్నారు.

## ఈనెల29న అద్దేపల్లి కళాశాలలో మెగా జాబ్ మేళా.

**పోడూరు, ఆగస్టు 26,ప్రజాజ్యోతి న్యూస్(రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).**అద్దేపల్లి సత్యనారాయణ మూర్తి ప్రభుత్వ స్వయం ప్రతిపత్తి కళాశాల, ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ మరియు నేషనల్ కెరియర్ సర్వీస్ వారి ఉద్యోగ దిక్చూచి ప్రోగ్రాం లో ఈనెల 29వ తేదీ శుక్రవారం మెగా జాబ్ మేళా ద్వారా వివిధ కంపెనీలలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నామని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్. టి రాజరాజేశ్వరి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు . ఈ జాబ్ మేళాలో ముత్తూట్ ఫైనాన్స్, అపోలో ఫార్మసిస్ లిమిటెడ్, ఏ.యూ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్, బిటిఎస్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్, కామెంట్ స్టాఫింగ్ సొల్యూషన్స్,ప్రైవేట్ లిమిటెడ్, పంజాబ్ నేషనల్ బ్యాంక్,నెట్ లైఫ్, శ్రీరామ్ గ్రూప్, ఎంఆర్ఎఫ్, టీవీఎస్ ,టాటా ఎలక్ట్రానిక్స్ వంటి పది కంపెనీల ద్వారా ఇంటర్వ్యూ లు నిర్వహిస్తున్నామన్నారు. ఇంటర్వ్యూకు డిగ్రీ ఆఖరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు, ఏదైనా డిగ్రీలో ఉత్తీర్ణులైన నిరుద్యోగులు తమ ఫోటోతో ఉన్న రెస్యూమ్స్ తో పాటు సర్టిఫికెట్ జిరాక్సుతో ఈ నెల 29న ఉదయం 9 గంటలకు కళాశాలలో జరిగే రిజిస్ట్రేషన్ ప్రాసెస్ లో పాల్గొని ఉద్యోగ అవకాశాలు పొందాలని కోరారు. ఈ జాబ్ మేళాకు సంబంధించిన మరిన్ని వివరములు కళాశాల వెబ్సైట్ లో పొందుపరచడం జరిగిందని ఆమె తెలిపారు.

## ఘనంగా మహిళా సమానత్వ దినోత్సవం వేడుక.




**పోడూరు, ఆగస్టు 26,ప్రజాజ్యోతి న్యూస్(రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).**అద్దేపల్లి సత్యనారాయణ మూర్తి ప్రభుత్వ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ టి. రాజరాజేశ్వరి అధ్యక్షతన మహిళా సాధికారిత విభాగం ఆధ్వర్యంలో మహిళా సమానత్వ దినోత్సవంను మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్బంగా ప్రిన్సిపాల్ డాక్టర్ టి. రాజరాజేశ్వరి మాట్లాడుతూ మహిళ ఆర్థిక, రాజకీయ, విద్య రంగాలలో అభివృద్ధి సాధించినట్లయితే దేశం ప్రగతి పథంలో ఉంటుందన్నారు. మదర్ దెరిస్సా జన్మదిన సందర్భంగా శాంతిరంగంలో నోబుల్ బహుమతి అందుకున్న మొట్టమొదటి భారతీయ మహిళగా గుర్తు చేస్తూ ఆమె చేసిన సేవలను వివరించి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఐ.క్యు. ఎ సి కోఆర్డినేటర్ కె.భద్రాచలం, అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ వి.యామిని క్రమశిక్షణా కమిటీ కన్వీనర్ డాక్టర్ బూసి వెంకట స్వామి, మహిళా సాధికారత విభాగం కన్వీనర్ బి. కే. వి. రామలక్ష్మి,అధ్యాపక,అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థి, విద్యార్థినులు పాల్గొన్నారు.

# పట్టు పురుగుల పెంపకపు షెడ్ శుభ్రపరచు విధానం పై అవగాహన






**కాకినాడ జిల్లా కిర్లంపూడి ప్రజాశక్తి రిపోర్టర్ స్వామి** కిర్లంపూడి మండలం సోమవారం గ్రామంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బి సంయుక్తంగా నిర్వహించుచున్న మేరా రేషం మేరా అభిమానం అనే కార్యక్రమం సి ఎస్ బి సైంటిస్ట్ శ్రీమతి ఈ.భువనేశ్వరి ఆధ్వర్యంలో జ్యోతుల ప్రభు గారి షెడ్ నందు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా పట్టు పరిశ్రమ శాఖ అధికారి రాజేంద్ర ప్రసాద్ బాబు మాట్లాడుతూ పట్టు పండించుటలో రియరింగ్ షెడ్ ను శుభ్రపరచుట చాలా ముఖ్యంమని ఐదు కేజీల బ్లీచింగ్ 1/2 కేజీ గొల్లముగ్గు 200 లీటర్ల నీటికి కలిపిన బ్లీచింగ్ ద్రావణాన్ని ఉపయోగించి షెడ్డును శుభ్రపరుచుకోవాలని సూచించారు రెండవసారి శు భ్రపరుచుకునేటప్పుడు అగ్ని అస్త్ర లేదా సిరిఫడ్ వంటి డిసిఇన్ఫెక్ట్స్ తో తగిన కాలవ్యవధిని పాటించి తదుపరి ఉపయోగించినట్లయితే రసాయనక చర్య జరిగి క్రిమిసంహారక చర్యలు పూర్తిగా జరుగుతాయి అని సూచించారు ఈ సందర్భంగా సి ఎస్ బి సైంటిస్ట్ శ్రీమతి ఈ.భువనేశ్వరి మాట్లాడుతూ రేరింగ్ గదిని మంచినీటితో శుభ్రం చేయకూడదు అని ప్రభుత్వం ద్వారా గుర్తింపు పొందిన డిసిన్ఫెక్ట్స్ తో మాత్రమే శుభ్రం చేయాలని పట్టుపురుగులు జ్వరం నుండి బయటకు వచ్చిన వెంటనే విజేత వంటి డిసిన్ఫెక్షన్ చల్లాలని వాతావరణ పరిస్థితులను అనుసరించి ప్రతి రెండు రోజులకు ఒకసారి గొల్లముగ్గును బెడ్ పై చల్లాలని ,మరీ ముఖ్యంగా మార్కెట్లకు గూళ్లను పంపినప్పుడు ప్యూపా దశ పూర్తయిన తర్వాత మాత్రమే మార్కెట్కు పంపి అధిక ఆదాయాన్ని రైతులు పొందాలని సూచించారు పట్టు పరిశ్రమ అనేది కుటీర పరిశ్రమ అని దీనిలో కుటుంబ సభ్యులు భాగస్వామ్యం చాలా అవసరం అని అందిన మహిళల పాత్ర చాలా ముఖ్యం అని అని తెలియజేశారు. ఈ విషయంపై రైతులు మాట్లాడుతూ వారికి ఈ సెరికల్చర్ పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం చాలా ఉపయోగంగా ఉందని ఆనందాన్ని వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో 40 మంది పట్టు రైతులు శిక్షణ పొందారు చేబ్రోలు టీఎస్సీ అసిస్టెంట్ సెరికల్చర్ ఆఫీసర్ కె. సత్యనారాయణ గారు పెద్దాపురం టెక్నికల్ ఆఫీసర్ డివి రమణ టెక్నికల్ అసిస్టెంట్స్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# కష్టాల్లో ఉన్నవారిని వెతికి మరీ సాయం చేసిన విశ్వమాత.

. మదర్ థెరిసా గుంతకల్లు టూ టౌన్ సిఐ మస్తాన్

**గుంతకల్లు ఆగస్టు 26 (ప్రజా జ్యోతి):** కష్టాల్లో ఉన్నవారిని వెతికి మరీ సాయం చేసిన విశ్వమాత.. మదర్ థెరిసా అని గుంతకల్లు టూ టౌన్ సిఐ మస్తాన్ మదర్ తెరిసా గొప్పతనాన్ని పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని టీవీ స్టేషన్ నందు గల మదర్ తెరిసా విగ్రహం వద్ద జన విజ్ఞాన వేదిక,విక్టరీ ఫౌండేషన్, అమ్మ దీవెన సంస్థల ఆధ్వర్యంలో మదర్ తెరిసా 116 జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గుంతకల్లు టూ టౌన్ సీఐ మస్తాన్ పాల్గొని ప్రసంగిస్తూ యుగోస్లేవియాలో పుట్టి.. భారత్‌కు ఉపాధ్యాయు రాలిగా వచ్చిన ఆగ్నెస్ గోన్షా బొజాక్ష్యూ.. తన సామాజిక సేవల ద్వారా ప్రపంచస్థాయి గుర్తింపును పొంది 'అమ్మ' అయ్యాయి.ఎక్కడో యుగోస్లే వియాలో పుట్టి కోల్‌కత్తా మురికివాడల్లోని అభాగ్యుల జీవితాల్లో వెలుగునింపిన మహోన్నత వ్యక్తి మదర్ థెరిసా అని తోటివారికి సాయం చేయడానికి తన వ్యక్తిగత జీవితాన్నే త్యాగం చేసి,కష్టాల్లో ఉన్నవారికి వెతికి మరీ సాయమందించి అమ్మగా మారింది అని పేర్కొన్నారు. మదర్ తెరిసా సేవల అమోఘ మని కాబట్టే ఆమె విశ్వమాత కాగలిగిందని గుంతకల్లు టూ టౌన్ సిఐ మస్తాన్ పేర్కొన్నా రు. అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక అధ్యక్షులు వి.గంగరాజు జనవిజ్ఞాన వేదిక కార్యదర్శి హరి ప్రసాద్ యాదవ్,విక్టరీ ఫౌండేషన్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ విజయ కుమారి,అమ్మ దీవెన సంస్థ అధ్యక్షులు మేస్త్రి దొడ్డప్ప,సాయి మహిళా డిగ్రీ కళాశాల కరెస్పాండెంట్ డాక్టర్ ప్రభాకర్,కమిటీ సభ్యులు మంజునాథ్,రోజీ అర్చన తదితరులు పాల్గొన్నారు.



## వినాయకుడి ఆకృతిలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన మాంటిస్సోరి విద్యార్థులు



**తాళ్లపూడి, ఆగస్టు26, ప్రజాజ్యోతి న్యూస్** హిందూ సాంప్రదాయ ప్రకారం ఏ శుభకార్యం తలపెట్టిన ఎటు వంటి విఘ్నాలు తలెత్తకుండా ముందుగా పూజించేది వినా యకుడిని. బుధవారం వినాయక చవితి సందర్భంగా తాళ్లపూ డి మాంటిస్సోరి ఇంగ్లీష్ మీడి యం హై స్కూల్ నందు విద్యా ర్థుల తొలుత వినాయకుని ఆకృతిలో ఏర్పడి వినాయకుని పట్ల వారికున్న భక్తి శ్రద్ధలను చాటుకున్నారు. ఈ ఆకృతి పలువురుని ఆకట్టుకుంది. ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపల్ వి.వి. అనిష్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని వినాయక చవితిని భక్తి శ్రద్ధల తో మట్టి వినాయకున్ని పూజిం చి పర్యావరణాన్ని పరిరక్షించు కోవాలని.అన్నారు ఈ కార్యక్ర మంలో స్కూల్ ఉపాధ్యా యులు విద్యార్థులు ఉన్నారు

# శ్రీ వివేకానంద ఇంగ్లీష్ మీడియం స్కూల్లో ముందస్తు వినాయక చవితి వేడుకలు

వినాయకుడి ఆకృతిలో విద్యార్థులు.. ఆకట్టుకున్న విన్యాసం..

**గుంతకల్లు ఆగస్టు 26 (ప్రజా జ్యోతి):** వినాయక చవితి వస్తుందంటే చాలు ఊరు వాడల్లో సందడి నెలకొంటుంది. గణనాథుడి విగ్రహాలు పెట్టి చిన్నాపెద్ద సంబరాల్లో మునిగిపోతుంటారు. ఇక చిన్న పిల్లల సందడైతే మరింత ముచ్చటేస్తుంది.ఎప్పటిలాగానే ఈ ఏడాది కూడా వినాయక చవితి ముందే సందడి నెలకొంది. గుంతకల్లు పట్టణంలోని ఉరవకొండ రోడ్డులో గల శ్రీ వివేకానంద ఇంగ్లీష్ మీడియం స్కూల్లో నిర్వహించిన ముందస్తు వినాయక చవితి వేడుకలు ఆకట్టుకున్నాయి. వినాయకుడు ఆకృతిలో విద్యార్థులు చేసిన విన్యాసం అందర్నీ ఆకర్షించింది. ఈ సందర్భంగా శ్రీ వివేకానంద ఇంగ్లీష్ మీడియం పాఠశాల డైరెక్టర్ మంజునాథ్, కరస్పాండెంట్స్ ఓంకారప్ప, గురు, ప్రధాన ఉపాధ్యాయు రాలు నాగమణి, సీఈఓ శ్రీనివాస్,ఇన్చార్జి సరోజమ్మ, అధ్యాపక బృందం ఈ వేడుకల్లో పాల్గొని వినాయక చవితి ఏ కథలను విద్యార్థులకు వివరించారు. భారతీయుల ఈ ముఖ్యమైన పండుగలలో వినాయక చవితి ఒకటిని, పార్వతి పరమేశ్వరుల కుమారుడైన వినాయకుని పుట్టినరోజు వినాయక చవితిగా జరుపుకుంటారని విద్యార్థులకు తెలియజేశారు.



## ఎంపీడీఓ ల సమస్యల పై ఎమ్మెల్యే పితానికి వినతి పత్రం.

సమస్యల భారంతో మానసిక ఒత్తిడికి గురవుతున్న ఎంపీడీవోలు.




**ఆచంట ఆగస్టు 26 ప్రజాజ్యోతి న్యూస్ :** జిల్లాలో ఎంపీడీఓ లు విధి నిర్వహణలో ఎదుర్కొంటున్న ముఖ్యమైన సమస్యలు పై, వాటిని పరిష్కరించేలా కృషి చేయాలని శాసనసభ్యులు పితాని సత్యనారాయణకు మంగళవారం వినతి పత్రం జిల్లా ఎంపీడీఓల సంఘం సభ్యులు అందించారు.ఎంపీడీవోలు ఎదుర్కొంటున్న సమస్యలలో ప్రధానంగా సచివాలయ సిబ్బంది కొరత, వివిధ శాఖల సర్వేలు కార్యక్రమాలు కు ఎంపీడీఓ లను బాధ్యులు చేయడం వలన ఎదుర్కొంటున్న మానసిక ఒత్తిడి వంటి అంశాలు ఎమ్మెల్యే కు వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎంపీడీఓ ల అధ్యక్షుడు బి కృష్ణ మోహన్, ప్రచార కార్యదర్శి టి ఎస్ మూర్తి కార్యవర్గ సభ్యులు ప్రభాకర రావు,మంగా కుమారి పాల్గొన్నారు

# ఉల్లాస్ అక్షరాంధ్ర బిఅక్షరా స్యతా పై అవగాహన సదస్సు.






**ఉపాధిహామీ పధకంగ్రూప్ లో ఉన్న 1000మందిని గుర్తించి అక్షరాస్యులుగా తీర్చిదిద్దండి.**

**వాలంటీర్లకు అవగాహన కల్పిస్తున్న ఏపి డి మల్లికార్జునరావు.**

**పోడూరు, ఆగస్టు 26,ప్రజాజ్యోతి న్యూస్(రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).**పశ్చిమగోదావరి జిల్లా, పోడూరు మండలం, మండల పరిషత్ సమావేశం మందిరం నందు డ్వామా ఏపిఒ కె .బాబూరావు ఆధ్వర్యంలో మంగళవారం ఉల్లాస్ 'అక్షరాంధ్ర'- అక్షరాస్యతా కార్యక్రమం పై వాలంటీర్లకు మండల స్థాయి శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి తణుకు క్లస్టర్ డ్వామా ఏపిడి మల్లికార్జునరావు మాట్లాడుతూ మండలంలో ఎన్ఆర్ఈజీఎస్ లో ఉన్నటువంటి నిరక్షరాస్యులైన పురుషులను మరియు స్త్రీలను గుర్తించి వారికి అందరికీ చదువు చెప్పి మండలాన్ని అక్షరాస్యతలో జిల్లాలో ముందంజంలో ఉంచాలని కోరారు. మండల పరిషత్ అధ్యక్షురాలు సబ్బితి సుమంగళి, ఎంపిడిఓ బి మంగ కుమారి,ఎంఈఒ జి.వి సత్యనారాయణ, పాల్గొని, శిక్షణా కార్యక్రమం పై వాలంటీర్లకు అవగాహన కల్పించారు .మండలంలో ఉపాధి హామీ పథకం గ్రూప్ లలో ఉన్న 1000 మంది నిరక్షరాస్యును గుర్తించి, వారికి ప్రతి పదిమంది సభ్యులకు ఒక లెర్నర్ వాలంటీర్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మొత్తం మండలంలో 100 మంది వాలంటీర్లను ఏర్పాటు చేశామన్నారు. ఈ అక్షరాస్యత కార్యక్రమం జిల్లా అంతటా సెప్టెంబర్ నెల నుండి మార్చి వరకు నిర్వహించబడుతుందన్నారు. శిక్షణ కార్యక్రమంలో లెర్నర్స్ కు డిజిటల్ లిటరసీ ఫైనాన్షియల్ లిటరసీ, మరియు ఫంక్షనల్ లిటరసీ అంశాలపై తర్ఫీదు ఇవ్వటం జరుగుతుందని తెలిపారు. తరువాత ఈ లెర్నర్స్ కు నేర్చుకున్న అంశాలపై, మార్చి నెలాఖరున పరీక్ష నిర్వహణ ఉంటుందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు అన్నీ సక్రమంగా ఉపయోగించు కోవాలంటే ప్రతి ఒక్కరికి అక్షరాస్యత అవసరమన్నారు. మండలంలో ఉన్నటువంటి నిరక్షరాస్యులు అందరూ అక్షరాస్యులుగా వాలంటీర్లు మార్చాలని కోరారు. ఈకార్యక్రమంలో ఎన్ఆర్ఈజీఎస్ మేట్ లు,సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్లు, వాలంటరీ టీచర్లు పాల్గొన్నారు.

# రైతులకు ఎరువుల కొరత లేదు పాఠశాల, అంగన్వాడీల్లో కలెక్టర్ ఆకస్మిక పరిశీలనలు

**రైతులకు సమృద్ధిగా ఎరువుల నిల్వలు, కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు**

**బ్లాక్ బర్లీ పొగాకు కొనుగోలు,రైతులకు నష్టం లేకుండా చర్యలు**

**యాజిలి పాఠశాలలో కలెక్టర్ ఆకస్మిక పరిశీలన విద్యార్థులతో మధ్యాహ్న భోజనం**

**ఉపాధ్యాయులు విద్యార్థుల భవిష్యత్తు కోసం శ్రద్ధ వహించాలని సూచన**

**సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించాలి, కలెక్టర్ పిలుపు**

**స్వామిత్వ సర్వేలో సాంకేతిక లోపాలు వెంటనే సరిచేయాలని ఆదేశం**

**అంగన్వాడీల్లో ఆటపాటలతో విద్యా బోధన జరగాలని సూచన**



**బాపట్ల ఆగస్టు 26 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** జిల్లాలో రైతులకు అవసరమైన ఎరువులు, పురుగుమందులు సమృద్ధిగా అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ జె. వెంకట మురళి తెలిపారు. కృత్రిమ కొరత సృష్టించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.మంగళవారం కర్లపాలెం మండలం నల్లమోతువారిపాలెం, యాజిలి, దుండివారిపాలెం గ్రామాల్లో ఆయన పర్యటించారు. స్థానిక ఎరువుల దుకాణాలు, గోదాములు తనిఖీ చేసి యూరియా, డిఏపి నిల్వలు పరిశీలించారు. కర్లపాలెం మండలానికి అవసరమైన 500 టన్నుల యూరియాకు బదులుగా ప్రభుత్వం 950 టన్నులు విడుదల చేసిందని ఆయన తెలిపారు.పొగాకు రైతుల కోసం ఏర్పాటు చేసిన ఎఫ్సిఐ కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి, బ్లాక్ బర్లీ పొగాకు కొనుగోలులో రైతులకు నష్టం జరగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని కలెక్టర్ హామీ ఇచ్చారు. యాజిలి జడ్పీ హైస్కూల్‌ను ఆకస్మికంగా పరిశీలించిన ఆయన, విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసి, ఆహారం నాణ్యతపై వివరాలు తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు విద్యార్థుల భవిష్యత్తు కోసం శ్రద్ధ వహించాలని, కెరీర్ గైడెన్స్‌పై అవగాహన కల్పించాలని సూచించారు. అలాగే, రైతు ఉత్పత్తి సహకార సంఘం కేంద్రాన్ని తనిఖీ చేసి సేంద్రియ వ్యవసాయం ప్రాముఖ్యతను వివరించారు. స్వామిత్వ సర్వే సరిగా జరగాలని సూచిస్తూ, సాంకేతిక సమస్యలను తక్షణమే పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కర్లపాలెంలోని అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించిన ఆయన, చిన్నారులకు ఆటపాటలతో విద్యా బోధన జరగాలని, చిత్తశుద్ధితో పనిచేయాలని కార్యకర్తలకు సూచించారు.ఈ పర్యటనలో ఆర్డిఓ పి. గ్లోరియా, వ్యవసాయ శాఖ ఏడి అన్నపూర్ణ, జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్ రావు, మార్క్‌ఫెడ్ ఏడి కరుణశ్రీ, మహిళా శిశు సంక్షేమ శాఖ పీడీ రాధామాధవి తదితరులు పాల్గొన్నారు.

# తుగ్గలి మండల పరిషత్తు సర్వసభ్య సమావేశం

## ఎంపీపీ రాచపాటి రామాంజనమ్మ




**ప్రజా జ్యోతి తుగ్గలి** మండలంలోని ప్రజా సమస్యలను ప్రభుత్వ అధికారులు పరిష్కరించి ప్రజల మన్ననలను పొందాలని మండల పరిషత్తు అధ్యక్షురాలు రాచపాటి రామాంజనమ్మ అధికారులకు తెలిపారు. మంగళవారం మండల కేంద్రమైన తుగ్గలి లో మండల పరిషత్తు సమావేశ భవనంలో ఎంపీపీ రాచపాటి రామాంజనమ్మ అధ్యక్షతన మండల పరిషత్తు సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వ్యవసాయ అధికారి సురేష్ బాబు మాట్లాడుతూ మండలంలో రైతులకు ఎలాంటి యూరియా కొరత లేదన్నారు. మండలానికి ఇప్పటి వరకు 200 టన్నుల యూరియా రావడం జరిగిందని తెలిపారు. ఇంకా ఆర్ఎస్కె నుంచి ఇండెంట్స్ పెట్టడం జరిగిందని తెలిపారు. అలాగే వర్షపు నీళ్ళు పోయిన తర్వాత తప్పనిసరిగా ఈ యాజమాన్య పద్ధతులు పాటించాలని చూపించడం జరిగింది. ప్రతి ఒక్కరూ పంట నమోదు కార్యక్రమం చేసుకోవాలని, ఇప్పటివరకు 22 వేల ఎకరాల్లో పంట నమోదు కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలియజేశారు. పంట సాగు కోసం ఎక్కువగా మందులు వాడవద్దని వ్యవసాయ అధికారుల సూచనల ప్రకారం మందులు వాడితే తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడి సాధించవచ్చని ఆయన తెలిపారు. అలాగే వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు తమ శాఖల గురించి సభ్యులకు వివరించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో భాష మాట్లాడుతూ సర్వసభ్య సమావేశంలో ప్రజాప్రతినిధులు తెలియజేసిన సమస్యలన్నింటినీ వచ్చే సర్వసభ్య సమావేశంలో గా పరిష్కరించాలని అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సల్కాపురం రవి ,ఈ ఓ ఆర్ డి శ్రీహరి, పశువైద్యాధికారి బాలకృష్ణ ట్రాన్స్కో ఏఈ ఆర్డబ్ల్యూఎస్ ఏఈ నరేష్, ఏపీవో హేమ సుందర్ ,ఏపిఎం రాధాకృష్ణ, జూనియర్ అసిస్టెంట్ రామ్ బ్రహ్మ, ఎంపీటీసీలు, సర్పంచులు ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ నిర్ణయంమేరకే అనంతగిరి మండల అధ్యక్ష ప్రకటన.

**అనంతగిరి మండలం ఆగస్టు 26.ప్రజా జ్యోతి న్యూస్.రిపోర్టర్ శంకర్.** అల్లూరి సీతారామరాజు జిల్లా. అనంతగిరి మండలం తెలుగుదేశం పార్టీ మండల కమిటీఅధ్యక్ష పదవికి సోవేరి సుబ్బారావు. గాలి నరేంద్ర పోటీ పడుతున్న విషయం స్థానిక మండల తెలుగుదేశం పార్టీ నాయకులు.కార్యకర్తలు అభిమానులకుతెలిసిన విషయమే. ఇరువురు మధ్య తీవ్ర పోటీ ఏర్పడి గందరగోళం. గొడవలు. ఆరోపణల మధ్య ఎన్నిక ప్రక్రియ వాయిదా పడుతూ వస్తుంది ఒకరిపై ఒకరు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావుకు ఫిర్యాదులు కూడా చేసుకున్నారు . ఈ నేపథ్యంలో పార్టీఅధిష్టానం ఒక నిర్ణయంకువచ్చినట్లు సమాచారం.పార్టీ సభ్యుల అభిప్రాయ సేకరణ పార్టీ ప్రారంభించింది అభిప్రాయ సేకరణ ప్రకారమే అధిష్టానంఅధ్యక్ష ప్రకటన ఉంటుందని సమాచారం ఉంది. ఏది ఏమైనా అధ్యక్ష పదవి ఎవరికి వరిస్తుందో వేచిచూడాలి.

## మండలవాసులుఅప్రమత్తంగా ఉండాలి

**జడ్పి.టి.సి గంగరాజు సూచన.**



**అనంతగిరిమండలం. ఆగస్టు 26. ప్రజా జ్యోతి న్యూస్.రిపోర్టర్ శంకర్.** అల్లూరి సీతారామరాజు జిల్లా. అనంతగిరి మండలం పరిధి 24.గ్రామ పంచాయతీల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఇటీవల కురుస్తున్నభారీ వర్షాలుదృష్ట్యా అనంతగిరి మండల జడ్పిటిసి సభ్యుడు దిసరి గంగరాజు ఒక ప్రకటనలో సూచించారు. ముఖ్యంగా గుమ్మ కోట. బీం పోలు. గరుగుబిల్లి.రొంపల్లి. ఎన్.ఆర్.పురం పంచాయతీల ప్రజలు చాలా అప్రమత్తంగా ఉండవలసిన అవసరం ఎంతైనా ఉందని ఆ ప్రాంతాలలో గడ్డలు వాగులుఎక్కువ అని చిన్నపాటి వర్షానికె గగేడ్డలు పొంగుతుంటాయని రెండు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్న నేపద్యంలో పరిస్థితి ప్రమాదకరంగా ఉంటుందని ప్రజలు గమనించాలని ఆయన సూచించారు..

## ఘనంగా క్రీడా దినోత్సవ వేడుకలు.




**పోడూరు, ఆగస్టు 26,ప్రజాజ్యోతి న్యూస్(రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).**అద్దేపల్లి సత్యనారాయణ మూర్తి ప్రభుత్వ కళాశాలలో ఫిజికల్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా ప్రారంభోత్సవ సభా కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి.రాజరాజేశ్వరి మంగళవారం ప్రారంభించారు.ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ గేమ్స్ ఆడటం వలన ఆరోగ్యకరమైన జీవనాన్ని గడపొచ్చని ,ఆటలు అటు మానసిక శారీరక వికాసానికి దోహదపడతాయన్నారు.ఉత్తరోత్రా జీవితం లో స్థిర పాడటానికి నాయకత్వ లక్షణాలు పొంపొందుతా యన్నారు .వివిధ ఆటలను మరియు స్పోర్ట్స్ వలన కలిగే లాభాలను ఆరోగ్యపరమైన విషయాలను విద్యార్థులకు వివరించారు. సభానంతరం విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ఐక్యూఎసీ కోఆర్డినేటర్ కె భద్రాచలం, అకాడమిక్ కోఆర్డినేటర్ డా వి యామిని ,ఫిజికల్ ఎడ్యుకేషన్ ఇంచార్జ్ డాక్టర్ ఎం రామకృష్ణ ,తెలుగు విభాగాధిపతి డాక్టర్ బి వెంకటస్వామి, ఫిజికల్ డైరెక్టర్ జి మహేష్ ఇతర అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## గణనాథుని అనుగ్రహం ప్రజలందరిపైన ఎల్లవేళలా ఉండాలి

**- మండల ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన టీడీపీ మండల మహిళా అధ్యక్షురాలు అనకాపల్లి విజయలక్ష్మీ**



**పొందూరు , ప్రజా జ్యోతి న్యూస్ :** వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని పొందూరు మండల ప్రజలకు , కూటమి నాయకులకు కార్యకర్తలకు మహిళా సోదరీమణులకు టీడీపీ మండల మహిళా అధ్యక్షురాలు,పొందూరు మాజీ సర్పంచ్ అనకాపల్లి విజయలక్ష్మీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. వినాయక చవితి పండుగ హిందువులకు ఎంతో పవిత్రమైన పండుగ అని పేర్కొన్నారు. అటువంటి వినాయక చవితి పండుగలో మట్టితో చేసిన ప్రతిమలను పూజించి పర్యావరణ పరిరక్షణకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని ఆమె సూచించారు. విఘ్నాలను తొలగించే ఆ విఘ్నేశ్వరుడి అనుగ్రహం ప్రజలందరిపైన ఎల్లవేళలా ఉండాలని ,ప్రజలు తలపెట్టిన ప్రతీ పనిలోని విజయాన్ని చేకూర్చాలని పేర్కొన్నారు. క్షేమ ధైర్య ,ఆయురారోగ్యాలను ,సకల సంపదలను సాధించాలని కోరారు.

## నీట్ ప్రవేశ పరీక్షలో సత్తా చాటిన భరద్వాజ్

**- అభినందనలు తెలిపి మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం**



**ఆమదాలవలస, ప్రజా జ్యోతి న్యూస్:** ఆమదాలవలస మున్సిపాలిటీ పరిధిలోని కృష్ణాపురం గ్రామానికి చెందిన పేడాడ భరద్వాజ్ ను మాజీ స్పీకర్,వైసిపి రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు తమ్మినేని సీతారాం అభినందించారు. పెడడా భరద్వాజ్ కృష్ణాపురం గ్రామానికి చెందిన ముద్దు కుమారుడు. ఇటీవల ప్రకటించిన నీట్ ప్రవేశ పరీక్షలో సత్తా చాటి వైద్య విద్యకు ఎంపిక అయ్యారు.విజయనగరం జిల్లా నెల్లిమార్ల మిమ్స్ లో ఫ్రీ సీటు లభించినట్టు భరద్వాజ్ తండ్రి ముద్దు తమ్మినేని కి తెలియజేశారు. ఈ సందర్భంగా నీట్ లో సత్తా చాటిన భరద్వాజ్ కి తొగరాం సర్పంచ్ తమ్మినేని వాణి సీతారాం దుస్సలువతో సత్కరించి అభినందించారు. మరిన్ని విజయాలు సాధించాలని తమ్మినేని ఆకాంక్షించారు

# నానో యూరియా కచ్చితంగా ప్రతి రైతు వాడాలి



**ప్రజా జ్యోతి తుగ్గలి** తుగ్గలి మండలం తుగ్గలి గ్రామంలో రైతు సేవా కేంద్రం నందు యూరియా మరియు నానో యూనియన్ రైతులకు తహసిల్దార్ రవి మరియు తుగ్గలి ఎస్సై బాల నరసింహులు, మండల వ్యవసాయ అధికారి సురేష్ మంగళవారం పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా మండలం తాసిల్దార్ మాట్లాడుతూ యూరియా అవసరమైన వాడాలని ముందే తీసుకుని అవసరం లేదని అందుబాటులో ఉంటుందని తెలియజేశారు.అలాగే నానో యూరియా కచ్చితంగా ప్రతి రైతు వాడాలని సూచించారు. ఎస్ఐ బాల నరసింహులు మాట్లాడుతూ యూరియా శాస్త్రజ్ఞుల పరిశోధన మేరకు మంచి ఫలితాలు ఇస్తాయని ఒక బస్తా యూరియా బదులు ఒక నానో ఏరియా బాటిల్ ఒక ఎకర సరిపోతుందన్నారు. మండల వ్యవసాయ అధికారి సురేష్ బాబు మాట్లాడుతూ ఇప్పుడు వరకు 200 టన్నుల యూరియా మండలానికి రావడం జరిగిందని ఇంకా ఆర్ఎస్కే నుంచి ఇండెంట్స్ పెట్టడం జరిగిందన్నారు.అలాగే వర్షపు నీళు పోయిన తర్వాత తప్పనిసరిగా ఈ యాజమాన్య పద్ధతులు పాటించాలని చూపించడం జరిగింది.ప్రతి ఒక్కరూ పంట నమోదు కార్యక్రమం చేసుకోవాలని ఇప్పటివరకు 22 వేల ఎకరాల్లో పంట నమోదు కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నారాయణ బాల సరస్వతి సూర్యప్రకాశ్ రెడ్డి స్రవంతి వీఆర్వో పటేల్ రైతులు పాల్గొన్నారు.

## కష్టంలో ఉన్న నిరుపేదలకు అండగా ఎంఎంఆర్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళి రాజు రూ.10,000 ఆర్థిక సహాయం అందజేత





**కాకినాడ ఆగష్టు 26 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ )** ప్రత్తిపాడు నియోజకవర్గంలో నిరుపేదలకు కష్ట,సుఖాల్లో పాలు పంచుకుంటూ నేనున్నానని భరోసా కల్పించడంలో ప్రత్తిపాడు నియోజకవర్గ వైసిపి నేత, నరసాపురం పార్లమెంటరీ పరిశీలకులు, ఎంఎంఆర్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీ రాజు ముందు ఉంటారు. మండలంలోని ఒమ్మంగి గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి కార్యకర్త గంటా బాబురావుకి ఇటీవల కాలుకు శస్త్ర చికిత్స జరిగింది. విషయం తెలుసుకున్న ముదునూరి మురళి రాజు మంగళవారం గంటా బాబురావుని పరామర్శించి, ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకుని రూ. పదివేలు ఆర్థిక సహాయం అందజేశారు. అదే గ్రామానికి చెందిన వైసీపీ కార్యకర్త ముమ్మిడి చక్రరావు ఇటీవల బ్రెయిన్ ఆపరేషన్ చేయించుకోవడం జరిగింది. ఆ కుటుంబాన్ని ముదునూరి పరామర్శించి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ముదునూరి మాట్లాడుతూ నియోజకవర్గంలో పార్టీ కార్యకర్తలకు, నిరుపేదలకు, తనను అభిమానించే వారికి ఏ కష్టం వచ్చినా అండగా నిలబడతానని భరోసా ఇచ్చారు. ఎం ఎం ఆర్ ట్రస్టు ద్వారా ముదునూరి అందిస్తున్న సేవలు పలువురు కొనియాడారు. .ఈ కార్యక్రమంలో ఆయన వెంట వైయస్సార్సిపి నాయకులు యాళ్ల ఏసుబాబు, గంటా గంగబాబు, తోతేటి శేఖర్, గంటా బుజ్జి, రామిశెట్టి దొరబాబు, శైలు నాగేశ్వరరావు, గంటా చిట్టిబాబు, బుర్రె సూరిబాబు, దారా నూకరాజు, నార్లంక వెంకన్న బాబు, సుంకర రాంబాబు, చెప్పుల వీరబాబు, గంటా సాయి, సుంకర తమ్మారావు, తేటకాయల శ్రీను, తేటకాయల నానాజీ, రామకుర్తి వెంకన్న , మల్లిపాముల గంగబాబు, గంటా నాగేంద్ర, నామ జయబాబు, అర్జంపూడి రాంబాబు, నానిపల్లి చంటి, కోలా తాత బాబు, జువ్వల దొరబాబు, పోకనాటి వెంకటేశ్వరరావు, నల్ల వెంకటేష్, దాడి పుత్రయ్య , దొడ్డిపట్ల కృష్ణ తదితరులు పాల్గొన్నారు

# తుగ్గలి పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన పిస్ కమిటీ సమావేశం







సర్కిల్ ఇన్స్పెక్టర్ పులి శేఖర్ .

**ప్రజా జ్యోతి తుగ్గలి** మండల పరిధిలోని ఈనెల 27వ తేదీ గణేష్ ఉత్సవాలకు పోలీసులు అనుమతి తీసుకున్నవారు, నియమ నిబంధనలు,తప్పనిసరిగా పాటించాలని, పత్తికొండ రూరల్ సీఐ పులి శేఖర్ అన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండల కేంద్రమైనతుగ్గలి పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన పిఎస్ కమిటీ సమావేశం లో సీఐ పులి శేఖర్ మాట్లాడుతూ.. వినాయక పూజలు నిర్వహించే సమయంలో రహదారులకు అడ్డంగా ఏర్పాటు చేయకూడదని తెలిపారు. విగ్రహాల వద్ద రాత్రులు ఒకరు ఉండాలని తెలిపారు. అలాగే విద్యుత్ శాఖ వారి అనుమతి కూడా తీసుకోవాలన్నారు. నిమజ్జనం ఎక్కడ ఏ తేదీ చేస్తారు. పోలీస్ వారికి తెలియజేయాలన్నారు. విగ్రహాల వద్ద అనుమతి లేకుండా డీజేలు ఏర్పాటు చేస్తే వాటిని సీజ్ చేసి పోలీస్ స్టేషన్ కి తరలిస్తామన్నారు. అలాగే ఊరేగింపు సమయంలో ఎలాంటి గొడవలు జరగకుండా చూడాలన్నారు, మండపాల వద్ద టపాసులను సామాగ్రిని ఉంచరాదు, మండపాలు వద్ద కరెంటు పోయిన ఇబ్బంది లేకుండా ఎమర్జెన్సీ ల్యాంప్ అందుబాటులో ఉంచుకోవాలనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో తుగ్గలి ఎస్సై బాల నర్సింహులు , పోలీస్ సిబ్బంది, వివిధ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.


# వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపిన బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ



**బాపట్ల ఆగస్టు 26 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు జిల్లా ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. విఘ్నాలను తొలగించి జ్ఞానం ప్రసాదించే మహాగణపతి ఆశీర్వాదంతో ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలు నిండాలని ఆకాంక్షించారు. పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా భక్తులు మట్టి గణపతికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. గత ఏడాది నుంచి నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేశామని, రాబోయే రోజుల్లో మరిన్ని పనులు చేపట్టబోతున్నామని తెలిపారు. వినాయక మండపాలకు ఉచిత విద్యుత్ సౌకర్యం కల్పించేలా చర్యలు తీసుకున్నందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయకుడు, మంత్రి నారా లోకేష్, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ కు ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు. మండపాల నిర్వాహకులు భద్రతా చర్యలు తప్పనిసరిగా తీసుకోవాలని, పోలీసులు, విద్యుత్ శాఖ సూచనలు పాటించాలని ఆయన సూచించారు.

## రిటైర్డ్ ప్రధాన ఉపాధ్యాయులు మెండా తవుడు దాతృత్వం

- బురిడి కంచరాం పాఠశాల అభివృద్ధికై రూ. 20001 విరాళం




**పొందూరు, ప్రజా జ్యోతి న్యూస్ :** పొందూరు మండల కేంద్రంలో ప్రధాన ఉపాధ్యాయునిగా పనిచేసి విద్యార్థుల బంగారు భవిష్యత్ కొరకు మెండా తవుడు విశేషంగా కృషి చేశారు. అటువంటి అతని రిటైర్డ్ అయినప్పటికీ పిల్లల మీద మక్కువ తో చదువుకునే పాఠశాలలో ఎటువంటి ఇబ్బందులు ఉండకూడదనే సదుద్దేశ్యంతో తన స్వగ్రామమైన పొందూరు మండలం బురిడి కంచరాం గ్రామంలో ప్రాథమికోన్నత పాఠశాల అభివృద్ధి కొరకు రూ. 20001 లను విరాళంగా పాఠశాల ప్రధాన ఉపాధ్యాయునికి అందజేశారు. ఈ సందర్భంగా మానవతా దృక్పథంతో ముందుకు వచ్చిన తవుడు మాస్టర్ కు పాఠశాల సిబ్బంది ,విద్యార్థులు కృతజ్ఞతలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు.

## వినాయకుడి విగ్రహం ఓపెన్ చేసిన జనసైనికులు,



**కాకినాడ జిల్లా జగ్గంపేట ప్రజా జ్యోతి రిపోర్టర్ స్వామి** జగ్గంపేట నియోజకవర్గం జగ్గంపేట మండలం కాట్రావులపల్లి గ్రామం లో కళ్లేపల్లి రాజేష్ ఆధ్వర్యంలో లో నిర్వహించే గణేష్ నవరాత్రి వేడుకలకు 28 అడుగులభారీ వినాయక విగ్రహం కాట్రావులపల్లి గ్రామం చేరుకుంది. ఈరోజు కాట్రవరపల్లి గ్రామంలో కల్లేపల్లి రాజేష్ కుటుంబ సభ్యుల మధ్య వినాయక విగ్రహం ఓపెనింగ్ కార్యక్రమానికి డిసిసిబి చైర్మన్ తుమ్మల బాబు గారితో కలిసి పాల్గొన్న జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్. ముందుగా కల్లేపల్లి రాజేష్ కుటుంబ సభ్యులు తుమ్మలపల్లి రమేష్ గారికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా డిసిసిబి చైర్మన్ తుమ్మల బాబు గారికి జగ్గంపేట జనసేన పార్టీ ఇన్చార్జి తుమ్మలపల్లి రమేష్ గారిని కల్లేపల్లి రాజేష్ బావ,అక్క శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాట్రావులపల్లి జనసేన నాయకులు కార్యకర్తలు మరియు జగ్గంపేట నియోజకవర్గ జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## జొన్నగిరి గ్రామాని చెందిన ఎంబీబీఎస్ సీట్ సాధించిన లక్ష్మి ప్రణతి



**ప్రజా జ్యోతి తుగ్గలి** మండలంలోని జొన్నగిరి గ్రామాని కి చెందిన లక్ష్మి ప్రణతి ఎంబిబిఎస్ సీటు సాధించారు. జొన్నగిరి గ్రామానికి చెందిన ఎం. లోకనాథ్, ఎం. జయలక్ష్మి దంపతులు ఉపాధ్యాయులుగా పనిచేస్తూ ప్రస్తుతం పత్తికొండలో నివాసం ఉన్నారు.ఈ దంపతుల కుమార్తె లక్ష్మి ప్రణతి మెడిసిన్ లో స్టేట్ ర్యాంకు 1147 సాధించారు. దీంతో విజయవాడలోనే సిద్దార్థ మెడికల్ కాలేజీలో ఎంబిబిఎస్ అడ్మిషన్ పొందారు. లక్ష్మి ప్రణతి మెడిసిన్ సీటు సాధించడంతో జొన్నగిరి గ్రామస్తులు తో పాటు పత్తికొండ పట్టణ ప్రజలు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మెడిసిన్ సీటు సాధించిన లక్ష్మి ప్రణతి మాట్లాడుతూ తమ తల్లిదండ్రులు లోకనాథ్, జయలక్ష్మి లు ఇద్దరు ఉపాధ్యాయులు అని, అమ్మానాన్న లు తాతయ్య నాగభూషణం ల సూచనలు, సలహాలు మేరకు తాను విద్యను అభ్యసించి మెడిసిన్ సీటు సాధించినట్లు ఆమె తెలిపారు. భవిష్యత్తులో డాక్టర్ అయిన తర్వాత గ్రామీణ ప్రాంతాలలో పేదలకు వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు.

## వినాయక చవితి శాంతియుతంగా జరగాలని కోరిన బాపట్ల జిల్లా ఎస్పీ




**బాపట్ల ఆగస్టు 26 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల జిల్లా ప్రజలకు, పోలీస్ సిబ్బందికి, పాత్రికేయులకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు జిల్లా ఎస్పీ తుషార్ దూడి ఐపీఎస్. ఆగస్టు 27న జరగబోయే వినాయక చవితి పర్వదినాన్ని ప్రజలు భక్తిశ్రద్ధలతో, మత సామరస్యంతో జరుపుకోవాలని సూచించారు. పండుగలను ప్రశాంత వాతావరణంలో జరగేందుకు పటిష్ట భద్రతా చర్యలు చేపట్టినట్లు ఎస్పీ తెలిపారు. పబ్లిక్ ప్రదేశాలలో పందిళ్లు, మండపాలను ఏర్పాటు చేసుకునే వారు తప్పనిసరిగా పోలీస్ శాఖ అనుమతి తీసుకోవాలని, సింగిల్ విండో విధానంలో ద్వారా సులభంగా అనుమతులు పొందవచ్చని తెలిపారు. అగ్నిప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, విద్యుత్ వైరింగ్ సక్రమంగా ఉండాలని సూచించారు. ట్రాఫిక్ సమస్యలు రాకుండా మండపాల ఏర్పాట్లు చేయాలని, ఉదయం 6 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు మాత్రమే స్పీకర్లు వినియోగించాలని ఎస్పీ స్పష్టం చేశారు. రెచ్చగొట్టే చర్యలు, అసభ్యకర ప్రదర్శనలు అస్సలు అనుమతించబోవని హెచ్చరించారు.ఎక్కడైనా సమస్యలు తలెత్తితే వెంటనే డయల్ 100 లేదా 112 నంబర్లకు సమాచారం అందించాలని, వినాయక నిమజ్జనం వరకు పటిష్ట భద్రతా చర్యలు కొనసాగుతాయని ఎస్పీ తుషార్ దూడి తెలిపారు.

# కూటమి పాలనలో అన్నదాతలకు కష్టాలు

వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు

**కాకినాడ ఆగష్టు 26(ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** చంద్రబాబు నాయుడు ఎప్పుడు ముఖ్యమంత్రి అయిన రైతులు విత్తనాలు, ఎరువులు కోసం రోడ్ ఎక్కాల్సిన దుస్థితి నెలకుంటుందని, ప్రస్తుతం అన్నదాతలు అష్టకష్టాలు పడుతున్నారని, అయినా ప్రభుత్వం మొద్ద నిద్ర వీడటం లేదని వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు అన్నారు. ప్రత్తిపాడులో జడ్పిటిసి బెహరా దొరబాబు రాజరాజేశ్వరి నివాసంలో కార్యకర్తలతో గిరిబాబు సమావేశం నిర్వహించారు. సమావేశంలో గిరిబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో యూరియా కోసం రైతన్న అష్ట కష్టాలు పడుతుంటే ప్రభుత్వం ఏం చేస్తుందని మండిపడ్డారు. జగనన్న ప్రభుత్వంలో ఏనాడు రైతులు విత్తనాలు ఎరువులు కోసం రోడ్ ఎక్కలేదని రైతులకు కావలసినవన్ని రైతు భరోసా కేంద్రాల్లోని అందించారని గుర్తు చేశారు. నియోజకవర్గంలో రైతులకు యూరియా దొరకకపోవడంతో తీవ్ర కష్టాలు పడుతున్నారని, రైతులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని రైతుల సంక్షేమానికి కృషి చేస్తామని చంద్రబాబు ఇచ్చిన హామీలను విస్మరించి రైతులను మోసం చేస్తున్నారన్నారు. అన్నదాత సుఖీభవలో కోతలు పెట్టి రైతులను మోసం చేశారని, పండించిన ధాన్యానికి గిట్టు బాటు ధర లేక రైతులు అప్పులు



పాలవుతున్నారన్నారు. రైతులకు తక్షణమే ఎరువులు విత్తనాలు కొరత లేకుండా చూడవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గోళ్ళ కాంతి సుధాకర్, రామిశెట్టి నాని, మదినే నూకరాజు, బండారు మూర్తి, రెడ్డి నాయుడు, సిందిరపు భాస్కరరావు,పినిశెట్టి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# రామకుర్తి కామేష్ ఆధ్వర్యంలో మట్టి వినాయక ప్రతిమలు పంపిణీ






**కాకినాడ ఆగష్టు 26(ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** ప్రత్తిపాడు పర్యావరణ పరిరక్షణే బాధ్యతగా జనసేన పార్టీ అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశయాలకను గుణంగా, ప్రత్తిపాడు నియోజకవర్గ జనసేన సమన్వయకర్త మేడిశెట్టి బాబీ ఆదేశాలతో జనసేన పార్టీ ప్రత్తిపాడు మండల అధ్యక్షుడు రామకుర్తి కామేష్ ఆధ్వర్యంలో మంగళవారం ఒమ్మంగి గ్రామంలో వినాయక చవితి సందర్భంగా పర్యావరణ పరిరక్షణలో భాగంగా వినాయక మట్టి విగ్రహాల పంపిణీ చేశారు.ప్రజలందరూ తప్పనిసరిగా మట్టి వినాయక ప్రతిమలనను పూజించాలని విజ్ఞప్తి చేశారు. పర్యావరణహిత మట్టి వినాయక ప్రతిమలను పూజించడం ద్వారా చెరువులను కాలుష్యం నుండి కాపాడుకోవచ్చని రామకుర్తి కామేష్ తెలిపారు.నియోజకవర్గ ప్రజలందరికీ వినాయక చవితి పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో దేశెట్టి పెద్దకాపు, వీరనాగేశ్వరరావు, రాజా(అగ్గి), గౌతముని ,శ్రీను, స్వామి ,కామేష్, చిన్నా, శ్రీనివాస్, అర్జున్, అప్పారావు, తాతబాబు, రవి కుమార్ మరియు కూటమి నాయకులు రామిశెట్టి సీతారామయ్య,కొప్పన నాని పాల్గొన్నారు.

# వైభవంగా ఆంజనేయ స్వామికి విశేష పూజలు

- స్వామివారిని దర్శించుకున్న పలువురు భక్తులు

**బద్వేల్ ఆగస్టు 26 (ప్రజా జ్యోతి న్యూస్)** బద్వేలు పట్టణంలోని సిద్ధవటం రోడ్ సుమిత్రానగర్ లో వెలసిన శ్రీ మహాలక్ష్మి గోదాదేవి సహిత శ్రీ వేంకటేశ్వర స్వామి, అభయ ఆంజనేయ స్వామి దేవాలయంలో బాద్రపద మాసం పురస్కరించుకొని మంగళవారం తెల్లవారుజాము నుండి ఆలయ పూజారి వీరేశచార్యులు ఆధ్వర్యంలో స్వామివారికి పంచామృత అభిషేకం, ఆకు పూజ, సింధూరం అర్చన తోపాటు పలు రకాల విశేష పూజలను వైభవంగా నిర్వహించడం జరిగింది. ప్రత్యేక ఉభయ దాతలుగా నరసింహారెడ్డి సతీమణి హరిత పబ్బతి సత్యనారాయణ సతీమణి శ్రీదేవి, సూరే సుబ్బరాయుడు సతీమణి అనిత కుటుంబ సభ్యులకు స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి తీర్థప్రసాదాలను అందజేయడం జరిగింది. కోరిన కోరికలు తీర్చే శ్రీ వేంకటేశ్వర స్వామి, అభయ ఆంజనేయ స్వామి వారిని తెల్లవారుజాము నుండే పలువురు భక్తులు భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించుకుని ఆలయ ప్రదక్షిణలు చేసుకొని కాయా కర్పూరం సమర్పించుకుని తమ భక్తీని చాటుకున్నారు, ఆలయానికి విచ్చేసిన భక్తులకు ఆలయ నిర్వాహకులు వల్లంకొండు



వెంకటరమణ, మేనేజర్ మాడపూర్ వెంకటరమణ తోపాటు పలువురు కమిటీ సభ్యులు భక్తులకు ప్రత్యేక తీర్థప్రసాదాలను అందజేయడం జరిగింది,ఈ కార్యక్రమంలో పలువురు కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు

# శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలోమదర్ తెరిసా జయంతి వేడుకలు

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత మట్టి వినాయక విగ్రహాల పంపిణీ

**రాయచోటి ఆగస్టు 26 ప్రజా జ్యోతి** అన్నమయ్య జిల్లా రాయచోటి శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం నాడు విశ్వమాత, నోబెల్ బహుమతి గ్రహీత, దయామూర్తి మదర్ తెరిసా 115వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ డైరెక్టర్ డా. ఎం. సుధాకర్ రెడ్డి, రాయచోటి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ కుల్లాయప్ప, లయన్స్ క్లబ్ రీజినల్ చైర్మన్ మహమ్మద్, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు శ్యామ్, ప్రిన్సిపాల్, అధ్యాపకులు కలిసి మదర్ తెరిసా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ కుల్లాయప్ప మాట్లాడుతూ "ప్రార్థించే పెదవుల కంటే సాయం చేసే చేతులు మిన్న" అనే నినాదంతో మదర్ తెరిసా తన జీవితాన్ని సమాజ సేవకు అంకితం చేసారని, అనాథాశ్రమాలు, ధర్మశాలలు, వ్యాధిగ్రస్తులకు కేంద్రాలను ఏర్పాటు చేసి వేలాదిమందికి ఆదరణ, ఆత్మస్థైర్యం కల్పించారని తెలిపారు. అనంతరం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ వినాయక చవితి పండుగను ఆనందంగా, సురక్షితంగా జరుపుకోవాలని, నిమజ్జన సమయంలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు. డా. ఎం. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ మదర్ తెరిసా తన దయా గుణం, సేవాస్ఫూర్తితో ప్రపంచవ్యాప్తంగా ఆదర్శంగా నిలిచారని, వాటికన్ సిటీ ఆమెకు "సెయింట్ హుడ్" గౌరవం ప్రకటించిందని గుర్తుచేశారు. విద్యార్థులు మదర్ తెరిసా జీవితం నుంచి ప్రేరణ పొందుతూ సమాజ పట్ల కరుణా దృష్టితో సహాయం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా. వి. బాలాజీ, వైస్ ప్రిన్సిపాల్ డా. వి. వెంకటరమణ, లయన్స్ క్లబ్ సభ్యులు, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ కె. రెడ్డయ్య, విభాగాధిపతులు, అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.




## వైసీపీ అధినేత, మాజీ సీఎం వైయస్ జగన్ కలిసిన ముద్రగడ గిరిబాబు





**కాకినాడ ఆగష్టు 26(ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** వైసిపి అధినేత మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డిని తాడేపల్లిలో ప్రత్తిపాడు నియోజకవర్గ వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు మర్యాదపూర్వకంగా కలిశారు. సందర్భంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి గిరిబాబును తండ్రి పద్మనాభం ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని త్వరగా కోలుకుని ప్రజా క్షేత్రంలో పార్టీకి సేవలు అందించాలన్నారు. నియోజకవర్గంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని గ్రామాల్లో బలోపేతం చేసే విధంగా కష్టపడి పని చేయాలని వైయస్ జగన్ మోహన్ రెడ్డి గిరిబాబుకు సూచించారు. గిరిబాబు మాట్లాడుతూ తన తండ్రి ముద్రగడ పద్మనాభం ఆరోగ్యం పట్ల ఎప్పటికప్పుడు ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకుని మా కుటుంబం పట్ల శ్రద్ధ చూపడం పట్ల గిరిబాబు వైయస్ జగన్మోహన్ రెడ్డి కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా సమాచార చట్టం అధ్యక్షులు గౌతు స్వామి పాల్గొన్నారు.

## ప్రత్తిపాడు మినర్వా విద్య సంస్థల్లో వినాయక చవితి వేడుకలు




**కాకినాడ ఆగష్టు 26, (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ )** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మినర్వా విద్యాసంస్థ ప్రాంగణం మంగళవారం భక్తి, ఆనందాలతో మార్మోగింది. వినాయక చవితి వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు మట్టితో స్వయంగా గణపతి విగ్రహాలను తయారు చేసి, భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. ఈ వినూత్న సృజనాత్మక కార్యక్రమం అందరినీ ఆకట్టుకుంది. అనంతరం మాస్టర్ అనిరుద్ గణపతి మహిమలు, జీవన బోధనలు విద్యార్థులకు వివరించగా, ప్రాంగణమంతా ఆధ్యాత్మిక వాతావరణంలో మునిగిపోయింది. తరువాత విద్యార్థులు సమూహంగా "గణపతి బప్పా మోరియా జై బోలో గణేష్ మహారాజ్ కీ జై" అంటూ నినాదాలు గుప్పించడంతో వేడుక మరింత ఉత్సాహభరితంగా సాగింది. ఈ కార్యక్రమంలో హెచ్.ఎమ్. మహేశ్వరి, ఇంచార్జ్ లక్ష్మణ్ కుమార్, రాజీవ్ కుమార్, రవి తదితరులు పాల్గొని, విద్యార్థుల ప్రతిభను, సృజనాత్మకతను ప్రశంసించారు.

## ఏవో జోకా అమృత ఆధ్వర్యంలో యూరియా పంపిణీ



**కాకినాడ ఆగష్టు 26(ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం ధర్మవరం గ్రామంలో మంగళవారం వ్యవసాయ శాఖాధికారిణి జోకా అమృత పర్యవేక్షణలో రైతు సేవా కేంద్రం వద్ద రైతులకు యూరియా పంపిణీ చేపట్టారు.యూరియా తీసుకునేందుకు రైతులు బార్లు తీరుతూ ఎగబడ్డారు.20 టన్నుల యూరియాను 278 మంది రైతులకు పంపిణీ చేసినట్లు ఏవో జోకా అమృత తెలిపారు.ఇప్పటివరకు మండలంలో 300 మెట్రిక్ టన్నుల యూరియాను పంపిణీ చేశామని ఇంకా 300 మెట్రిక్ టన్నుల యూరియా కొరత ఉందని తెలిపారు.ఏ ప్రాంతానికి ఎంత మోతాదులో ఎరువులు అవసరమో దానిని బట్టి రైతు సేవా కేంద్రాల ద్వారా అందజేయడానికి చర్యలు చేపడుతున్నామని ఏవో జోకా అమృత అన్నారు

## వినాయక చవితి వేడుకలను ప్రశాంత వాతావరణం లో నిర్వహించుకోవాలి

మైదుకూరు డిఎస్పీ రాజేంద్ర ప్రసాద్




**బద్వేల్ ఆగస్టు 26 (ప్రజా జ్యోతి న్యూస్)** మైదుకూరు, సబ్ డివిజన్ పరిధిలో ఉన్న గ్రామా ప్రజలకు మైదుకూరు పోలీస్ వారు హెచ్చరిక జారీ చేశారు. మైదుకూరు మునిసిపాలిటీ బద్వేల్ మున్సిపాలిటీ, బి.మఠం ,పోరుమామిళ్ల టౌన్ గోపవరం, అట్లూరు బి.కోడూర్, కాశినాయన ,కలసపాడు మండల గ్రామ ప్రజలకు విన్నవించడం ఏమనగా వినాయక చవితి వేడుకలను ప్రశాంత వాతావరణంలో పండుగ జరుపుకోవాలని, ప్రజలు ఎటువంటి కలహాలు గొడవలు లేకుండా శాంతియుతంగా వినాయక చవితి ఉత్సవాలు జరుపుకోవాలని మైదుకూరు డిఎస్పీ రాజేంద్రప్రసాద్ కోరారు.వినాయక చవితి ఉత్సవ కమిటీలు కచ్చితంగా విగ్రహం వద్ద 24 గంటలు ఉండాలని, భద్రత శుభ్రత సౌకర్యాలను దగ్గరుండి పర్యవేక్షించాలన్నారు. విద్యుత్ సరఫరా నిరంతం రంగ ఉండాలని, ఎటువంటి అంతరాయం రాకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. అగ్నిమాపక సిబ్బందితో మాట్లాడి ఫైర్ సేఫ్టీ కి సంబంధించిన ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.ప్రతి విగ్రహం వద్ద సీసీకెమెరాలుఅమర్చుకోవాలన్నారు. అసభ్యకరమైన ప్రదర్శనలు పాటలు పెట్టడాన్ని పూర్తిగా నిషేధిస్తున్నామని,వినాయక చవితి ఉత్సవ్ కమిటీ సభ్యులు దీనికి సహకరించాలన్నారు. ఊరేగింపు సమయంలో మద్యం సేవించకుండా, పిల్లలు మహిళలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.మదిన సమయంలో పలు జాగ్రత్తలు తీసుకోవడమే కాకుండా సూర్యాస్తమయానికి ముందే పూర్తి చేయాలన్నారు. వినాయక ఉత్సవ కమిటీలు వినాయక మండపాల వద్ద కమిటీ సభ్యుల ఫోన్ నెంబర్లు ప్రదర్శించాలని అలాగే పోలీస్ స్టేషన్, అగ్నిమాపక నెంబర్లు స్పష్టంగా కనిపించేలా బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. పైచేసిన సూచనలన్నీ ప్రతి ఒక్కరూ పాటించాలని, పండుగ ప్రశాంతంగా భద్రతగా ముగిసేలా అందరూ పోలీసులకు సహకరించాలన్నారు.

# రాష్ట్ర ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు..

**మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**

**తొలి పూజలందుకునే విఘ్నేశ్వరుడు అందరికీ ఆరోగ్యం, ఐశ్వర్యం, సుఖసంతోషాలు ప్రసాదించాలి.**

**సీఎం చంద్రబాబునాయుడు గారి సుపరిపాలనలో సూపర్ సిక్స్ పథకాలద్వారా అందరికి సంక్షేమం అందిస్తున్నాముమంత్రి మండిపల్లి**



**అమరావతి ఆగస్టు 26 ప్రజా జ్యోతి** తొలి పూజలందుకునే విఘ్నేశ్వరుడు అందరికీ ఆరోగ్యం, ఐశ్వర్యం, సుఖసంతోషాలు ప్రసాదించాలని కోరుకుంటూ..రాష్ట్ర రవాణా, యువజన , క్రీడాశాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు వినాయక చవితి సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి వినాయక విగ్రహాలను ఉపయోగించి, పచ్చదనం మరియు పరిశుభ్రతతో పండుగను జరుపుకోవాలని, మన రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం అందరం కలిసి కృషి చేద్దాం అని పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి రాష్ట్రంలో భగవంతుని దయవల్లన సుపరిపాలన ఏర్పడిందని, సియం చంద్రబాబునాయుడు గారి పరిపాలనతో సూపర్ సిక్స్ పథకాల అమలుతో అందరికి సంక్షేమం అందిస్తున్నామని , దేవుడి దీవెనలతో ఆటంకాలు లేకుండా రాష్ట్రం అభివృద్ధి పథంలో సాగిపోవాలని మంత్రి ఆకాంక్షించారు. పీఆర్వో, రాష్ట్ర రవాణా, యువజన క్రీడాశాఖల మంత్రి కార్యాలయం, అమరావతి.

# రెవెన్యూ విభాగంలో ప్రతిభతో గుర్తింపు తెచ్చుకున్న బాపట్ల తాసిల్దార్ షేక్ సలీమా

**బాపట్ల ఆగస్టు 26 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** రెవెన్యూ విభాగంలో కిందిస్థాయి నుండి పట్టుదలతో పైకి ఎదిగి, నేడు బాపట్ల మండల తాసిల్దార్‌గా పనిచేస్తూ విశేష గుర్తింపు పొందిన అధికారి షేక్ సలీమా అధికారులలో, ప్రజలలో ఆదర్శంగా నిలుస్తున్నారు. విధుల పట్ల అంకితభావం, ప్రజల పట్ల ఆప్యాయత, సమస్యల పరిష్కారంలో చూపే చొరవ ఆమెకు ప్రత్యేకతను తెచ్చాయి. 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా మంత్రులు, జిల్లా కలెక్టర్ జె,వెంకట మురళి చేతుల మీదుగా మంచి అధికారి గా ప్రశంసా పత్రం అందుకోవడం ఆమె సేవలకు నిదర్శనం. అధికారుల ప్రశంసలు మాత్రమే కాకుండా ప్రజల విశ్వాసాన్ని గెలుచుకున్న సలీమా బాపట్ల మండలంలో తన ప్రత్యేక ముద్ర వేసుకున్నారు. రెవెన్యూ సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించడంలో, ప్రజలకు అందుబాటులో ఉండడంలో ఆమె చూపుతున్న కృషి ప్రత్యేకంగా నిలుస్తోంది. జిల్లా కేంద్రంలో తాసిల్దార్‌గా పనిచేస్తూ క్రమశిక్షణతో, నిజాయితీతో



ప్రజాసేవలో నిలబడిన షేక్ సలీమా ప్రజా అధికారి గా గుర్తింపు పొందుతున్నారు. ఆమె జన్మదినం సందర్భంగా ప్రజలు, సహోద్యోగులు, అధికారులు హృదయపూర్వక శు భాకాంక్షలు తెలుపుతూ, భవిష్యత్తులోనూ ఆమె సేవలు మరింత ప్రతిష్ఠాత్మకంగా కొనసాగాలని ఆకాంక్షిస్తు బాపట్ల జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ప్రెసిడెంట్ ధనరాజ్ సభ్యులు మార్పు ఆనంద్ కత్తిరాజు పెరికల బాబు శు భాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు

# వైజాగ్ లో జరుగు "సేనతో సేనాని" కార్యక్రమానికి సంఘీభావంగా...



**గుంతకల్లు లో పోస్టర్లు ఆవిష్కరించిన జనసేన నేత వాసగిరి మణికంఠ...**

**ఈనెల 30 తారీఖున జనసేనాని ఆధ్వర్యంలో విశాఖ వేదికగా జనసేన పార్టీ విస్తృత స్థాయి సమావేశం...**




**గుంతకల్లు ఆగస్టు 26 (ప్రజా జ్యోతి):** జనసేనాని తలపెట్టిన "సేనతో సేనాని" కార్యక్రమానికి మద్దతుగా మంగళవారం గుంతకల్లు పట్టణం నడిబొడ్డున, అజంతా సర్కిల్లో మట్టి వినాయకుల పంపిణీ అనంతరం నియోజకవర్గం సమన్వయకర్త వాసగిరి మణికంఠ ఆధ్వర్యంలో జనసేన శ్రేణుల సమక్షంలో పోస్టర్ ఆవిష్కరణ చెయ్యడం జరిగింది. ఈ సందర్భంగా వాసగిరి మణికంఠ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి,జనసేన అధ్యక్షుడు కొణిదెల పవన్ కళ్యాణ్ నేతృత్వంలో విశాఖపట్నం లో 28 నుంచి 30 వరకు మూడు రోజుల విస్తృత స్థాయి సమావేశాలను నిర్వహిస్తున్నారు. "సేనతో సేనాని" అనే పేరుతో జరిగే ఈ కార్యక్రమంలో పార్టీ బలోపేతం,భవిష్యత్ కార్యాచరణ,కూటమి ప్రభుత్వంలో జనసేన పాత్ర వంటి అంశాలపై చర్చలు, దిశానిర్దేశం జరుగుతుంది. సుమారు 15,000 మంది నాయకులు, కార్యకర్తలు, శాసనసభ్యులు, పార్లమెంటు సభ్యులు ఈ సమావేశాల్లో పాల్గొంటారు. మొదటి రోజు ఎంపీ, ఎం.ఎల్.ఏలు, ఎం.ఎల్.సీలు సమావేశం, మధ్యాహ్నం రాష్ట్రస్థాయి కార్యకర్తలతో చర్చలు సమా వేశాలు జరుగుతాయి. రెండవ రోజు పార్లమెంటు నియోజక వర్గ స్థాయి సమా వేశాలు, జిల్లా నాయకుల చర్చలు ఉంటాయి. మూడవ రోజు విశాఖ కార్పొరేషన్ స్టేడియం లో బహిరంగసభ ద్వారా పార్టీ భవిష్యత్ విధానాలు, కూటమి ప్రభుత్వంతో సమన్వయం, కార్యకర్తల బలోపేతంపై పవన్ కళ్యాణ్ దిశానిర్దేశం చేస్తారు. కావున ప్రజలకోసం సమాజ సంక్షేమం కోసం ఈ మహసభ లో ప్రతి కార్యకర్త గొంతుక వినిపించాలని తప్పక హజరు కావాలని ఈ సభకు గుంతకల్లు నియోజకవర్గం జనసేన పార్టీ సవినయంగా ఆహ్వానం పలు తుందన్నారు. ఈ కార్యక్రమం లో గుంతకల్లు చిరంజీవి యువత అధ్యక్షుడు పాండు కుమార్,జనసేన పార్టీ సీనియర్ నాయకులు పూల ఎర్రిస్వామి,గాజుల రాఘవేంద్ర, కథల వీధి అంజి, రాజశేఖర్, హరీష్ రాయల్,ఉదయ్ ఫణి రాయల్ మైనారిటీ నాయకు డు దాదు,అమర్,అనిల్ కుమార్, లారెన్స్, దోసలుడికి మల్లీ,తిమ్మాపురం హరీష్, వన్నూరుస్వామి తదితరులు పాల్గొన్నారు.

# బొమ్మన ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో 1000 మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ

**గోపవరం ఆగస్టు 26( ప్రజా జ్యోతి న్యూస్)** వినాయక చవితి పర్వదినంలో ప్రజలు మట్టితో తయారుచేసిన వినాయక ప్రతిమలను ఏర్పాటు చేసుకొని పర్యావరణాన్ని పరిరక్షించాలని అర్బన్ సీఐ లింగప్ప, బద్వేల్ మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డిలు పేర్కొన్నారు.. మంగళవారం సాయంత్రం బద్వేల్ పట్టణంలోని మైదుకూరు రోడ్డు అన్న క్యాంటీన్ వద్ద బొమ్మన ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని 1000 మట్టి తో తయారుచేసిన వినాయక ప్రతిమలను బొమ్మన ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా బద్వేల్ పట్టణ ప్రజలకు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బద్వేల్ సిఐ లింగప్ప, మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డిలు హాజరై పట్టణ ప్రజలకు మట్టితో తయారుచేసిన వినాయక ప్రతిమలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మట్టితో తయారుచేసిన ప్రతిమలను పూజించి ప్లాస్టిక్ నియంత్రించాలని దీంతో పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేసిన వారవుతారన్నారు.. అలాగే పురవీధుల్లో ఆయా ఉత్సవాల కమిటీల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక విగ్రహాల వద్ద ఉత్సవాల కమిటీ వారు తగు జాగ్రత్తలు పాటించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాలన్నారు.. ముఖ్యంగా ఎలక్ట్రిషన్ కు సంబంధించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని వారు సూచించారు.. అనంతరం బొమ్మన ఫౌండేషన్ చైర్మన్ బొమ్మన సుబ్బరాయుడు కి ప్రత్యేక కృతజ్ఞతలను తెలియజేశారు ఈ



కార్యక్రమంలో బొమ్మన ఫౌండేషన్ డైరెక్టర్ బొమ్మన విజయ్, బొమ్మన రాము, శేఖర్ రాయల్, బాల, సాయి, బొమ్మన ఫౌండేషన్ సభ్యులు ప్రజలు పాల్గొన్నారు.

## మట్టి గణపతి పూజతోనే పర్యావరణ పరిరక్షణ సాధ్యం:

**బాపట్ల పురపాలక సంఘం**



**బాపట్ల ఆగస్టు 26 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** వినాయక చవితి సందర్భంగా ప్రజలు పర్యావరణహితమైన మట్టి గణపతిని మాత్రమే పూజించాలని బాపట్ల పురపాలక సంఘం విజ్ఞప్తి చేసింది. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలు నీటి వనరులను తీవ్రంగా కాలుష్యం చేస్తాయని, జీవవైవిధ్యానికి ముప్పు కలిగిస్తాయని పురపాలక సంఘ కమిషనర్ జి. రఘునాథరెడ్డి తెలిపారు. నదులు, చెరువులు, కాల్వల్లో నిమజ్జనం చేసే సమయంలో పర్యావరణానికి హాని కలగకుండా మట్టి గణపతులకే ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. సంప్రదాయబద్ధంగా మట్టి గణపతి పూజించడం ద్వారా ఆచారాన్ని కాపాడుకోవడమే కాకుండా, ప్రకృతిని కూడా రక్షించగలమని చెప్పారు. మనలో ప్రతి ఒక్కరు మట్టి గణపతిని ప్రతిష్ఠించి నిమజ్జనం చేస్తే, నీటి వనరులు పరిశుభ్రంగా ఉంటాయి. పర్యావరణానికి హాని లేకుండా భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించగలం. మనం మారితే ప్రకృతి మనల్ని కాపాడుతుంది అని కమిషనర్ స్పష్టం చేశారు. పర్యావరణ పరిరక్షణలో ప్రజలందరూ బాధ్యతగా వ్యవహరించాలని, ఈ వినాయక చవితి పండుగను పర్యావరణ హితంగా జరుపుకోవాలని బాపట్ల పురపాలక సంఘం విజ్ఞప్తి చేసింది.

## హిందూపురం శాసనసభ్యులు పద్మభూషణ అవార్డు

**గ్రహీత గౌరవనీయులైన బాలకృష్ణ గారికి వరల్డ్ బుక్స్ ఆఫ్ రికార్డ్స్ గోల్డ్ ఎడిషన్ లో పేరు చేరడం అరుదైన గౌరవం దక్కడం**

**గాజుల ఖాదర్ బాషా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కుప్పం పరిశీలకులు**



**అన్నమయ్య జిల్లా ఆగస్టు 26 ప్రజా జ్యోతి** వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ గోల్డ్ ఎడిషన్ లో బాలకృష్ణ పేరు చేరడం భారత చలనచిత్ర పరిశ్రమలో తొలి నటుడిగా నిలిచారని గాజుల ఖాదర్బాషా పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 50 ఏళ్లు పూర్తయినా కూడా ఇప్పటికీ హీరోగా కొనసాగుతుండడం వల్ల ఈ అరుదైన గౌరవం దక్కిందని తెలిపారు 1974 వ సంవత్సరంలో తాతమ్మకలతో బాలకృష్ణ గారి సినీ జీవితం మొదలైందని సినీ రంగంలో ఎన్నో అవార్డులను అందుకున్నారని ఒకపక్క క్లాస్ మరియు మాస్ సినిమాలతో ప్రజల గుండెల్లో స్థానం సంపాదించు కున్నారని ఆయన నటించిన సినిమాలు మంగమ్మగారి మనవడు నరసింహనాయుడు సీతారామ గారి కళ్యాణం సమరసింహారెడ్డి సింహ ప్రేక్షకుల్లో ఈ సినిమాలు మంచి ఆదరణ పొందాయని లెజెండ్ సినిమా చరిత్రలో నిలిచిపోయే విధంగా వెయ్యి రోజులు ప్రదర్శించడం జరిగిందని తెలిపారు సినీ రంగంలో ఆయన చేసిన సేవలకు ఆయనకు పద్మభూషణ్ కూడా దక్కిందని తెలిపారు 71వ జాతీయ చలనచిత్ర ఉత్తమ చిత్రం గా భగవాన్ కేసరిగా అవార్డు రావడం హర్షనీయమన్నారు ఆయన ఇంకా ఎన్నో పురస్కారాలు తీసుకోవాలని ఆకాంక్షించారు

## తెలుగుదేశం పార్టీ కోసం కష్టపడిన నాయకులకు మరియు కార్యకర్తలకు అధిష్టానం కచ్చితంగా పదవులు ఇస్తుంది..

**జిల్లా కేంద్రం కర్నూలులో జరిగిన ఉమ్మడి కర్నూలు జిల్లా పార్లమెంటరీ విస్తృతస్థాయి సమావేశంలో సహచర మంత్రి టీజీ భరత్ గారి తో పాటు పాల్గొన్న మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు ... త్రిసభ్య కమిటీలో మంత్రి మండిపల్లి గారు**



**కర్నూలు ఆగస్టు 26 ప్రజా జ్యోతి** మంగళవారం రోజు పట్టణంలో జరిగిన కర్నూలు పార్లమెంటరీ విస్తృతస్థాయి సమావేశం లో మంత్రి టీజీ భరత్ గారు, హిందూపురం ఎంపీ పార్థసారథి గారు, ఎమ్మెల్యే నక్క ఆనంద్ బాబు, టిడిపి సీనియర్ నాయకుడు కేఈ కృష్ణమూర్తి గారు, జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డి మరియు రాష్ట్ర పార్టీ నాయకులతో కలిసి పాల్గొన్న రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీని నమ్ముకున్న మరియు పార్టీ కోసం కష్టపడిన నాయకులు కార్యకర్తలకు ఎల్లప్పుడూ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. అలాగే పదవులు కూడా పార్టీ కోసం పనిచేసిన వారికే దక్కుతాయని తెలిపారు.. ఈ కార్యక్రమంలో జిల్లా నుండి వచ్చిన టిడిపి నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

## పార్టీ కోసం కలిసికట్టుగా పనిచేద్దాం

**రాష్ట్ర అధికార ప్రతినిధి చప్పిడి మహేష్ నాయుడు**



**సుండుపల్లి ఆగస్టు 26 ప్రజా జ్యోతి** మండల పరిధిలోని సుండుపల్లె లోని చప్పిడి మహేష్ నాయుడు ఇంటిదగ్గర మండలానికి సంబంధించిన పలు గ్రామాల టిడిపి నాయకులు భారీ ఎత్తున చేరుకుని వారి సమస్యలపై చర్చించడంతోపాటు మండలంలోని పలు సమస్యలపై చప్పిడి మహేష్ నాయుడు తెలపగా వారు సానుకూలంగా స్పందించి మీ సమస్యలన్నీ పరిష్కారం చేస్తామని నాయకులకు కార్యకర్తలకు భరోసా కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... మనందరం కలిసికట్టుగా పార్టీ కోసం పని చేద్దాం మనందరి సమస్యలు ఐ కమాండ్ దృష్టికి తీసుకెళ్లి పార్టీ కోసం కష్టపడ్డ నిజమైన కార్యకర్తలు కు న్యాయం చేస్తానని కార్యకర్తలకు న్యాయం చేయాలని మండల టిడిపి నాయకులు కోరుకుంటున్నారు.

# పెనుగొండ భాష్యం స్కూల్లో వినాయక చవితి వేడుకలు


**పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయకులను చేసిన చిన్నారులు**

**మట్టి వినాయకున్నే పూజిద్దాం-ప్రకృతిని కాపాడుకుందాం**

**ప్రజాజ్యోతి (స్టాఫ్ రిపోర్టర్) న్యూస్, పెనుగొండ, ఆగస్టు 26:** మట్టి వినాయకున్నే పూజిద్దాం-ప్రకృతిని కాపాడుకుందాం అంటూ ఎంతో భక్తిశ్రద్ధలతో "వినాయక చవితి పండుగ" సంబరాలను జరుపుకున్న పెనుగొండ భాష్యం చిన్నారులు. స్థానిక కంబాల వారి వీధిలో గల భాష్యం పాఠశాలలో మంగళవారం నాడు ముందస్తు వినాయక చవితి వేడుకలను విద్యార్థులు ఆనందోత్సాహాలతో, భక్తిశ్రద్ధలతో,ఎంతో ఘనంగా జరుపుకున్నారని, ఆ పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీ ఎన్ వి అప్పారావు గారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా పలువురు విద్యార్థులు వినాయకుని వేషధారణ మరియు వినాయకుని వ్రత కథను వివరించే దృశ్య నాటికను ప్రదర్శించి భక్తి గీతాలతో ప్రార్థనలతో అందరినీ అలరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రిన్సిపల్ శ్రీ ఎన్ వి అప్పారావు గారు మాట్లాడుతూ వినాయకుని వ్రత కథ మహత్యాన్ని, తల్లిదండ్రులే ప్రత్యక్ష దైవాలు, ఇతరుల ఆకారం,రూపం చూసి పరిహాసం చేయకూడదని, అహంకారం పనిచేయదని, బుద్ధి, జ్ఞానం అవసరమని తెలిపే వినాయకుని కథలను విద్యార్థులకు వివరించారు. వినాయక చవితి అనేది మన యొక్క సంస్కృతి, సంప్రదాయాన్ని తెలియజేసే పండుగ మాత్రమే కాదని మరీ ముఖ్యంగా ఐకమత్యానికి ప్రతీక అని, స్వతంత్ర కాలం నుండి నేటి వరకు వినాయక చవితి వేడుకలలో అన్ని మతాలవారు ఎలా పాల్గొంటున్నారో



విద్యార్థులకు తెలియజేసారు. వినాయకుడంటేనే ప్రకృతి అని,ఆకృతి కాదని! కాబట్టి మనం పూజించే వినాయకుడు ఏ సైజులో ఉన్నారు, ఎంత ఖరీదు పెట్టి కొన్నాము, ఎంత ఘనంగా కనిపిస్తున్నారు. అనే ఆలోచనలు పక్కన పెట్టి మట్టితో చేసిన వినాయకుని ఆకులతో అలంకరించి, పూలతో పూజించి, నీళ్లలో నిమగ్నం చేయమని, ప్రకృతిని కాపాడుకోమని సందేశం ఇచ్చారు. ఈ సందర్భంగా పిల్లలంతా "మట్టి వినాయకుడినే పూజిస్తాం- ప్రకృతిని కాపాడుకుంటామని", జై బోలో గణేష్ మహరాజ్ రాజ్ కి జై" అంటూ నినాదాలు చేశారు. అనంతరం అందరూ మిఠాయిలను పంచుకుని పండుగ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ కార్యక్రమంలో భాష్యం జోనల్ ఇన్చార్జ్ శ్రీ ఏ శ్రీమన్నారాయణ రెడ్డి గారు చాంప్స్ ఇంచార్జ్ శ్రీమతి రాణి రోజాజీ గారు ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర



సిబ్బంది పాల్గొన్నారు.

# గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధిత చట్టం పకడ్బందీగా అమలు చేయండి

**జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి**

**రాయచోటి, ఆగస్టు 26 ప్రజా జ్యోతి** గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధిత చట్టంలో నిర్దేశించిన అంశాలను పకడ్బందీగా అమలు చేస్తూ లింగ నిర్ధారణ వెల్లడి నిషేధంపై పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో గర్భస్థ పిండ లింగ నిర్ధారణపై సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మాట్లాడుతూ గర్భస్థ పిండ లింగ నిర్ధారణ వెల్లడి నిషేధంపై పకడ్బందీ చర్యలు తీసుకోవాలన్నారు. నిషేదిత చట్టంలోని నిబంధనల మేరకు స్కాన్ సెంటర్లు లేదా డయాగ్నస్టిక్ సెంటర్లు లింగ నిర్ధారణ చేసినట్లయితే కఠిన చర్యలు తప్పవన్నారు. లింగ నిర్ధారణ కోసం ప్రయత్నించినా లేదా ప్రోత్సహించిన వారిపై కూడా చర్యలు తప్పవన్నారు. ప్రతి ప్రభుత్వ మరియు ప్రైవేటు ఆసుపత్రులలో ఈ చట్టంపై అవగాహన కోసం ఫ్లెక్సీల బోర్డ్స్ ఏర్పాటు చేయాలన్నారు. కొత్త స్కాన్ సెంటర్స్ తప్పనిసరిగా జిల్లా కమిటీ వద్ద రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. ప్రతి 5 సంవత్సరాలకు



రెన్యూవల్ నిమిత్తం నెల రోజుల ముందే అప్లై చేసుకునేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. రెన్యువల్ కు వచ్చే స్కానింగ్ కేంద్రాలు హైపవర్ మిషన్ వాడాలని లేనిపక్షంలో రెన్యువల్ నిలిపివేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. లింగ నిర్ధారణ నిషేధ చట్టంపై స్త్రీ శిశు సంక్షేమం, మహిళా సంఘాలు, పోలీస్ వారి సహకారంతో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో లింగానిర్ధారణ పరీక్షలు జరగకుండా పోలీసు అధికారులతో వైద్యులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలన్నారు.

# వినాయక నవరాత్రులను పర్యావరణ రహితంగా ఆనందంగా జరుపుకోవాలి

**తహసిల్దార్ నరసింహ కుమార్**

**రాయచోటి ఆగస్టు 26 ప్రజా జ్యోతి** పర్యావరణ పరిరక్షణకు ప్రజలందరూ మట్టి వినాయక విగ్రహాలు,ప్రతిమలతో వినాయక చవితి పండుగను నిర్వహించుకోవాలని తహసిల్దార్ నరసింహ కుమార్, అర్బన్ సీఐ వెంకటా చలపతి, మున్సిపల్ కమిషనర్ జి రవి, మానవత సంస్థ చైర్మన్ అరమాటి శివగంగి రెడ్డి లు కోరారు.రాయచోటి పట్టణంలో ప్రతిభా జూనియర్ కళాశాల కరస్పాండెంట్, మానవత సంస్థ చైర్మన్ అరమాటి శివగంగి రెడ్డి సౌజన్యంతో మానవత సంస్థ ఆధ్వర్యంలో మట్టి వినాయక ప్రతిమలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి తహసిల్దార్ నరసింహ కుమార్, అర్బన్ సీఐ వెంకటా చలపతి, మున్సిపల్ కమిషనర్ జి రవి లు ముఖ్య అతిథులుగా హాజరై మానవత సంస్థ ప్రతినిధులు తో కలిసి మహిళా భక్తులకు సుమారు మూడువేలు మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కులమతాల కతీతంగా జరుపుకునే పండుగలలో వినాయక చవితి ఒక్కటిదన్నారు. వినాయక మండపాల వద్ద ఆధ్యాత్మికతను పెంపొందించే టువంటి కార్యక్రమాలను నిర్వహించే లా కమిటీ నిర్వాహకులు బాధ్యతవహించాలన్నారు .ప్రభుత్వ ,పోలీస్ నియమ నిబంధాలను తప్పనిసరిగా పాటించి ప్రశాంత మైన వాతావరణంలో పండుగను జరుపుకోవాలని సూచించారు. ప్రతి ఏడాది కూడా మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేసిన అరమాటి శివంగంగి రెడ్డి,మానవతా సంస్థ కుటుంబ సభ్యులను ప్రత్యేకమైనటువంటి అభినందనలు



తెలియజేశారు. పర్యావరణం పరిరక్షణలో బాగంగా తమ వంతు సహాయంగా ప్రతి ఏడాది మా కళాశాల ఆధ్వర్యంలో మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు అరమాటి శివగంగి రెడ్డి.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసిన చమర్తి జగన్మోహన్ రాజు

**రాజంపేట ఆగస్టు 26 ప్రజాజ్యోతి** బాధిత కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి వరం లాంటిదని రాజంపేట టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు తెలియజేశారు. మంగళవారం రాజంపేట టిడిపి కార్యాలయం నందు పలువురి నిరుపేద బాధిత కుటుంబాలకు సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేసారు.అనంతరం ఆయన మాట్లాడుతూ నిరుపేద బాధిత కుటుంబాలు భరోసా అందిస్తామని అలాగే సీఎం సహాయ నిధి బాధితులకు ఒక వరం లాంటిదని, రాష్ట్రం అప్పులో ఊబిలో ఉన్న వాటన్నిటిని పక్కనపెట్టి పేదల కోసం మన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేదల పక్షపాతిగా ఈ నిర్ణయం తీసుకున్నారనన్నారు. ఈ సందర్భంగా నిరుపేద కుటుంబాలు మాట్లాడుతూ మేము హాస్పిటల్లో వైద్యం చేయించుకోలేక మా ఇబ్బందులు చూసి రాష్ట్ర సీఎం నారా చంద్రబాబు నాయుడు



మాకు అంత ఇంతో మేలు చేయడం మాకు చాలా సంతోషంగా ఉందనీ, కావున మన రాష్ట్ర సీఎం చంద్రబాబు కి రాజంపేట నియోజకవర్గ ఇన్చార్జి చమర్తి జగన్ రాజు కి ధన్యవాదాలు తెలిపారు.

## రాష్ట్ర ప్రజలకు వినాయక చవితి పండుగ శుభాకాంక్షలు తెలిపిన దేవసాని ఆదిత్య రెడ్డి

**గోపవరం ఆగస్టు 26( ప్రజా జ్యోతి న్యూస్)** వైయస్సార్సీపి యువ నాయకులు, రాష్ట్ర విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి దేవసాని ఆదిత్య రెడ్డి విఘ్నాలు తొలిగి విజయాలు చేకూరాలని వైయస్సార్సీపి యువ నాయకులు, రాష్ట్ర విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి దేవసాని ఆదిత్య రెడ ్డిరాష్ట్ర ప్రజలకు వినాయక చవితిశుభాకాంక్షలు తెలిపారు వినాయక చవితి పర్వదినం పురస్కరించుకుని రాష్ట్ర ప్రజలకు, అన్ని శాఖల అధికారులకు మీడియా మిత్రులకు వినాయక చవితి శు భాకాంక్షలు తెలియజేశారు. ప్రజలందరికీ



సకల శుభాలు కలగాలని.. అందరి జీవితాల్లో విఘ్నాలు తొలగిపోయి విజయాలు సిద్ధించాలని ఆకాంక్షించారు. గణనాథుడి ఆశీస్సులతో జిల్లాలోని ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో అభివృద్ధిలో ముందడుగు వేయాలని అభిలషించారు. వినాయక చవితి వేడుకలు, గణేష్ నిమజ్జనం కార్యక్రమాలు ప్రశాంతంగా. ఆనందంగా నిర్వహించు కోవాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మట్టిప్రతిమలనుపూజించిపర్యావరణాన్ని పరిరక్షించాలని దేవసాని ఆదిత్య రెడ్డిగారు సూచించారు.

## విఘ్నాలను తొలగించే విజ్ఞానస్వరూపుడే వినాయకుడు

**వినాయక చవితి సందర్భంగా గడికోట శ్రీకాంత్ రెడ్డి శుభాకాంక్షలు**

**అన్నమయ్య జిల్లా ఆగస్టు 26 ప్రజాజ్యోతి** విజ్ఞానానికి సంకేతంగా, విజయానికి మార్గదర్శిగా సర్వవిఘ్నాల అధిపతి శ్రీ వినాయకుడు నిలుస్తారని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. వినాయకుడు అంటే అంకిత భావానికి, అదృశ్య శక్తికి, అసాధ్యాన్ని సాధ్యమయ్యే బలానికి నిలువు దర్పణమన్నారు. ప్రతి కార్యం ఆయన ఆశీర్వాదంతోనే సాఫల్యాన్ని పొందుతుందన్నారు.ఎ చదువుకు, జ్ఞానానికి,




విజయానికి, సామర్థ్యానికి మొదటిపీఠిక గణపతిదేనన్నారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణపై స్పష్టమైన సందేశం ఇచ్చిన శ్రీకాంత్ రెడ్డి భక్తితో పూజ చేయడం ఎంత అవసరమో, భూమాతను కాపాడటం కూడా అంతే అవసరమని పేర్కొన్నారు. అందుకే మట్టి గణపతులను ఉపయోగించి, ప్రకృతికి అనుకూలంగా పండుగ జరుపుకోవాలని ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు. వినాయకుడి దయతో వర్షాలు సంవృద్ధిగా కురవాలని, రైతులు,ప్రజలు సుభిక్షంగా, ఆరోగ్యంగా, సుఖ సంతోషాలతో, అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు.ఈ సందర్భంగా నియోజక వర్గ ప్రజలకు శ్రీకాంత్ రెడ్డి వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు.

## అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గం ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు

**రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి సుగవాసి ప్రసాద్ బాబు**

**అన్నమయ్య జిల్లా ఆగస్టు 26 ప్రజా జ్యోతి** అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గ ప్రజలకు ,తెలుగుదేశం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు అభిమానులకు, మిత్రులకు, బంధువులకు, పత్రిక మరియు ఎలక్ట్రానిక్ మీడియా సోదరులకు రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు రాయచోటి నియోజకవర్గం టిడిపి నాయకులు శ్రీ సుగవాసి ప్రసాద్ బాబు గారు వినాయకచవితి శుభాకాంక్షలు తెలియజేశారు. రాయచోటి నియోజక వర్గ ప్రజలందరికీ గణనాథుడు అన్నివేళలా దీవిస్తూ మీరు ఏ పని




సుగవాసి ప్రసాద్ బాబు, రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి

మొదలుపెట్టినా ఎలాంటి విఘ్నాలు లేకుండా పూర్తయ్యేటట్లు చూడాలని ఆ మహాగణపతిని మనస్ఫూర్తిగా కోరుకున్నారు.ప్రజలంతా ప్రశాంత వాతావరణంలో వినాయక చవితి ఉత్సవాలను జరుపుకోవాలని ఆకాంక్షించారు.

## శాంతియుతంగా వినాయక చవితి వేడుకలు జరుపుకుందాం

**జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు**

**అన్నమయ్య జిల్లా ఆగస్టు 26 ప్రజా జ్యోతి** వినాయక చవితి పర్వదినం సందర్భంగా జిల్లా ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు తెలిపారు. వినాయక చవితి వేడుకలు సందర్భంగా పలు



సూచనలు చేశారు. అధిక శబ్దం కలిగించే సౌండ్ సిస్టమ్స్‌ను వాడకూడదని, నిమజ్జన సమయంలో పోలీసుల సూచనలు, మార్గదర్శకాలు పాటించాలన్నారు. సామాజిక మాధ్యమాలలో తప్పుడు సమాచారం వ్యాప్తి చేస్తే కఠిన చర్యలు ఉంటాయన్నారు.

## ఎమ్మార్వో,సిఐ నీ మర్యాదపూర్వకంగాకలిసిన ఏపీ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు

**పీలేరు ఆగస్టు 26 ప్రజా జ్యోతి** మాదిగ దళిత సమస్యలపై పీలేరు మండల ఎమ్మార్వోగారిని సీఐ గారిని కలిసిన ఏపీ ఎమ్మార్పీఎస్ నాయకులు దళితులయొక్క భూ సమస్యలు మరియు అంబేద్కర్ భవన్ కు భూమి కేటాయించాలని ఎమ్మార్వో గారి దృష్టికి



తీసుకెళ్లడం జరిగింది. ఎమ్మార్వో సానుకూలంగా స్పందించి దళితులు సమస్యల పైన వస్తే న్యాయం చేస్తామని అంబేద్కర్ భవన్క భూమి పరిశీలించి ఏర్పాటు చేస్తామని చెప్పడం జరిగింది. మాదిగ దళితుల సమస్యలపై లా అండ్ ఆర్డర్ విషయంలో పీలేరు మండలం సిఐ గారిని కలిసిన ఏపీ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు మరియు నియోజకవర్గ పీలేరు మండలం నాయకులు కలిసి కొన్ని సమస్యల పైన మాట్లాడడం జరిగింది ఎక్కడ గాని లా అండ్ ఆర్డర్ విషయంలో దళితులకు ఎలాంటి అన్యాయం జరగదని పీలేరు మండలం సిఐ గారు హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా అధ్యక్షులు ఎద్దుల చెన్నకేశవులు, అన్నమయ్య జిల్లా గౌరవ అధ్యక్షులు నాగయ్య, ఎరుకుల యానాది సేవా సంఘం జిల్లా అధ్యక్షులు కిల్లా విజయ్ కుమార్, ఉమ్మడి చిత్తూరు జిల్లా కన్వీనర్ చంద్రయ్య, పీలేరు నియోజకవర్గ అధ్యక్షులు గురునాథం,పీలేరు మండల అధ్యక్షులు పురుషోత్తం, ఏపీ ఎమ్మార్పీఎస్ నాయకులు, కృష్ణయ్య, గుర్రప్ప,హరినాథ్, భాను, మల్లికార్జున, ఆంజనేయులు, రమణయ్య, బాబు తదితరులు పాల్గొన్నారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District (Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com